ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ

fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 69 పేజీలు: 12 వెల: 6.50


రూ. 3880 కోట్ల ప్రాజక్టులకు ప్రధాని శంకుస్థాపన

రెచ్చగొడితే మేం భయపడం చైనా విదేశాంగ ప్రతినిధి

9లో

## ఐటి కంపెనీలకు నామమాత్రపు ధరకే

# భూ కేటాయింపులు



### రూ. 31,167 కోట్లు పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు

### ఉపాధి పొందినవారి వివరాలతో ప్రత్యేక పోర్టల్

**విజయవాడ, ఏప్రిల్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంతముఖ్యమో... ఆ పెట్టుబడులు క్షేత్ర స్థాయిలో కార్య రూపం దాల్చడంకూడా అంతేముఖ్యం అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనుకున్న సమయానికి ఆయా పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించడం అవసరమని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఏదైనా ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడే...ఆ సంస్థ ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభిస్తుందనే తేదీపై స్పష్టత తీసుకోవాలని చెప్పారు. ఆ తేదీకి అనుగుణంగా దశల వారీగా ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 5వ ఎస్ఐపిబి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 17 సంస్థల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. ఐ అండ్ సీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయి. తాజా ప్రతిపాదనలతో రూ.31,167 కోట్ల పెట్టుబడులు, 32,633 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటివరకు ఎన్ని సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయి..ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయనేది వివరణాత్మకంగా తదుపరి ఎస్ఐపిబి సమావేశంలో రిపోర్ట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఏ సంస్థ ఎవరెవరికి ఉద్యోగం ఇచ్చిందనే వివరాలతో పోర్టల్ కూడా రూపొందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న ఐటిఅండ్ హెఆర్డీ మినిస్టర్ లోకేష్... ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకే భూమి కేటాయింపులు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరారు. భూములు తక్కువ ధరకు ఇవ్వడం ద్వారా మరిన్ని ఐటీ కంపెనీలను ఆకట్టుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అందుకు తగ్గట్టు ఐటీపాలసీని సవరించి తీసుకురావాల్సిందిగా సూచిం

>>2



## తహవ్వుర్‌రాణా

# అరెస్టు

### తీహార్ జైలుకు తరలింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ముంబయి ఉగ్రదాడి సూత్రధారి తహవూర్ రాణాను ఎట్టకేలకు అమెరికా నుంచి భారత్‌కు తీసుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం ఢిల్లీ విమానాశ్రయంలో దిగింది. ఆతడిని అక్కడినుంచి తీహార్‌జైలుకు తరలించే ఏర్పాట్లుచేస్తున్నారు. కమాండర్ల భద్రతా వలయంతో ఢిల్లీ ఎయిర్‌పోర్టు నిండిపోయింది. రాణా భారత్‌కు వచ్చాడని తెలియగానే ఎంతోమంది భారతీయులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. దేశ వాణిజ్య రాజధానిపై ఉగ్రదాడి జరగడానికి కారకుడైన తహవూర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. జైలులో అతడికి ప్రత్యేక ఏర్పాట్లేవీ చేయొద్దని కోరుతున్నారు. వీలైనంత త్వరగా రాణాను ఉరితీయాలని వాదిస్తున్నారు. రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకురావడం అనేది మోడీ సర్కారు ఘన విజయమని అభినందిస్తున్నారు. తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొచ్చి జైల్లో వేశాక, ప్రత్యేక వసతులేవీ కల్పించకూడదన్నారు. బిర్యానీ, ప్రత్యేక సెల్ వంటివేవీ రాణాకు ఇవ్వకూడదని తౌఫిక్ పేర్కొన్నారు.
రాణా లాంటి నీచులకు ఉరే సరి అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రముఖ వార్తాసంస్థతో ఛోటూ చాయ్‌వాలా మాట్లాడుతూ ఉగ్రవాదులను ఎదుర్కోవడానికి దేశంలో కఠినమైన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. "ముంబయి ఉగ్రదాడిలో ఎంతోమందిని చంపిన టెర్రరిస్ట్ అజ్మల్ కసబ్‌కు ఇచ్చినట్లుగా తహవూర్ రాణాకు జైలులో ప్రత్యేక సెల్ కానీ, బిర్యానీ కానీ ఇవ్వకూడదు. ఆ నీచుడికి అదనపు సౌకర్యాలేవీ కల్పించకూడదు. అందుకోసం రూ.కోట్లు ఖర్చు చేయకూడదు"

>>2

## లే అవుట్లకు పట్టణాభివృద్ధి సంస్థల్లోనే అనుమతులు

**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** పది పట్టణాభివృద్ధి సంస్థల్లో భవన నిర్మాణాలకు లేఅవుట్లకు పట్టణ ప్రణాళిక విభాగం సంచాలకుని కార్యాలయం నుంచి ఇక అనుమతులు తీసుకోవాల్సిన పనిలేదు. పట్టణాభివృద్ధి సంస్థల్లోనే అనుమతులిచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏలూరు, కడప, ఒంగోలు, చిత్తూరు, పలమనేరు, బొబ్బిలి, శ్రీకాకుళం, పల్నాడు, బాపట్ల అమలాపురం పట్టణాభివృద్ధి సంస్థల్లో అధికారులు ఉద్యోగుల కొరత కారణంగా వాటి పరిధిలో వివిధ నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం సంచాలకుని కార్యాలయం నుంచి ఇప్పటివరకు అనుమతులు తీసుకునేవారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఐఎఎస్, గ్రూపు-1 అధికారులను పది పట్టణాభివృద్ధి సంస్థల్లో వైస్ ఛైర్మన్లుగా నియమించింది. పట్టణ ప్రణాళిక విభాగంలోనూ అధికారులు ఉద్యోగులను అందుబాటులో ఉంచారు. ఇకనుంచి పట్టణాభివృద్ధి సంస్థల్లోనే అన్ని రకాల అనుమతులు తీసుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## 17 మంది డిఎస్పీలు బదలీలు

**విజయవాడ,ఏప్రిల్10, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వెయిటింగ్‌లో ఉన్నవారితో సహా 17మంది డిఎస్పీలను బదిలీ చేస్తూ డిజిపి హరిష్‌కుమార్ గుప్తా గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసారు. వెయిటింగ్‌లో ఉన్న బి,జయరామ్‌ను రాజమండ్రి డీఎస్ఆర్పీగా నియమించారు. పి.మల్లిఖార్జున రావును వీ అండ్ ఈ డిఎస్పీగాను,ఎం.భక్తవత్సలంను తిరుపతి ఎస్‌డిపివోగాను.వివి రమణ కుమార్‌ను ప్రకాశం జిల్లా విమెన్ పీఎస్ డీఎస్పీగాను, డి.సోమన్నను ఎసిబి డీఎస్పీగాను టి.శ్రీనివాసులను ఒంగోలు ఏపీఎస్పీ సెవెంత్ బెటాలియన్‌డీఎస్పీగాను. యు.బంగా రాజుకు వీ అండ్‌ఈ డిఎస్పీగా కె.రవికుమార్‌కు సిఐడి డిఎస్పీగాను,

>>2

## వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు టిడిపి కార్యకర్త అరెస్టు



**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ సిఎం జగన్ సతీమణి వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన టిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై టిడిపి అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పింది. పార్టీ నుంచి కిరణ్‌ను సస్పెండ్ చేసింది. అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని నేతలను టిడిపి అధిష్ఠానం ఆదేశించింది. దీంతో పార్టీ నేతలు ఫిర్యాదు చేయడంతో గుంటూరు పోలీసులు చేబ్రోలు కిరణ్‌పై కేసు నమోదు చేశారు.

**చేబ్రోలు కిరణ్ అరెస్ట్...**

మాజీ సిఎం జగన్ సతీమణి వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన

>>2

# రోల్ మోడల్‌గా మంగళగిరి ఆసుపత్రి

## 13న శంకుస్థాపన: మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

**దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం..**

ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేష్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

**1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం..**

చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్‌లో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటుచేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేష్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేష్..**

యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో అంతగా కొట్లాడి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేష్ పేర్కొన్నారు. అన్నట్లుగా రాష్ట్రంలోనే మూడో భారీ మెజార్టీ సాధించడంతో మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు.

**మంగళగిరి ప్రజల దశాబ్దాల కల...**

1986లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ అన్న ఎన్టీఆర్ మంగళగిరిలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించారు. అనేక సంవత్సరాలుగా మంగళగిరి ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచాలంటూ ప్రజలు ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి డిమాండ్ చేస్తున్నారు. వివిధ సందర్భాల్లో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ఎంతోమంది పాలకులకు వినతి పత్రాలు సమర్పించారు. అయినా ఫలితం లేదు. మంత్రి నారా లోకేష్ రాకతో ఆసుపత్రి కల సాకారం కానుంది.



**అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా మంగళగిరి..**

దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషిచేస్తున్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసంఉంటున్న నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో మూడువేల మందికి శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందించేందుకు త్వరలోనే పనులు ప్రారంభించను న్నారు. వీటితో పాటు చెరువులు, పార్కులు అభివృద్ధి చేయనున్నారు. కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ భవనాలు నిర్మించనున్నారు. ఎన్నికలకు ముందే మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 26 అభివృద్ధి, సంక్షేమ పథకాలతో లోకేష్ ప్రజలమనస్సు గెలుచుకున్నారు.

## భారీగా పెరిగిన ఎక్సైజ్ ఆదాయం


### బెల్టు షాపులు నిర్వహిస్తే లైసెన్సులే రద్దు చేస్తాం : మంత్రి కొల్లు రవీంద్ర

**అనంతపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్య విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మద్యం షాపుల వారు ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే మొదటిసారి ఫైనేసి రెండోసారి ఆయా దుకాణం లైసెన్సును రద్దు చేస్తా మన్నారు. సిఎం చంద్రబాబుతో మాట్లాడి రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేస్తామన్నారు. మద్యం కుంభకోణంపై దర్యాప్తుకు సిట్ వేసామని, ఆ నివేదిక ఆధారంగా మద్యం కుంభకోణంలో బాధ లేని వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. గురువారం అనంతపురం రూరల్ మండలంలోని సోముల దొడ్డి గ్రామంలో నూతనంగా 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐఎంఫ్ఎల్ డిపో గోడౌన్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు, అనంతపురం, మడకశిర, సింగనమల ఎమ్మెల్యేలు పరిటాల సునీత దగ్గుబాటి వెంకటేశ్వర

>>2

# 49% పెరిగిన ఆస్తిపన్ను వసూళ్లు

### పురపాక మంత్రి పొంగూరు నారాయణ



**విజయువాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** మున్సిపాలిటీలు పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో గురువారం మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాపును నిర్వహించారు.. ఆ వర్క్ షాపుకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే విధంగా మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించి వారికి కావలసిన నిధులను వారే ఖర్చుపెట్టే విధంగా అన్ని మున్సిపాలిటీల్లో ట్యాక్స్ రాబడి పెంచేలా పనిచేయాలన్నారు. మున్సిపల్ శాఖపై ప్రజల్లో సంతృప్తి శాతం పెరిగేలా మున్సిపల్ కమిషనర్లు పనితీరు ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు శాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్‌లతో పాటు త్రాగు నీరు, స్ట్రీట్ లైట్‌లు, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. పేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు పెరిగేలా కృషి చేయాలన్నారు గతేడాది కంటే ఈసంవత్సరం పన్నుల వసూళ్లు రూ. 500 కోట్లు ఎక్కువగా వసూలు చేసినందుకు మున్సిపల్ సిబ్బందికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మున్సిపాలిటీల్లో రోజువారీ కార్యకలాపాలు నిర్వహణకు పన్నుల వసూలు చాలా కీలకం అన్నారు. పన్నుల ఆదాయంతో అనవసరమైన భవనాలు నిర్మించకుండా ఆ నిధులను ప్రజలకు కనీస వసతుల కల్పనకు మున్సిపాలిటీలు ఖర్చు చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గుంటూరులో కుక్క కరిచి బాలుడు మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. 200 రోజుల లోపు కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. మున్సిపాల్టీల్లో ఎస్టాబ్లిష్ మెంట్ మరియు మౌలిక వసతుల కల్పనలో ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు.
నెల్లూరు మున్సిపాలిటీలో గత 2014- 19 సంవత్సరాల్లో పన్నుల వసూళ్లలో మేము కొత్త విధానాన్ని అమలు చేసామన్నారు. దానివల్ల రూ. 1,067 కోట్లు నెల్లూరు మున్సిపాలిటీలో రెవెన్యూ ఖర్చు పోగా రూ.40 కోట్ల రూపాయలు మిగుల ఆదాయం అప్పట్లోనే తీసుకు

>>2



గురువారం నర్సింగ్ విద్యాసంస్థల ప్రతినిధులతో సమీక్షిస్తున్న ఆరోగ్య మంత్రి సత్యకుమార్

## కామన్ ఎంట్రన్స్‌తోనే

# నర్సింగ్ విద్య

### ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,మే 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, నిర్వహణ,విద్యా నాణ్యత ప్రక్షాళనపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం నర్సింగ్ విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు పలు నిర్ణయాల్ని తీసుకుందని ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. నర్సింగ్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో గురువారం మూడు గంటలకు పైగా పలు అంశాలపై డాక్టర్ ఎన్టీయార్ వైద్య విశ్వ విద్యాలయంలో చర్చించారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యా రంగాన్ని మెరుగుపర్చేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు సమస్యలకు ఈ సమావేశంలో పరిష్కారాలు కనుగొన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని పలు సమస్యలకు పరిష్కారాలను కోరారు.వివిధ కారణాల వల్ల ప్రతి ఏడాదీ నవంబరులో జరుగుతున్న ప్రవేశాలకు చరమగీతం పాడి జులై నాటికి ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. నర్సింగ్ కాలేజీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని ఈ నిర్ణయం పరిష్కరిస్తుందంటూ అసోసియేషన్ స్వాగతించింది.
2025-26 విద్యా సంవత్సరంలో నర్సింగ్ కామన్ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ పరీక్షను ప్రతి ఏడాదీ జూన్ రెండో వారంలో నిర్వహించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు ప్రవేశాలకు సంబంధించిన ప్రక్రియను ఏప్రిల్‌లో మొదలుపెట్టి జులైనాటికిపూర్తిచేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో బియస్సీ (నర్సింగ్) కోర్సుల్ని అందించే కాలేజీల్లో ప్రతి ఏటా దాదాపు 13,000 ప్రవేశాలు జరుగుతాయి. ఇట్టి ప్రవేశాలకు కామన్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం మొదటి సారిగా ఎపిలో జరుగనుంది. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్, రాష్ట్రాల స్థాయిలో జరిగే ఎంసెట్ వంటి పోటీ పరీక్షల ద్వారా నర్సింగ్ విద్యలో ప్రవేశాలు చేస్తున్నారు. పలు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా

>>2

# పెట్టుబడులకు పూర్తి భరోసా మాదే

### పర్యాటక మంత్రి దుర్గేష్



ప్రముఖ అతిథ్యరంగ సంస్థల ప్రతినిధులతో మంత్రి దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పర్యాటక విధానం 2024-29తో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని ఇన్వెస్టర్లతో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తొలి రోజు 30 కంపెనీలతో భేటీ అయిన మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట బృందం రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్‌లో ఏప్రిల్ 8-10 వరకు జరిగిన దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న 15 జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత హోటల్స్ గ్రూప్స్, ట్రావెల్స్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రధానంగా ఆస్కాట్, అకార్ హోటల్స్, వెల్‌నెస్ రిసార్ట్స్‌లో పేర్గాంచిన బెల్జియం కంపెనీ

>>2

11-4pg2exHMNWJQE.qxd:11-4pg2exHMNWJQE.qxd 01/01/01 9:36 AM Page 1





స్లోవేకియాలోని బ్రటిస్లావా నగరంలో జరిగిన రామాయణ పప్పెట్‌షో తిలకించిన రాష్ట్రపతి ముర్ముకు హనుమాన్ జ్ఞాపికను బహూకరిస్తున్న దృశ్యం

# ఎంట్రన్స్‌తోనే నర్సింగ్ విద్య

>> ప్రవేశాలు జరుగుతున్నా అది నర్సింగ్ విద్య చదివే వారి ప్రయోజనాలకు అవరోధంగా మారుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. బైపిసి గ్రూపుతో ఇంటర్‌లో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు ఆన్ లైన్‌లో నిర్వహించే కామన్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. జిఎన్ ఎం నర్సింగ్ కోర్సుల్లో కూడా ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్లు చేపట్టేందుకు చట్టబద్ధమైన బోర్డ్ ఆఫ్ ఎక్జామినేషన్స్‌ను ఏర్పాటు చేయాలన్న సూచనను మంత్రి అంగీకరించి తగు చర్యల్ని చేపట్టాలని ఆదేశాలిచ్చారు. మూడేళ్ల వ్యవధితో కూడిన జిఎన్ ఎం నర్సింగ్ కోర్సులకు వార్షిక బోధనా రుసుం రూ.15,000, నాలుగేళ్ల పాటు సాగే బియస్సీ(నర్సింగ్) కోర్సులకు రూ.19,000 గా మాత్రమే నిర్ధారించడం వల్ల నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బోధనా రుసుంను నిర్ధారించడానికి అనుసరిస్తున్న విధివిధానాల్ని క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవిక దృక్పథంతో ఈ విషయాన్ని పునఃసమీక్షించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారుల్ని ఆదేశించారు. నర్సింగ్ కాలేజీల ఏర్పాటు, వాటి నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు ఆయా ప్రభుత్వాలు 52 జీఓలను విడుదల చేశాయని, దీని ఫలితంగా పరస్పర వైరుధ్యాలతో కూడిన పలు జీఓల వల్ల గందరగోళం నెలకొందని, వీటన్నిటినీ పరిశీలించి సులభతర దిశానిర్దేశం చేసే ఒక సమగ్ర జీఓను రూపొందించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ విషయాన్ని పరిశీలించిన మంత్రి మూడు నెలల్లో జులై మాసంలో సమగ్ర జిఓను రూపొందించేలా తక్షణ చర్యల్ని తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, వాటి నిర్వహణలపై పలు ఫిర్యాదులొచ్చిన నేపథ్యంలో ఆయా విద్యా సంస్థల పత్రాల పరిశీలనలో వెల్లడైన అంశాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసే నిరభ్యంతర సర్టిఫికెట్, కాలేజీలు నిర్వహించే ట్రస్టు/ సొసైటీల ఏర్పాటుకు సంబంధించిన పత్రాలు, స్వంత భవనాల లభ్యత, నియమాల మేరకు పేరెంట్ ఆసుపత్రుల లభ్యత వంటి అంశాలకు సంబంధించిన పత్రాల్ని అధిక మోతాదులో ఆయా సంస్థలు సమర్పించని వైనాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ అసోసియేషన్ ప్రతినిధులకు వివరించారు.

నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, నాణ్యమైన విద్యను అందించడంపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీకి అవకాశంలేదని, ఈ విషయాల్లో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. నిర్ధారించిన ఫీజుల కంటే ఎక్కువగా వసూలు చేయడం, పలు రకాలైన ఒత్తిళ్ల ద్వారా విద్యార్థుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని కాలేజీ యాజమాన్యాలపై ఫిర్యాదులొస్తున్నాయని, ఈ వైఖరిని మార్చుకోవాలని మంత్రి హెచ్చరించారు. విద్యా సంవత్సరాన్ని నవంబరుకు బదులుగా జులైలోనే ప్రారంభించడానికి అంగీకారం కుదిరినందున ఇటీవల జరిగిన పత్రాల పరిశీలనలో పలు అంశాలకు సంబంధించి వెల్లడైన లోపాల్ని ఆయా సంస్థలు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సవరించుకోవాలని, లేకుంటే ప్రవేశాలకు అనుమతించేది లేదని మంత్రిసత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. 20 ఏళ్ల తర్వాత నర్సింగ్ కాలేజీల యాజమాన్యాలతో పలు విషయాలపై చర్చించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసి, పలు సమస్యలకు పరిష్కారాలు చూపినందుకు నర్సింగ్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆశయాల మేరకు నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించేందుకు తమ వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని వారు హామీ ఇచ్చారు.

# మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిపై కేసు నమోదు

**శ్రీసత్యసాయి జిల్లా, ఏప్రిల్ 10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 8వ తేదిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా హెలీ ప్యాడ్ వద్ద హెలీకాప్టర్‌కు సాంకేతిక లోపం తలెత్తేలా చేశారన్న విషయమై రామగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రామగిరి మండలం, పాపిరెడ్డిపల్లి గ్రామంలో మృతి చెందిన కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి విచ్చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అక్కడ జరిగిన అల్లర్లకు బాధ్యుడిగా పేర్కొంటూ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డితో పాటు ఆయన అనుచరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సిఐ తెలియజేశారు. ఐపిసి సెక్షన్ 186,188,341,332ల క్రింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా హెలికాప్టర్ నిలబడే ప్రదేశంలో చుట్టూ ఏర్పరిచిన బారికెడ్లను ధ్వంసం చేసి విధులలో ఉన్న పోలీసులపై దాడిచేయడంతో పాటు వారిని తోసేసి హెలికాప్టర్‌కు సాంకేతిక లోపం తలెత్తేలా వ్యవహరించారని పేర్కొంటూ తోపుదుర్తి ఆయన అనుచరులపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. ఈ అల్లర్లలో ఎవరెవరి ప్రమేయం ఎంతవరకు ఉందో సిసి ఫుటేజ్ ల ఆధారంగా తెలుసుకొని వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిసింది. కాగా జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి ఇప్పటికే దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

# పెట్టుబడులకు పూర్తి భరోసా మాదే

>> కొర్నెండాంక్, గ్రీన్ పార్క్ హోటల్స్, ఫెర్న్ హోటల్స్, యూఎస్ఏ కి చెందిన వైల్డ్ ఫ్లవర్ హోటల్స్,బ్రిగేడ్ హోటల్స్, వెల్ నెస్ బ్రాండ్ అయిన ఎలెనా తదితర హోటల్స్ గ్రూప్స్ ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ నేపథ్యంలో సింగపూర్‌కు చెందిన ఆస్కాట్ గ్రూప్ తమ సిటాడైన్స్ హోటళ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టైర్ 2,3 నగరాల్లో నెలకొల్పేందుకు ఆసక్తిని కనబరిచారు. అకార్ హోటల్స్ ప్రతినిధులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాల్లో ఐబిస్ బ్రాండెడ్ హోటళ్లను ఏర్పాటు చేయాలని భావించింది. బ్రిగేడ్ హోటల్స్ యాజమాన్యం విశాఖపట్నం, తిరుపతి, హార్స్‌లీ హిల్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తం చేసింది. మొత్తంగా రెండు రోజుల ముంబయి పర్యటనలో మంత్రి కందుల దుర్గేష్ బృందం దాదాపు 45 ప్రఖ్యాత సంస్థలతో సమావేశమైంది. ఈ సందర్భంగా పిపిపి విధానంలో పర్యాటకాభివృద్ధి చేయాలని సంకల్పించామని ఈ క్రమంలో రాష్ట్ర పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. పెట్టుబడిదారులకు మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రముఖ గమ్యస్థానాలు, పెట్టుబడుల కోసం ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్న ప్రదేశాలు, అందుబాటులో ఉన్న కనెక్టివిటీ, ప్రోత్సాహకాలు, సింగిల్ విండో క్లియరెన్స్, రాష్ట్ర పర్యాటక ప్రత్యేకతలు తదితరాల అంశాలను స్పష్టంగా వివరించారు. ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్ ఇంకా ఏమన్నారంటే వైజాగ్, తిరుపతి, శ్రీశైలం పిచ్చుకలంక, అరకు, అమరావతి మరియు కొత్తగా చేపట్టబోయే పర్యటక ప్రాంతాల్లో హోటల్స్, రిసార్ట్స్ నెలకొల్పాలని కోరారు. ప్రస్తుతం చేపట్టిన పర్యటక ప్రాజెక్టులకు సంబంధించిన నిర్వహణపై దృష్టిపెట్టాల్సిన అవసరాన్ని వ్యక్తపరిచారు. ప్రఖ్యాత బ్రాండ్లతో ఇన్వెస్టర్లను అనుసంధానించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. విశాఖపట్నం, తిరుపతిలో పర్యాటక ప్రాజెక్టులకు అవసరమైన భూమిని గుర్తించామన్నారు. గోల్ఫ్ రిసార్ట్‌ల కోసం బెంగుళూరు అనంతపురం జాతీయ రహదారిపై భూమి అందుబాటులో ఉందన్నారు. ఇన్వెస్టర్లు సైట్ సందర్శన చేసేందుకు గూగుల్‌లో సంబంధిత సమాచారం పొందుపరచడమేగాక, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం ఉండేలా ఎస్టేట్ బృందాన్ని నియమించామని వెల్లడించారు.పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో విశాఖపట్నంలో 117 గదుల హోటల్ నిర్మాణం కోసం మైనర్ హోటల్స్ మరియు సన్‌రే రిసార్ట్‌ల మధ్య కీలక అవగాహన ఒప్పందం జరిగింది. ఇరు సంస్థలు సంతకాలు చేసుకున్నాయి. ఈ సంస్థలు రాష్ట్రంలో పర్యావరణ అనుకూల లగ్జరీ రిసార్ట్స్ ఏర్పాటు చేయనున్నాయి.తొలిరోజు మారియట్, ఐహెచ్ జీ, ఐహెచ్ సీఎల్, అకార్, చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్ టైన్ మెంట్ లిమిటెడ్, హమా, బీఎన్ కే గ్రూప్, వెంటివ్ హాస్పిటాలిటీ, పార్క్ హోటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్లాక్‌స్టోన్, హిల్టన్,సుబా హోటల్స్, ది బీచ్ ఎహెచ్‌ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్ టీ హోటల్స్, రాయల్ ఆర్కిడ్ వంటి తదితర జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయిన బృందం రెండో రోజు మరింత ఉత్సాహంతో ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమల ప్రతినిధులు, హోటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు మరియు దక్షిణాసియా అంతటా ఉన్న ఇతర నిపుణులను కలిసి కీలక అంశాలపై చర్చించారు.

# భూ కేటాయింపులు

>> చారు. ఇప్పటివరకు రూ.4,71,379 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన 5 ఎస్ఐపిబి సమావేశాల్లో 57 సంస్థలకు సంబంధించి రూ.4,71,379 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపగా, మొత్తం 4,17,188 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించగా, కూటమి ప్రభుత్వం వచ్చాక 5 ఎస్ఐపిబి సమావేశాలు ఇప్పటికే నిర్వహించడం విశేషమన్నారు.. 5వ ఎస్ఐపిబి ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు గమనిస్తే, మా మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ విజయనగరం జిల్లా రూ.2,063 కోట్ల పెట్టుబడులుతో 1,000 ఉద్యోగాలను కల్పిస్తోంది.ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ ఎంపీ సెజ్, నాయుడుపేట రూ.4,200 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు కల్పిస్తోంది.ఎల్జీ వెండర్స్ సంస్థ శ్రీసిటీ, తిరుపతి జిల్లా రూ. 839 కోట్ల పెట్టుబడులు, 692 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది. ప్రొటీరియల్ లిమిటెడ్‌సంస్థ శ్రీసిటీ, తిరుపతి జిల్లాలో రూ. 1,055 కోట్ల పెట్టుబడులు, 515 ఉద్యోగాలు కల్పిస్తోంది. స్నేహ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.459 కోట్ల పెట్టుబడులు, 559 ఉద్యోగాలు కల్పిస్తోంది. ఎట్రా సిలికాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లాలో రూ.585 కోట్ల పెట్టుబడులు, 477 ఉద్యోగాలు కల్పిస్తోంది.డిక్సాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థ తిరుపతి జిల్లా, కడప జిల్లాలుల్లో అవిశా ఫుడ్స్ అడ్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్టుబడులు పెడుతుంది.కృష్ణా జిల్లాలో రూ.500 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు కల్పిస్తోంది.రామ్కో సిమెంట్స్ నంద్యాల జిల్లాలో రూ.478 కోట్ల పెట్టుబడులు, 550 ఉద్యోగాలు కల్పిస్తోంది. హెచ్ఎఫ్‌సీఎల్ ఎంఎండబ్ల్యుఎల్ సంస్థ సత్యసాయి జిల్లాలో రూ.1,198 కోట్లు, 870 ఉద్యోగాలు కల్పిస్తోంది, టాప్‌స్టోన్ మెటల్స్, అలాయ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీకాకుళం జిల్లాలో రూ. 32 కోట్లు, 200 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది.టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ విశాఖపట్నంలో రూ.1,370 కోట్ల పెట్టుబడులు, 12,000 ఉద్యోగాలు కల్పిస్తోంది.ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖపట్నంలో రూ.5,728 కోట్ల పెట్టుబడులు, 2,500 ఉద్యోగాలు కల్పిస్తోంది. జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ సంస్థ కర్నూలు జిల్లా, 88 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్, రూ. 660 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది.రెన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అనంతపురం జిల్లాలో 540 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్, రూ.3,000 కోట్ల పెట్టుబడులు, 1,860 ఉద్యోగాలు కల్పిస్తోంది. చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థ తిరుపతి జిల్లాలో 700 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.2,450 కోట్ల పెట్టుబడులు, 2,400 ఉద్యోగాలు కల్పిస్తోంది. చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సత్యసాయి జిల్లా, 2,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.7,000 కోట్ల పెట్టుబడులు, 6,900 ఉద్యోగాలు కల్పిస్తోంది. తాజాగా రాష్ట్రంలో 17 సంస్థలు వివిధ జిల్లాల్లో పెట్టుబడులు పెడుతున్నాయి. వీటన్నింటని క్షేత్రస్థాయిలో కార్యచరణకు తీసుకుని రావాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.మనం పెట్టుబడుదారులకు అవసరాన్ని బట్టి ఆదాయపు పన్ను రాయితీలు కల్పిస్తాం.భూసేకరణలో సహకారాన్ని అందిస్తామన్నారు.ఈ అంశం గుర్తించి రాష్ట్రీయ,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఇన్వెస్టర్లుకు అవగాహన కల్పించాలన్నారు. అప్పుడే మన అంచనాలకు అనుగుణంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్. టిజి భరత్, బిసి జనార్దన్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌గారు తదితరులు పాల్గొన్నారు.

# 49% పెరిగిన ఆస్తిపన్ను వసూళ్లు

>> రాగలి టగామన్నారు. దీన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్‌గా ఖర్చుపెట్టే వెసులుబాటు నెల్లూరు మున్సిపాలిటీకి లభించిందన్నారు. 50 స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా, మున్సిపల్ శాఖ ద్వారా 50 యంత్రాల కొనుగోలు చేస్తామన్నారు. రాబోయే కాలంలో మెకనైజేషన్‌కి వెళ్లాల్సి ఉంటుందన్నారు. నేను విదేశాల్లో తిరిగినప్పుడు ముఖ్యంగా ఈ మధ్య బెంగళూరు వెళ్లినప్పుడుకూడా వాళ్లు సాలిడ్, లిక్విడ్ వేస్ట్, రోడ్స్, వాటర్, లైట్స్ ఏ విధంగా ఆపరేట్ చేస్తున్నారో పరిశీలిస్తానన్నారు. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను మన దగ్గర అమలు చేస్తామన్నారు. 85 లక్షల టన్నుల వ్యర్థాలను అక్టోబర్ 2లోపు తొలగించాలని సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు.. మున్సిపల్ కమిషనర్లు అందుకు తగ్గట్లు తమ కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలన్నారు.. అమృత్, ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు పనులకు సంబంధించి టెండర్లను త్వరలోనే పిలుస్తామన్నారు.. వేసవి కాలంలో మహిళలు త్రాగు నీటి కోసం ఇబ్బంది పడకుండా తగిన సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అన్న క్యాంటీన్లో నిర్వహణపై కూడా రెగ్యులర్‌గా పరిశీలించేలా స్పెషల్ ఫోకస్ పెట్టాలని మంత్రి నారాయణ అన్నారు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇది డిపార్ట్మెంట్ మీటింగ్ కాదని కార్యాచరణ ప్రకారం మనం సంవత్సరకాలంలో ఏం చేయబోతున్నామో నిర్దేశించుకుని తెలుసుకోవాలన్నారు. నగరాలలో 1.5 కోట్ల జనాభా ఉందని ఇది రాబోయే కాలంలో 2.5 కోట్లకు పెరుగుతుందని దాని ప్రకారం మన వసతులను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. ప్రాపర్టీ టాక్స్ ఏడాదిలో 49 శాతానికి పెంచిన సిబ్బందికి అభినందనీయమన్నారు.. దీన్ని 80 శాతం వరకు పెంచేలా కృషి చేయాలన్నారు.. గతంలో సక్రమంగా నిధులను ఖర్చు చేయకపోవటం వల్ల ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధులు విడుదల కాలేదన్నారు.. దేశంలో బెస్ట్ ప్రాక్టీసెస్ ఎక్కడ ఉన్నా వాటిని రాష్ట్రంలో అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో సీఎఫ్ఎంఎస్ కంట్రోల్ లేకుండా మన పరిధిలోనే వచ్చే రాబడిన మనమే ఖర్చు చేసుకునేలా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి మన మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

## డిఎస్పీలు బదలీలు

>> ఎం.మహేశ్వరరావును విజయనగరం పిటిసి డిఎస్పీగాను, బి.సుబ్బారావును గుంటూరు విమెన్ పిఎస్ డిఎస్పీగాను బి.వి సుబ్బారావుకు ఎసిబి డిఎస్పీగాను,. కెవి.సత్య నారాయణకు రాజమండ్రి విమెన్ పిఎస్ డిఎస్పీగాను బి.నాగేశ్వరరావును, నార్త్ కోస్టల్ సెక్యూర్టీ డిఎస్పీగాను నియమించారు. ఇంటిలి జెన్స్ డిఎస్పీ జీఆర్ఆర్ మోహన్‌ను సిఐడి డిఎస్పీగాను,నార్త్ కోస్టల్ సెక్యూర్టీ డిఎస్పీ టి.గోవిందరావును డిఎస్పీ వి అండ్ ఈ కు అప్పాకు చెందిన యు.నరసింగప్పను పెను కొండ డీఎస్పీగాను బదిలీచేసారు.అక్కడి డిఎస్పీ వై.వెంకటేశ్వర్లునుపోలీసు హెడ్‌కు రిపోర్ట్ చేయాలని డిజిపి ఉత్తర్వుల్లో ఆదేశించారు.

## అనుచిత వ్యాఖ్యలు

>> టిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్‌ను మంగళగిరి గ్రామీణ పోలీసులు అరెస్ట్ చేశారు. సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ ఇబ్రహీంపట్నం వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే టిడిపి అధిష్ఠానం కిరణ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పింది. పార్టీ నుంచి కిరణ్‌ను సస్పెండ్ చేసింది. టిడిపి నేతలే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతడిని పోలీసులు అరెస్ట్ చేసి మంగళగిరి తరలిస్తున్నారు.

## పోలీసుల అదుపులో మాజీ ఎంపీ గోరంట్ల

**విజయవాడ,ఏప్రిల్10, ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చేబ్రోలు కిరణ్‌ను తీసుకెళ్తున్న వాహనాన్ని ఆయన అడ్డగించారు. అంతేకాక అతని అంతు చూస్తామని బెదిరించారు. కిరణ్‌ను మంగళగిరి నుంచి గుంటూరుకు తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. గుంటూరు వరకూ పోలీసు వాహనాన్ని మాధవ్ వెంబడించారు. ఈ క్రమంలో విధులను అడ్డుకుంటున్నారని మాజీ ఎంపీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పోలీసుల విచారణలో ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-04-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల చతుర్దశి రా.3.32
ఉత్తరఫల్గుణి మ.3.11
వర్జ్యం రా.12.37-రా.2.25
దు.ఉ.8.25-9.15, 2) మ.12.34-మ.1.24
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. పుణ్యక్షేత్రాల సందర్శనం.

**వృషభం :** బంధువుల నుండి ముఖ్యమైన సమాచారం అందు కుంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :**ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. ఖర్చులు పెరుగుతాయి వాహనసౌఖ్యం.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు ఆశా జనకంగా ఉంటాయి. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ఋణ వత్తిడులు తొలుగుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**తుల :** పూర్వపు మిత్రులనుండి ఆహ్వానాలు అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి. స్వల్ప ధనలాభాలు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణ బాధలు ఎదురైన అధిగమిస్తారు.

**ధనుస్సు:** ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వస్తువులు కొనుగోలు.

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ఋతగాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది. తగాదాలు కొంత వరకు తీరుతాయి.

**మీనం :** ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలలో పాల్గొంటారు. ఖర్చులు పెరుగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




గురువారం తమిళనాడులోని వెల్లింగ్‌టన్‌లో అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్

# భారీగా పెరిగిన ఎక్సైజ్ ఆదాయం

>> ప్రసాద్ ఎమ్మెస్ రాజు బండారు శ్రావణి శ్రీ, ,జి.ఏ.డి (పొలిటికల్) రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, ఎపిఎస్‌బిసి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, డిస్టర్లరీస్, బ్రేవరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్, రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ,జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, సబ్ కమిటీని వేసుకొని ఆరు రాష్ట్రాలను పరిశీలించి నూతన మద్యం పాలసీని తీసుకొచ్చామన్నారు. తద్వారా ఒకవైపు ప్రజల ఆరోగ్యానికి పెద్దపేట వేస్తూ, నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 29 డిపోలు ఉన్నాయని, నేడు 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐఎంఎఫ్ఎల్ డిపో 30వ గోడౌన్‌ను సాంకేతికతను జోడించి అత్యంత ఆధునికంగా నిర్మించడం జరిగిందన్నారు.రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా 3500 మద్యం దుకాణాల కేటాయింపు చేపట్టామని, మద్యం దుకాణాల కేటాయింపు కోసం 90 వేల దరఖాస్తులు అందాయని,దరఖాస్తుల ఫీజు ద్వారా సుమారు1800 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. గోదాము నుంచి వెళ్లే ప్రతి స్టాకు వాహనాన్ని ట్రాక్ చేస్తున్నామన్నారు.వాహనం గోదాం నుంచి దుకాణం వద్దకు వెళ్లే వరకు పర్యవేక్షణ పెట్టే వ్యవస్థ తెచ్చామన్నారు. రాష్ట్రంలో30 నుండి 40 శాతం అమ్మకాలు పెరిగాయన్నారు.మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను అమలు చేస్తున్నామన్నారు.మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న వారు ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే మొదటిసారి అయితే అయిదు లక్షలు రూపాయలు కాంపౌండ్ను వసూలు చేయడం జరుగుతున్నదని, రెండవసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే ఆషాపుల లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలోజరిగిన మద్యం కొనుగోళ్ల అక్రమాలన్నీ వెలికి తీస్తున్నామని, మద్యం అక్రమాలను నిగ్గుతేల్చడానికి సిట్ ను ఏర్పాటు చేశామని, మద్యం స్కాం లో బాధ్యులైన వారు ఎవరూ తప్పించుకోలేరని వారందరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కప్రజా ప్రతినిధిపై అక్రమ కేసులు పెట్టడం, దాడులు చేయడం జరిగిందన్నారు. మొన్న రాప్తాడు నియోజకవర్గానికి వచ్చి కుటుంబ కలహాలతో జరిగిన హత్యను రాజకీయం చేయడానికి డబ్బులు ఇచ్చి జనాలను పోగుచేసి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్నారని దీనిని ప్రజలందరూ గమనించాలన్నారు.

# తహావ్వుర్ రాణా అరెస్టు

>> అని భారత ప్రభుత్వాన్ని తౌఫిక్ కోరాడు. రాణాకు మరణశిక్ష విధిస్తే సంబరాలు చేసుకుంటా. 'ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొస్తున్నారు అనేది పెద్ద శుభవార్త. అతడ్ని 15 రోజులు లేదా రెండు, మూడు నెలల్లోగా బహిరంగంగా ఉరితీయాలి. రాణాకు మరణశిక్ష విధిస్తే నేను సంబరాలు చేసుకుంటాను. అతడిని రక్షించేందుకు ఇతరులు ప్రయత్నించేలోగా ఉరితీసేయాలి. అలాంటి ఉగ్రవాదులను అంతం చేసేందుకు కఠిన చట్టాలు కావాలి. రాణాను భారతదేశానికి అప్పగించినందుకు అమెరికా ప్రభుత్వానికి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కృతజ్ఞతలు" అని మహ్మద్ తౌఫిక్ పేర్కొన్నారు. "ముంబై ఉగ్రదాడుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తగిన సహాయం చేసింది. అయితే డబ్బులతో ఎవరి ప్రాణాలనూ తిరిగి తీసుకురాలేమని మనం గుర్తించాలి" అని ఆయన కామెంట్ చేశారు. తహవూర్ రాణాను న్యూఢిల్లీలోని తీహార్ జైలులో అత్యంత భద్రత కలిగిన వార్డులో ఉంచుతారని అంటున్నారు. ఈ నేపథ్యంలో తౌఫిక్ సహా కోట్లాది మంది భారతీయుల వాదన ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

# మార్క్ శంకర్ ఇంటికి వచ్చేశాడు

## కేంద్ర మాజీ మంత్రి చిరంజీవి



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్ స్కూల్‌లోని తరగతి గదిలో జరిగిన అగ్ని ప్రమా దంలో గాయపడిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ క్రమంగా కొలుకొంటు న్నారు.అతను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి అక్కడి నివాసగృహానికి చేరుకున్నారు.మార్క్ ఆరోగ్యంపై పవన్ అన్నయ్య మాజీ కేంద్రమంత్రి చిరంజీవి గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. మాట్లాడుతూ.. మాబిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేశాడన్నారు. అయితే బాబు ఇంకా కోలుకావాల్సి ఉందని పేర్కొన్నారు. మా కులదైవం అంజనేయస్వామి దయతో.. కృపతో త్వరలోనే కోలుకొని పూర్తి ఆరోగ్యవంతుడు అవుతాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మళ్లీ మాములుగా ఎప్పటిలాగే బాబు ఉంటాడన్నారు. శుక్రవారం..అంటే ఏప్రిల్ 11వ తేదీ హనుమన్ జయంతి అని ఈ సందర్భంగా చిరంజీవి గుర్తు చేశారు. ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడని అన్నారు. వివిధ ప్రాంతాల్లోని పలు ఊళ్లలో.. ఆ బిడ్డ కోసం ప్రార్థనలు చేస్తున్నారని.. ఆశీస్సులు అందజేస్తున్నారని చెప్పారు. ఇలా తమ కుటుంబానికి అండగా నిలబడి.. వారందరికి నా తరఫున, తమ్ముడు పవన్ కల్యాణ్ తరఫున, మా కుటుంబం యావన్మంది తరఫున మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నామని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు.

# ఆర్సీబీపై ఢిల్లీకేపిటల్స్ విజయం

## ఆరువికెట్ల నష్టంతో రాయల్ ఛాలెంజర్స్ ఓటమి



**బెంగళూరు, ఏప్రిల్ 10:** చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ పరువు తీసుకుంది. సొంతగడ్డపైనే ఢిల్లీ కేపిటల్స్ విజయాన్ని కట్టడిచేయలేకపోయింది. ఐపిఎల్ 18వ సీజన్‌లో 24వ మ్యాచ్‌గా జరిగిన ఆర్సీబీ, ఢిల్లీకేపిటల్స్ జట్ల మధ్య హోరాహోరీ జరిగినా ఢిల్లీని ఆర్సీబీ బౌలర్లు నిలువరించలేకపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ ఏడు వికెట్ల నష్టానికి 163 పరుగులుచేసి ప్రత్యర్థికి 164 పరుగుల లక్ష్యం విధించింది. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన ఢిల్లీ కేపిటల్స్ నాలుగు వికెట్ల నష్టానికి 169 పరుగులుచేసింది. 13 బంతులు మిగిలి ఉండగానే ఆరు వికెట్ల తేడాతో గెలిచి ఢిల్లీసేనసత్తాచూపించింది. పవర్‌ప్లేలో కీలక వికెట్లు పడినా అదరన బెదరని కెఎల్‌రాహుల్ 93 పరుగులుచేసి విజృంభించాడు. 38 కీలకభాగస్వామ్యాలు నెలకొల్పిజట్టును గెలుపు బాటపట్టించాడు. దాంతో ఢిల్లీ ఆడుతూ పాడుతూ ఆరువికెట్ల తేడాతో గెలిచింది. టేబుల్‌టాపర్స్‌పోరులో ఢిల్లీ కేపిటల్స్ ఇపుడు పైచేయి సాధించింది. ఆర్సీబీ ఓటమితో రెండోస్థానానికి రాలేకపోయింది. తొలుత ఢిల్లీకేపిటల్స్‌లో 3 ఓవర్లకే ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్‌చేరారు. యశ్‌దయాల్‌బౌలింగ్‌లో ఫాఫ్ డుప్లెసిస్ రెండు,రజత్‌పటిదార్‌క క్యాచౌట్ అయ్యాడు. కాసేపటికే మెఖ్‌గుర్క్ ఏడు పరుగులకే భువనేశ్వర్ వెనక్కిపంపించాడు. జితేశ్‌శర్మ ఒడుపుగా బంతిని అందుకునానడు. పది పరుగులవద్దనే ఢిల్లీ రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఇంపాక్ట్ ప్లేయర్ అభిషేక్ పోరెల్, అక్షర్‌పటేల్‌లు దూకుడుగా ఆడేక్రమంలో వికెట్లు నష్టపోయారు. 54కే నాలుగు వికెట్లుపడిన ఢిల్లీని కెఎల్‌రాహుల్ 93 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి ఆదుకున్నాడు. యశ్‌దయాల్ వేసిన 14 ఓవర్‌లో సింగిల్‌తో అర్థసెంచరీచేసాడు. 37 బంతుల్లో 3 ఫోర్లు, మూడు సిక్స్‌లతో అర్థసెంచరీకొట్టి జట్టును ఓటమి నుంచి బయటపడేసాడు. యువ కెరటం ట్రిస్టన్ స్టబ్స్‌తోకలిసి కీలక భాగస్వామ్యం తెచ్చాడు. హేజిల్‌వుడ్ వేసిన 15వ ఓవర్‌లో మూడుఫోర్లు, ఒకసిక్స్‌బాది 22 పరుగులుచేసాడు. మరోవైపు ట్రిస్టన్‌స్టబ్స్ 38 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. సుయాశ్‌బౌలింగ్‌లో నాలుగు, ఆరు కొట్టిన స్టబ్స్ భువీ వేసిన 17వ ఓవర్‌లో రెండుఫోర్లు రాబట్టాడు. ఆ తర్వాత దయాల్‌బౌలింగ్‌లో 6,4,6 బాదిన రాహుల్ ఢిల్లీకి ఆరువికెట్లతో విజయం తెచ్చాడు.

3vja.qxd:11-04Pg3exHMNWJQER.qxd 01/01/01 10:11 AM Page 1



# ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్‌లలోని పనులను ఎపి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక కారిడార్‌ల అభివృద్ధిలో భాగంగా ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్ లలోని పనులను ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు అప్పగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లోని ఓర్వకల్ నోడ్ తో పాటు విశాఖ చెన్నై కారిడాం లోని కొప్పర్తిలో చేపట్టే పనులను ఏపీఐసీడీసీ అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. పారిశ్రామిక నోడ్ ల డిజైన్ల నిర్మాణం, టెస్టింగ్, నిర్వహణలను ఏపీఐఐసీ ఆధీనంలోని ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కు అప్పగించారు. ఈపీసీ ప్రాతిపదికన రూ.1,264 కోట్లతో కొప్పర్తిలో, రూ.1771 కోట్లతో ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్ లలో పనులు చేపట్టేందుకు పాలనానుమతి ఇచ్చారు. ఈ రెండు ప్రాజెక్టులలోనూ ఏపీఐసీడీసీకి టెండర్ ప్రీమియంలో 5 శాతాన్ని మినహాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ఇంప్లిమెంటేన్ ట్రస్ట్ బోర్డులో నిర్ణయం మేరకు ఈ పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్లగ్ అండ్ ప్లే, వాక్ టు వర్క్ విధానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ రెండు గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులు నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పనాశాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ఉత్తర్వులు జారీ చేసారు.

# మహిళా సాధికారతకుచేేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయం

## - రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా సాధికారతకు , వ్యాపార అభివృద్ధికి , కోవె చేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయం- రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి తెలిపారు,.స్వర్ణాంధ్ర 2047 కు అనుగుణంగా ప్రతీ ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్త చేనేత మహిళా కార్మికులకు ఆరోగ్య పరిక్షల కొరకు హెల్త్ కార్డు మంజూరు దిశగా కోవె ఆలోచనలు సాగుతున్నాయి.విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్‌లోని ఒక హోటల్ గురువారం కొత్త కార్యవర్గంతో ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని కోవే జాతీయ కార్యదర్శి అపర్ణ . జాతీయ సహాయ కార్యదర్శి రాధికా ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి మాట్లాడుతూ మహిళా సాధికారతకు , వ్యాపార అభివృద్ధికి , కోవె చేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయమన్నారు. ప్రత్యేకంగా తిశి చాప్టర్ యొక్క దూరదృష్టి గల నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ఇది మహిళ సాధికారత సమాఖ్య అనడం కంటే అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కృషి చేస్తున్న మహిళల యొక్క నమ్మకాన్ని సాధించే సంస్థ అని కొనియాడారు. కోవె సంస్థ మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి అందిస్తున్న తోడ్పాటులో ప్రభుత్వ సహకారం ఖచ్చితంగా ఉంటుందన్నారు. మహిళా చేనేత కార్మికుల ఆరోగ్య పరిక్షల కొరకు హెల్త్ కార్డ్స్ వంటి సదుపాయాలను కల్పించాలని దానికి ప్రభుత్వ సహకారం కూడా ఉంటుందని ఆమె అన్నారు. స్వచ్ఛాంధ్ర లో భాగంగ చేనేత మరియు టైలర్ దగ్గర మిగిలిన క్లాత్ ముక్కలను ఉపయోగించి సంచుల తయారీ దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రభుత్వం దీనికి సంబంధించిన వస్తు సామాగ్రిలను, యంత్రాలను కొనుగోలులో రాయితీ అందచేస్తుందని తెలిపారు. ఇదే కాకుండా ప్రభుత్వం మహిళా వ్యాపారవేత్తలకు అందచేస్తున్న పలు సదుపాయాలను రాయితీలను కోవె వారి సభ్యులకు తెలియపరిచి వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చేనేతకు రాబోయే రోజుల్లో మరింత ప్రాముఖ్యం పెరగనుందని, మహిళా సాధికారతే లక్ష్యంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ సంస్థ(కోవె)జాతీయ కార్యదర్శి అపర్ణ వెల్లడించారు కోవె సంస్థ ద్వారా భవిష్యత్తు లో చేనేత క్లస్టర్ల స్థాపన కు సహకరిస్తామని తెలిపారు.

ప్రస్తుతం"చేనేత రథం" అనే ఉపాధి హామీ పథకం ద్వార నేరుగా నేతన్నల నుండి ఉత్పత్తులను వాహనాలలో నగరం లోని వీదులలో, అపార్ట్మెంట్ ల వద్ద విక్రయాలను జరిపే కార్యక్రమం చేపట్టామన్నారు.

దీనికి ప్రభుత్వ సహకారం తో పాటు పెట్టుబడి తక్కువ, లాభాలు ఎక్కువ ఉండటం వలను అటు నేతన్నలు ఇటు విక్రయదారులు కూడా ఈ పథకం పట్ల ఆసక్తి చూపుతున్నారని, కోవె సంస్థ ద్వారా ఈ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని, ఆసక్తి ఉన్న వారు జౌళి మరియు చేనేత శాఖ వారిని సంప్రదించాలని కోరారు. వీటితో పాటు సాధికారత అంటూ మహిళలు తమ ఆరోగ్యాన్ని పూర్తిగా అశ్రద్ధ చేస్తున్నారని, ప్రతీ మహిళా తనకోసం కొంత సమయం కేటాయించుకోవాలని అప్పుడే ఒక మహిళా వారి కుటుంబానికి ఆదర్శంగా నిలబడగలదని అన్నారు. చివరగా పలు మహిళా వ్యాపార వేత్తలతో కమీషనర్ రేఖా రాణి ముఖాముఖి మాట్లాడారు. అనంతరం ఏపీ కోవె చాప్టర్ నూతన అధ్యక్షురాలు గా యార్లగడ్డ గీతా శ్రీకాంత్ , కార్యదర్సులుగా , విజయలక్ష్మి, జయలక్ష్మి , కోశాధికారిగా యాళ్ల పద్మలత ప్రమాణ స్వీకారం చేశారు . ఎగ్జిక్యూటివ్ కమీటీ గా శోభ రాణి , స్వాతి చంద్ర ,కోడాలి కవిత ,శ్రావణి జెట్టి , లక్ష్మి సుజన , అడ్వైసరి కమిటీ గా మోహిని దేవి , మాలతి , రాజమణి , శ్రీదేవి భాధ్యతలు స్వీకరించారు.

కోవె ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ నూతన అధ్యక్షురాలు యార్లగడ్డ గీతా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అన్ని జిల్లాలలో మహిళా వ్యాపారవేత్తలను అభివృద్ధి పరిచే దిశగా కోవె బృంద సభ్యులందరు కృషి చేస్తున్నారని తెలిపారు.



కోవే నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రేఖారాణి



# ఒంటిమిట్ట కోదండ రామాలయానికి సీతారాముల కళ్యాణ శోభ

### మోహిని అలంకారంలో శ్రీరామచంద్రుడు

### ముస్తాబైన సీతారాముల కల్యాణ వేదిక

### నేడే ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణం

### పట్టు వస్త్రాలు సమర్పించనున్న సిఎం

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త** ఆంధ్ర అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన ఉమ్మడి కడప జిల్లా ఒంటిమిట్ట లోని కోదండ రామాలయంలో రాష్ట్ర పండుగగా నేడు సీతారాముల కళ్యాణాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేసింది. సీతారాముల కళ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు. లక్ష మంది పైబడి భక్తులు వస్తారని అంచనా వేస్తున్న ఈ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి బందోబస్తుగా ఇప్పటికే 2000 పైబడి పోలీసులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. సీతారాముల కళ్యాణం వీక్షించేందుకు గ్యాలరీలో కూర్చునే భక్తుల కోసం 70,000 తిరుమల లడ్డూలు సిద్ధమయ్యాయి.కళ్యాణ వేదిక అంగరంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. నేడు జరిగే కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు తెలిపారు. బందోబస్తు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్టు కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. కళ్యాణోత్సవానికి విచ్చేస్తున్న భక్తులకు సేవలు ఇచ్చేందుకు వందల మంది శ్రీవారి సేవకులు తరలి వచ్చారు. సీతా రాముల కల్యాణానికి వినియోగించే కోటి గోటి తలంబ్రాలను దాతలు గురువారం రామాలయానికి తీసుకువచ్చి టిటిడి అధికారులకు అప్పగించారు. శ్రీ సీతారాముల కళ్యాణానికి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు శ్రీ కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను సమర్పించారు. మొత్తం 120 కిలోల బరువైన ఈ తలంబ్రాలను ఆలయం వద్ద సూపరింటెండెంట్ హనుమంతయ్య, అర్చకులు శ్రావణ్ కుమార్ సమక్షంలో అందించారు.

ఈ తలంబ్రాల కోసం మూడు నెలల పాటు వరిని ప్రత్యేకంగా పండించి ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఎంతో భక్తిభావంతో మూడు నెలల పాటు గోటితో ఒలిచి సిద్ధం చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో 14 ఏళ్లుగా భద్రాద్రి రామునికి, మూడు ఏళ్లుగా అయోధ్యకి, 8 ఏళ్లుగా ఒంటి మిట్ట రామునికి కల్యాణోత్సవం సందర్భంగా అందజేస్తున్నామని కళ్యాణ అప్పారావు తెలిపారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం ఉదయం శ్రీరామచంద్రుడు మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి గరుడసేవలో సీతారామ చంద్రులు తరించారు.

# చింతూరు ఐటిడిఎలో చారిత్రక ఘట్టం

# ఒకేరోజు 32 ముంపు గ్రామాల ప్రజాభిప్రాయ సేకరణ

## తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు - పెసా కమిటి సభ్యులు

**చింతూరుక్రూనవరం ఎప్రిల్ 10 ప్రభాతవార్త** చింతూరు ఐటిడిఎలో బుధవారం అధికారులు పోలవరం సర్వేలో చారిత్ర ఘట్టానికి తెరలేపారు.పోలవరం ముంపు గ్రామాల జాబితాలో ఫేజ్ 1బిలో ఉన్న 32 గ్రామాల నిర్వాశితులు,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,గ్రామపెద్దలు, రాజకీయపక్షాలు,గ్రామకమిటి సభ్యులతో అధికారులు వేర్వేరుగా చర్చలు జరిపారు.ఈ కార్యక్రమానికి చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వభరత్ శ్రీకారం చుట్టారు.ఉదయం9గం॥లకు ప్రారంభమైన ఈ కార్యక్రమము సాయంత్రం వరకు కొనసాగింది.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురవుతున్న గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్న అధికారులు మొదటి దశలో ఫేజ్1(ఎ)లో ఉన్న గ్రామాల్లో ఇప్పటికే గ్రామసభలు పూర్తి స్థాయిలో నిర్వహించి ఆర్ అండ్ ఆర్ చెల్లించే కార్యక్రమాన్ని ఒక కొల్కితీసుకోని రావటంతో పాటు జూన్ 6నాటికి ఆయా గ్రామాల్లోని నిర్వాశితులకు ఆర్ అండ్ ఆర్ చెల్లించి గ్రామాలను తరలించటానికి సన్నాహాలు చేస్తున్న విషయం విధితమే.ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు మరో అడుగు ముందుకు వేసి పోలవరం పరిహార కార్యక్రమాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.అందులో భాగంగా బుధవారం చింతూరు ఐటిడిఎ సమావేశ మందిరంలో చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ,8మంది స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌లు,నాలుగు మండలాల తాశీల్దార్‌లు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు.ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజా ప్రతినిధులు,పెసా కమిటి,గ్రామకమిటి సభ్యులతో అధికారులు చర్చించి ఆయాముంపు గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ కాలని ఎక్కడ కోరుకుంటున్నారు,భూమికి భూమి అంశం,కాలనీలకు వెళ్ళిన తరువాత జీవనోపాధి ,వ్యవసాయ రాయితీలు,స్వయం ఉపాధి,18సం॥నిండిన యువతి యువకులకు నైపుణ్యశిక్షణ వంటి అంశాల గురించి గ్రామాల వారిగా చర్చించిన అధికారులు,ప్రతి నిధులు ఒక అభిప్రాయానికి వచ్చారు.అలా ఫేజ్ 1బిలో ఉన్న 32 గ్రామాల నిర్వాశితులతో అధికారులు ప్రత్యేక చర్చలు జరిపి ప్రజాభిప్రాయాన్ని ఒక కొలిక్కి తీసుకొచ్చారు.మిగిలి గ్రామాలకు కూడా ఈనెల 20 తరువాత గ్రామసభలు నిర్వహిస్తామని,అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలిస్తున్నామని,ప్రతి నిర్వాశితుడి ఫిజికల్ ప్రూఫ్స్ ఖచ్చితంగా అందజేయాలని సూచించారు.ఆర్ అండ్ ఆర్‌కు సంభంధించి ముంపు ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారులు ,సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఆర్ అండ్ ఆర్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులకు పివో సూచించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు
నెం: 1/టి.ఓ/2025-26, తేది: 09.04.2025
ర.భ శాఖ, మైలవరం డివిజను పరిధిలో గల రోడ్డు మరమ్మతులు ఒక పనికిగాను టెండర్లు ఆహ్వానించడమైనది. 1 పనికి అంచనా విలువ: రూ.25.00 లక్షలు. టెండర్లు స్వీకరించు తేదీలు: 15.04.2025 రా.10.00గం. నుండి. తదుపరి వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 9440818058.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, (ర.భ) డివిజను, మైలవరం.
DIPR.NO. 16078/CL/ADVT/1/1/2022-23 తేదీ: 10.04.2025

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
TN No.: 01/2025-26/SE (WS)/EE-III(WS-M)/DB-III, Dt: 08.04.2025
No. of Works : 1, Value of Work : Rs.57.02 Lakhs
Downloading Starting Date : 10-04-2025
Tender Closing Date : 25-04-2025
Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o EE (WS) Cell No.: 9912255228.
For Commissioner

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT - Tender Notice

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | 01 to 19/15th FC/General Funds/2025-26/TO |
| 2. | Scope of work | Laying of CC Road and Drains, Replacing of Panel Board, and Supply of 375 KW/500 HP Square Guage Induction Motor, Supply of Wheel Loader and Bins in various places in Anantapuramu Municipal Corporation. |
| 3. | No. of Works | 19 Nos |
| 4. | Estimate Cost | Rs. 0.82 to 78.00 Lakhs |

Note : The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in.
sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
Head Office: 10-152/1, Sri Sai Towers, Bandar Road, Kanuru, Vijayawada - 520007
Mktg/M6/0888/ICDS/FP.Oil Tender/Jul 25 to Sep 25 Dt : 10.04.2025
TENDER NOTICE
BIDS ARE INVITED FROM THE ELIGIBLE BIDDERS FOR SUPPLY OF 1362 KLS OF FORTIFIED EDIBLE P.OIL WITH VITAMIN A & D IN ONE (1) LITRE & HALF (1/2) LITRE WITH SECONDARY PACKING SHALL BE 12/16 LITER POUCHES IN 1 CARTON TO ALL MLS POINTS OF THE THREE ZONES COMPRISING OF 26 DISTRICTS IN ANDHRA PRADESH FOR DISTRIBUTION UNDER ICDS/THR SCHEME FOR THE MONTHS OF July 2025 to Sep 2025 THROUGH NCDEX e-Markets Limited (NeML) PLATFORM
Andhra Pradesh State Civil Supplies Corporation Ltd invites Short Tenders for supply of 1362 KLs of Fortified Edible P.Oil with Vitamin A & D in One (1) Litre & Half (1/2) Litre with Secondary Packing shall be 12/16 Liter Pouches in 1 Carton to all MLS Points of the three zones comprising of 26 Districts in Andhra Pradesh.
All the interested bidders may visit www.apscscl.in & www.neml.in to view and download tender documents at free of cost.
Interested bidders need to register in portal as vendor i.e., in NCDEX e Markets Limited Contact: Tel: 9962059599 or 9032429420 or 9885549722 and Email: askus@neml.in.
Last date for registration and completion of formalities for the e-auction shall be up to 24.04.2025 up to 5.00 pm and the tentative date of online e- auction through NCDEX e-MARKETS LIMITED (NEML) platform would be 26.04.2025 at 11 am onwards.
Sd/- VC & MANAGING DIRECTOR


BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
I. A. NO.2263 OF 2024
IN
O. A. No. 1189 OF 2017
O. A. No. 95 OF 2014 (Old)

Between:
UCO Bank ,
Somajiguda, Hyderabad,Rep. by its Assignee, J.M. Financial Asset Reconstruction Company Ltd. (Formerly known as JM Financial Asset Reconstruction Company Pvt. Ltd), Mumbai ... Petitioner/ Applicant
And
M/s. Micronet Technologies Limited
Rep. by its Managing Director & Others ... Respondents/ Defendants
To
4. Mr. M. Sreenivas # 1-1-309/60/306 Kapra, Aditya Nagar, Hyderabad-500 062
5. Sri Maganti Gopala Krishna Murthy:- H.No.59/A-21/36-B, Don Bosco School Road, Vijaya Nagar Colony, Vijayawada-10
6. Sri Maganti Rama Chandra Rao S/o. M. Subba Rao:-UNIKILI Village, Mandavalli Mandal, Krishna District
11. Mr. Maganti Srinivasa Rao:- Flat No.106, Prasanthi Heights Prasanthi Colony, Kapra, ECIL Post, Hyderabad-62

Whereas the Applicant herein has filed I. A. No.2263 of 2024 in O.A. No. 1189 of 2017 for attachment of your shares and the Hon'ble DRT-II, allowing the above I.A., vide order dated 20-11-2024 directed you to deposit sufficient security to the extent of value of shares i.e., Rs.98,58,607-20 ps before the Tribunal to the credit of the above OA within fifteen (15) days from the date of receipt of this order, failing which the Petition schedule shares shall stand attached.

The Hon 'ble Tribunal directed substitute service since you were not available in the above address.

Take notice that the above matter is posted on 28-04-2025 before the Hon'ble DRT-II, Hyderabad at 10 .30 am for your appearance. If you fail to appear on that day either in person or through an advocate, the matter will be decided in your absence.

(BY ORDER OF THE TRIBUNAL)
Sd/-
Mrs. Kalpana Ekbote, Advocate, Counsel for the Applicant
Flat No. 201,11-6-856+859, Arun Doyen Apartments,
Red Hills Hyderabad- 500 004, Tel (Off) 040-23396266

# జూన్ నెల నుంచి రేషన్ షాపుల్లో బియ్యంతో పాటుగా రాగుల పంపిణీ

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే జూన్ నెల నుంచి రేషన్ షాపుల్లో బియ్యంతో పాటుగా రాగులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బియ్యానికి బదులుగా రాగులను ఉచితంగా అందించనుంది. ప్రతి నెలా 20 కేజీల బియ్యం తీసుకునే కుటుంబం 2 కేజీల రాగులు కావాలంటే ఆ మేరకు బియ్యాన్ని మినహాయిస్తారు. ఇందుకు ఏటా 25వేల మెట్రిక్ టన్నుల రాగులు అవసరమవుతాయని అంచనా. ఆ మేరకు రాగుల సేకరణకు టెండర్ జారీ చేసింది. రాగులతో పాటు ఇతర చిరు ధాన్యాలను రేషన్ దుకాణాల ద్వారా అందించే దిశలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది,ఇప్పటికే చిరు ధాన్యాలను ప్రోత్సహించే దిశలో ప్రభుత్వం చర్యలను తీసుకుంటుంది.ఈ క్రమంలో రాగులను ప్రజలకు ఉచితంగా ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది.


# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా చర్లపల్లి-శ్రీకాకుళం మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 10,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా చర్లపల్లి-శ్రీకాకుళం-చర్లపల్లి మధ్య నేటి(ఈ నెల 11)నుంచి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 07025 వెళ్లే నెంబర్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 11 నుంచి జూన్ 27వరకు ప్రతి శుక్రవారం రాత్రి 9.15గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి శనివారం మధ్యాహ్నం 12.15గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో శ్రీకాకుళం నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07026 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12నుంచి జూన్ 28వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2.15గంటలకు శ్రీకాకుళం నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 6గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుపతి నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07121ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13నుంచి మే 25వరకు ప్రతి ఆదివారం మచిలీపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07122ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14నుంచి మే 26వరకు ప్రతి సోమవారాల్లో బయలుదేరుతాయి. తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీ వెళ్లే నెంబర్ 07637ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13నుంచి జూన్ 29వరకు సాయినగర్ షర్డీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638ప్రతి సోమవారాల్లో బయలుదేరుతాయి.

# ఎపి మోడల్ స్కూల్స్‌లో 6 వ తరగతి ప్రవేశ పరీక్ష తేదీ మార్పు

**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోనే 164 ఆదర్శ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశ పరీక్ష తేదీలో మార్పు చేసారు.మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్ష ఏప్రిల్ 20 న జరగాల్సి ఉండగా ఈస్టర్ పర్వదినం నేపథ్యంలో ఏప్రిల్ 21కి రీషెడ్యూల్ చేసినట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ మార్పును గమనించాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏ మండలంలో ఆదర్శ పాఠశాలలు ఉన్నాయో అక్కడే ఏప్రిల్ 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే పరీక్షకు హాజరు కావాలని సూచించారు. హాల్‌టికెట్లు అందుబాటులోకి వచ్చాక విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ .సిఎస్ఇ.ఎపి.జిఓవి.ఇన్ లేదా డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ. ఎపిఎంఎస్. ఎపిసిఎఫ్ఎస్ఎస్. ఇన్ వెబ్‌సైట్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. ఎరోవైపు, ఇంటర్‌లో ప్రవేశాలకు ఇప్పటికే మొదలైన దరఖాస్తుల ప్రక్రియ మే 22 వరకు కొనసాగనుంది.

# ఫెన్సింగ్ క్రీడాకారిణి మంతెన ధృతి సమీక్షకు శాప్ చైర్మన్ అభినందన



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయస్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో సైతం అత్యుత్తమంగా రాణించి రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా పెంచాలని భీమవరానికి చెందిన ఫెన్సింగ్ క్రీడాకారిణి మంతెన ధృతి సమీక్షకు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు సూచించారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో రవినాయుడిని గురువారం ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఒరిస్సా రాష్ట్రం కటక్‌లోని జేఎన్ ఇండోర్ స్టేడియంలో మార్చి 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ జరిగిన 26వ జాతీయ సబ్ జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఫాయిల్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు క్రీడాకారిణి వివరించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని శాప్ ఛైర్మన్ అభినందిస్తూ ప్రభుత్వం పరంగా శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని, భవిష్యత్తులో అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ఏపీ సత్తా చాటాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ కోచ్ జీఎస్‌వీ కృష్ణమోహన్, భీమవరం ఫెన్సింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రణాళిక రూపొందించాలి

## పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తేజ్ భరత్

**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణాల్లో మహిళలు పారిశ్రామిక రంగాల్లో రాణించేందుకు అన్ని విధాలుగా కృషిచేయాలని చిన్న, మధ్య తరహా పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులను పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తేజ్ భారత్ కోరారు. 30వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు.ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు తాడేపల్లిలో నిర్వహించిన సదస్సులో భరత్ మాట్లాడారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక వాతావరణం సృష్టించే దిశగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అనేకమంది మహిళలు వివిధ ఉత్పత్తులఉ తయారు చేస్తున్నారని వారందరికీ మార్కెటింగ్‌పై శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. గత 9 నెలల్లో పట్టణ స్వయం సహాయక సంఘాలకు రూ.16 వేల కోట్ల రుణాలు అందించామని వివరించారు. సదస్సులో ఎస్ఎంఈ అధ్యక్షుడు వినోద్‌కుమార్ వూతే, డైరెక్టర్ సుష్మ మోర్ధారియా, మెప్మా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎం.శివప్రసాద్

**విజయవాడ,ఏప్రిల్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఎఫ్ఎస్ అధికారి ఎం.శివప్రసాద్ నియమితులయ్యారు. ఆ స్థానంలో పనిచేస్తున్న రాజాబాబు ఏపీపీఎస్సీ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. దీంతో గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ శివప్రసాద్‌కు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# టిటిడికి వంద టివి సైకిళ్లు విరాళం



**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి తమిళనాడు చెన్నైకి చెందిన మురుగప్ప గ్రూప్ టివి సైకిళ్ళను 100వాటిని విరాళంగా అందించారు.గురువారం

సాయంత్రం ఆలయం ముందు వంద సైకిళ్ళకు సంస్థ ప్రతినిధులు పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు, పేష్కార్ రామకృష్ణకు అందజేశారు.

# రెండు రోజులు తుంబురుతీర్థ ముక్కోటి

## - ఉదయం 10గంటల వరకే అనుమతి

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని పవిత్రతీర్థాలలో తుంబురుతీర్థముక్కోటికి ఎంతో విశిష్టత ఉంది. శుక్ర,శనివారాలు రెండురోజులు తుంబురుతీర్థంకు వెళ్ళేందుకు భక్తులకు ఉదయం 5గంటల నుండి 10గంటల వరకు మాత్రమే అనుమతినిస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి తెలిపారు. తీర్థానికి విశేషంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. భద్రతపరంగా, రవాణా,అన్నప్రసాదాలు, తాగునీరు, ప్రథమచికిత్స, అంబులెన్స్‌లు, మందులు ,పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60ఏళ్ళు పైబడిన వృద్ధులు, గుండె, శ్వాసకోశసమస్యలు, స్థూలకాయం ఉన్నవారిని అనుమతించబోమన్నారు. పోలీసు,అటవీశాఖ, టిటిడి



విజిలెన్స్, ఆరోగ్యశాఖలు సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురుతీర్థం వరకుఅక్కడక్కడా భద్రతా సిబ్బందిని ఉంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. తుంబురుతీర్థముక్కోటి ఏర్పాట్లుపై గురువారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, తిరుమల అదనపుఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, విఎస్ఒ సురేంద్ర పాల్గొన్నారు.

# తిరుపతికి రేపు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**తిరుపతి,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరకు వెంకయ్యనాయుడు రెండురోజుల పర్యటనకు శనివారం ఉదయం తిరుపతికి విచ్చేస్తున్నారు. 12,13 శని,ఆదివారాలు రెండు రోజులు తిరుపతిలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. 12వతేదీ శనివారం ఉదయం 7.45గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. ఉదయం 10గంటలకు తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగే ఒకే దేశం ఒకే ఎన్నిక సదస్సులో పాల్గొంటారు. సాయంత్రం 5గంటలకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో హాస్టల్ బిల్డింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. 13వతేదీ ఉదయం 8.20గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

వార్త


అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.

-ఎడ్వర్డ్

# విద్యావ్యాపారాన్ని నియంత్రించలేమా?


ఊదురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లారుస్తున్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్నిప్రైవేట్ సంస్థలు, పాలకులు వ్యవహరిస్తున్న తీరు. ప్రభుత్వం నిర్ణయించే ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. అయినా ఇవేమీ తమకు పట్టనట్లు తమను ఏమీ చేయలేవన్నట్లుగా కొన్ని యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. వాస్తవంగా ఈ విద్యాసంవత్సరం ఇంకా పూర్తికాలేదు. కొన్ని తరగతులకు పరీక్షలు కూడా జరుగుతున్నాయి. ఎంసెట్ లాంటి కీలక పరీక్షలు కూడా ఇంకా నిర్వహించలేదు. నూతన విద్యా సంవత్సరం ఆరంభంకావడానికి మరో రెండు నెలలవరకు సమయం ఉంది. కానీ కొన్ని యాజమాన్యాలు ఇప్పటి నుంచే కౌంటర్లు ఓపెన్ చేశాయి. గత యేడాదికన్నా ఫీజులు పెంచేశారు. ఈ దోపిడీ ఎల్‌కెజి నుంచే ఆరంభమవుతున్నది. ఎల్‌కెజికే లక్షలాది రూపాయలు వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి వారి ఆర్థిక స్తోమతను అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రశీదులు ఇస్తున్నారు. ఈ ఫీజుల భారం భరించలేని కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన గళం విప్పుతున్నారు. మరికొందరు ఏకంగా ప్రభుత్వాధికారులకు ఫిర్యాదులు కూడా చేస్తున్నారు. ఈ తతంగమంతా ఏదో రహస్యంగా జరగడం లేదు. బాహాటంగానే జరుగుతున్నదీ ఈ వ్యాపారం. కానీ పాలకులు ఈ ఫీజుల దోపిడీని అదుపు చేయలేకపోతున్నారు. అయితే శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈ ఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం రూపొందించిన చట్టంకానీ, నిబంధనలు కానీఅలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. పుస్తకాలమోత పెరిగిపోయింది. అందులో కూడా ఆదాయం చూసుకుంటున్న సంస్థలు లేకపోలేదు. మొత్తంమీద బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ఫీజుల భారం మోయలేనంతగా పెరిగిపోతున్నది. వాస్తవంగా ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే కానీ ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణ ప్రాంతాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యా సంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం ఆనాటి పాలకులకులేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్ కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు ప్రతిదాంట్లో వ్యాపార ధోరణితో కొన్నియాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం. పోనీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అదీలేదు. అసలు తనిఖీలే కరవైపోయాయి. సైన్స్‌ల్యాబ్, ఆటస్థలం, గ్రంథాలయం వంటి ప్రాథమిక వసతులుకూడా ఉన్నా లేకపోయినా పట్టించుకోవడం లేదు. ఇలాంటివి అన్ని ఒకఎత్తైతే అసలు ఏ అనుమతులులేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్యతక్కువేమీ కాదు. వాటిలో చదివే విద్యార్థుల భవిష్యతు అగమ్యగోచరంగా ఉంటుంది. మధ్యలో ఆ పాఠశాలలను మూసివేస్తే వారు ఇచ్చే బదలీ సర్టిఫికేట్ ఎందుకూ పనికిరాదు. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవి కాదు. బాహాటంగా పెద్దపెద్ద బోర్డులు పెట్టి ప్రకటనలు ఇచ్చుకుంటూ ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను ఒప్పించి, మెప్పించి తమపాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఇలా అక్రమంగా, గుర్తింపులేకుండా నడుస్తున్న పాఠశాలల్లో చేర్చవద్దని ఏదో నామమాత్రం పత్రికా ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరినట్లుగా అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ఇక ఉన్నతవిద్య పరిస్థితి కూడా ఇందుకుభిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్ రెండేళ్లకు ఎనిమిది నుంచి పదిలక్షలరూపాయలు వసూలు చేస్తున్నారు. ఇంజనీరింగ్ విద్య పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రధానంగా అమెరికాలో ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారింది. ఇప్పటికే భారత్‌లో లక్షలాదిమంది ఇంజనీర్లు ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఎన్నో కాలేజీలు విద్యార్థులు లేక మూతపడుతున్నాయి. మరోకపక్క కొత్తవి కూడా పుట్టుకొస్తున్నాయి. ఇక మెడికల్ విద్య అనేది అందని ద్రాక్షపండుగా తయారైంది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మెడికల్ సీటు కోటి రూపాయలకుపైగా ధరపలుకుతున్నది. ఇక మెడికల్‌లో పోస్టుగ్రాడ్యుయేషన్ కొన్ని సబ్జెక్టులకు నాలుగు నుంచి ఐదుకోట్ల రూపాయలకుపైగా ఎగబాకింది. ఈవిద్యావ్యాపారం గూర్చిపాల కులకు తెలియందేమీలేదు. అంతా బహిరంగమే. చదివిన వారిని చదువుకుంటున్నవారిని ఎవరిని అడిగినా కథలు కథలుగా చెప్తారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటిదారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా పటిష్టమైన చట్టాలను రూపొందించాలి. విద్యను వ్యాపారంగా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి.

పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమిసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నానీ పాల్కీవాలా

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### పెరుగుతున్న సాంకేతికత

ఏప్రిల్ 6 శ్రీరామనవమి శుభదినాన భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన రామేశ్వరంసముద్రం మీద నిర్మించిన పాంబన్ నిలువు లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన ఓ ఇంజినీరింగ్ మార్వెల్‌గా చెప్పవచ్చు. గుజరాత్‌లోని సోమనాథ్ దేవాలయంలోని శివలింగం గాలిలో తేలి ఉంటుందట. మన దేశంలో ఇటువంటి అపురూపమయిన శిల్పాలు, కళాఖండాలు పురాతన కాలం నుండి దేశం నలుమూలలా కానవస్తాయి. అధర్వణ వేదంలో పేర్కొన్న అస్త్రశస్త్రాలు ఈనాడు అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా లేవనేది నిర్వివాదాంశం. ఆనాడే మనసాంకేతిక నిపుణతను తేటతెల్లం చేసాయి. హైద్రాబాద్‌లోని చార్మినార్, కొవ్వూరు రాజమండ్రి రైల్వే స్టేషన్ల మధ్య గోదావరి నది మీద 1897 లో బ్రిటిష్ వారు నిర్మించిన హేవలాక్ బ్రిడ్జి కూడాఆనాటి సాంకేతికకు నైపుణ్యానికి చిహ్నాలు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పౌర సేవ ప్రతి పౌరుడి బాధ్యత

పౌర సేవ అనేది ఒక సమాజంలోని వ్యక్తులు పాటించాల్సిన నైతిక సామాజిక బాధ్యతల సమాహారం. ఇది వ్యక్తిగత స్థాయిలో మాత్రమేకాకుండా, సమాజం మొత్తం సుభిక్షంగా, శుభ్రంగా, శాంతియుతంగా ఉండేలా చేసే అత్యవసరమైన ప్రవర్తన. కానీ, దురదృష్టవశాత్తు, మన దేశంలో పౌరసేవ పెద్దగా ప్రోత్సహించబడలేదు. ఫలితంగా, వీధుల్లో చెత్తవేయడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, ప్రజాఆస్తులను ధ్వంసం చేయడం, ఇతరులను గౌరవించకుండా ప్రవర్తించడం వంటి సమస్యలు విస్తృతంగా కనిపిస్తాయి. మార్పుకు ప్రయత్నించాలి.

-సింగు.లక్ష్మీనారాయణ, కరీంనగర్

### ట్రాఫిక్‌కు అంతరాయం

గ్రామాలలో రోడ్లు ఇరుకుగా ఉంటున్నాయి. ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ ఇంటి యజమానులు రోడ్లపై నెలల కొద్ది ఉంచడం వలన స్కూటర్లు, ఆటోలు, జీపులు, కార్లు, ట్రాక్టర్లు రావడానికి పోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటున్నాయి. ఇంటి నిర్మాణం కోసం తెచ్చిన మెటీరియల్ రోడ్లపై ఉంచడం వలన ప్రయాణికులకు వాహనదారులకు గత సంవత్సర కాలం నుండి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి.

- రాపాక రవీందర్, జనగాం

### ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రపంచంలో ఊబకాయంతో బాధపడుతున్న వాళ్ల కోకొల్లలు. మనదేశంలో కూడా తక్కువేమికాదు. ఈ ఒబేసిటీకి ప్రధాన కారణం వ్యాయామలేమి. జంక్‌ఫుడ్ ఎక్కువ తీసుకోవడం అని నిపుణులు చెబుతుంటారు. మంచి ఆరోగ్యం పొందాలంటే చిరుతిళ్లు నిద్ర ముఖ్యంగా మానసిక ప్రశాంతత ఎంతో అవసరం. రోజుకు కనీసం పని నిమిషాలపాటు ధ్యానం చేయాలి. కష్టాలు కలకాలం ఉండవని గ్రహించాలి. నీరు ఎక్కువగా తాగాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగాఉండాలి. పొగతాగడం, మందు వగైరాలకువెంటనే స్వస్తిపలకాలి. భక్తి, భుక్తి మితంగా ఉండాలి. అప్పుడు వృత్తిలో కూడా ఎదగడానికి ఆస్కారం ఎంతో ఉంది.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### పెన్షన్ ఫండ్ చెల్లించాలి

కోల్ ఇండియా, సింగరేణి బొగ్గు గని అధికారులకు కార్మికులకు కోల్‌మైన్స్ ప్రావిడెంట్‌ఫండ్ ద్వారా దాదాపు ఐదులక్షల మందికి పింఛన్ చెల్లిస్తున్నారు. అధికారులు, కార్మికుల వద్ద బేసిక్ నుంచి ఏడు శాతం వసూలు చేసి యాజమాన్యాలు ఏడుశాతం కలిపి పెన్షన్‌ఫండ్‌కు జమచేస్తున్నారు. పదవి విరమణ తర్వాత వారి బేసిక్, మారేదు కరువు భత్యంపై ఇరవై శాతం పెన్షన్ చెల్లిస్తున్నారు. నవంబర్ 2024సంవత్సరంవరకు రూ.3389.53 కోట్లు పెన్షన్ ఫండ్‌కు వచ్చాయి. కానీ పెన్షన్ చెల్లింపులు 3705.76 కోట్లు చెల్లింపులు జరిగాయి. పెన్షన్ ఫండ్‌కు వచ్చిన మొత్తంకంటే 316.23కోట్లు తక్కువ జమ కావడంతో చెల్లింపులమధ్య ఆంతర్యం పెరుగుతుంది. 2021సంవత్సరం నుంచి కోల్ ఇండియా, సింగరేణి సంస్థలు టన్ను బొగ్గు ఉత్పత్తికి రూ.10 పెన్షన్ ఫండ్‌కు జమ చేస్తున్నారు.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### శ్రీలంక, భారత్ మధ్య సంబంధాలు

శ్రీలంక, భారత్‌మధ్య సంబంధాలు చరిత్రకమైనవి. సాంస్కృతికమైనవి. అది రామసేతు నుండి మొదలుపెట్టి శ్రీలంక తమిళుల వరకు ఉన్నవి. అయితే ఇక్కడ ప్రస్తావించాల్సింది శ్రీలంక తమిళుల గురించి వారు అక్కడ మైనారిటీలుగా బ్రతుకుతున్న వారే భారత్, శ్రీలంక మధ్య వారధులుగా ఉన్నారన్న విషయం మరిచిపోకూడదు. ఇకపోతే భారత్ శ్రీలంక మధ్య కచతీవు ద్వీపాలును ఒక స్నేహ బంధంగా మార్చి దాన్ని ఉభయ కుశలోపరిగా ఫిషింగ్‌హబ్‌గా ఎందుకు మార్చకూడదని ఆలోచించాలి.

- భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# యూనివర్సిటీల అభివృద్ధికి నిధుల కొరత

**ఒకవైపు అణువైన ఫీజులు అంటూనే మరోకవైపు నచ్చినరీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి. కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇదికూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్‌అంద జేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది.**



డాక్టర్ మోటె చిరంజీవి

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువత. అలాంటి యువత ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నత భావాలు కలిగినటువంటి వ్యక్తులుగా తీర్చిదిద్దేది విశ్వవిద్యాలయాలలోనే. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు అంటే భారతదేశంలోనలంద, తక్షశిల గుర్తుకొచ్చేవి. ప్రపంచంలోనే అంత పేరు ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు అవి. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయి. దానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. సరస్వతీ మాత కొలువై ఉండేటువంటి యూనివర్సిటీలలో చదువుకోవడానికి సరైన వసతులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. దానికి ప్రధానకారణం నిధుల కొరత. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరియైన నిధులను కేటాయించడం లేదనేది వాస్తవం. ప్రస్తుతం ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు విద్యార్థుల వారి భావజాలలకు, సంఘర్షణలకు, రాజకీయాలకు కేంద్ర బిందువులుగా మారాయి. ఎక్కడ చూసినా ఖాళీ తరగతి గదులు. అనేక సమస్యలతో సతమతమవుతున్నటువంటి వసతి గృహాలు. పరికరాలు లేని పరిశోధన కేంద్రాలు దర్శనమిస్తాయి. నిత్యం అనేక అల్లర్లతో అట్టుడుకుపోతున్నటువంటి విశ్వవిద్యాలయాలు కనిపిస్తాయి. రాష్ట్రంలోని దాదాపుగా అన్ని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్నాయి. బోధనలోను, పరిశోధనలోను ప్రత్యేకతను కలిగినటువంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పూర్వ వైభవాన్ని, ప్రతిష్టను రోజురోజుకు కోల్పోతున్నాయి. కేంద్రం ప్రకటించినటువంటి నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ 2024ర్యాంకింగ్‌లో మన రాష్ట్రంనుండి ఏ ఒక్క విశ్వవిద్యాలయానికి కూడా మంచిర్యాంకు లేదు. మొదటి 100 ర్యాంకులలో తమిళనాడుకు చెందినవి 15 ఉండగా, కర్ణాటక నుండి 11, ఆంధ్రప్రదేశ్ నుండి 5, కేరళ నుండి 4 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం చోటు దక్కించుకున్నప్పటికిని ర్యాంకుల విషయంలో గతంలో కంటే కూడా ర్యాంక్ పడిపోయింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 36వ ర్యాంకు ఉండగా ప్రస్తుతం 43కి పడిపోయింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 2024లో ప్రకటించిన ర్యాంకులలో మొదటి ర్యాంకులో ఉండగా, న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ రెండవ స్థానంలో ఉండగా, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 17వ స్థానంలో ఉంది. ర్యాంక్‌ల విషయంలో ఈ విధంగా ఉంటే విశ్వవిద్యాలయాల అభివృద్ధి విషయంలో అరకొర నిధులతో నాణ్యమైనటువంటి విద్యా పరిశోధనలు సాధ్యం కావనేటువంటి విషయం ప్రస్ఫుటమైంది. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో విశ్వవిద్యాలయాలకు మొండి చేయి చూపిస్తూ, వర్సిటీలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేటువంటి ఆరోపణలున్నాయి. ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీ మినహా, రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాలు కలిపి 2024-2025 బడ్జెట్లో కనీసం రూ.1000 కోట్లు కూడా కేటాయించకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు. వారు



కేటాయించినటువంటి బడ్జెట్ విశ్వవిద్యాలయాల్లోపనిచేసేటువంటి ప్రొఫెసర్లు, ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవడం లేదనేటువంటి విమర్శలు ఉన్నాయి. విశ్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు, హాస్టల్ భవనాలు సరిపోను లేకపోవడం, ఉన్నవాటికి పదేపదే రిపేర్లు రావడం, వాటికి రిపేరు చేయించేందుకు, అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో అభివృద్ధి ఆశించినంత జరగడం లేదు. నిధులు లేని కారణంగా కొత్త కోర్సులు, కొత్త ప్రయోగశాలలు, కొత్త పరిశోధనలు ఆగిపోయాయి. గతంలో బడ్జెట్‌ను గనుక చూస్తే 2017-2018లో రూ.420 కోట్లు, 2018-2019లో రూ.210 కోట్లు, 2019-2020లో రూ.480.52 కోట్లు కేటాయించగా, 2020-2021 బడ్జెట్‌ను పరిశీలిస్తే రూ.536.36 కోట్లు కేటాయించగా నిర్వాహణకు ఇచ్చింది మాత్రం రూ.533.36 కోట్లు. 2023-2024లో రూ.835.94 కోట్లు ప్రతిపాదించి, రూ.784.64 కోట్లు కేటాయించగా, ఈఏడాది రూ.500 కోట్లు కేటాయించినప్పటికీ ఇందులో ఉస్మానియా, మహిళా విశ్వవిద్యాలయాలకు రూ.100 కోట్ల చొప్పున కేటాయించగా మిగిలిన రూ.300 కోట్ల ప్రతిపాదించారు. నిర్వహణ పద్దుకింద రూ.956.34 కోట్లను ప్రతిపాదించారు. ఇందులో ఉస్మానియాకు రూ.492కోట్లు, కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ.134.94, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి రూ.17.95కోట్లు, తెలంగాణ విశ్వవిద్యాలయానికి రూ. 42.09 కోట్లు, తెలుగు విశ్వవిద్యాలయానికి రూ.43.37 కోట్లు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి రూ.30.77 కోట్లు, శాతవాహన విశ్వవిద్యాలయానికి రూ.14.31 కోట్లు, పాలమూరు విశ్వవిద్యాలయానికి రూ.11.74కోట్లు, జేఎన్టీయూకు రూ.52.69 కోట్లు, జేఎన్ఏ ఫైన్ ఆర్ట్స్‌కు రూ.28.75 కోట్లు కేటాయించారు. ప్రతి విశ్వవిద్యాలయం అభివృద్ధికి సుమారు రూ.300కోట్లనుంచి రూ.600 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు అరకొరగా మాత్రమే నిధులను కేటాయించడం వల్ల విశ్వవిద్యాలయాల ప్రతిష్ట మసకబారుతుంది. ఈ విధంగా అరకోర నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేయకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. తద్వారా ప్రతి సంవత్సరం జాతీయస్థాయిలో విశ్వవిద్యాలయాలకు ప్రకటించేటువంటి ర్యాంకుల్లో మన విశ్వవిద్యాలయాల ర్యాంకులు దిగజారిపోతున్నాయి. ఉదాహరణకు వందేళ్ల చరిత్ర కలిగి ఉన్నటువంటి ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపులో వెనుకబడింది. నిధుల కొరత ఒక సమస్య అయితే విశ్వవిద్యాలయాలలో వివిధ దశల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు సుమారు 5 వేలకు పైగానే ఉన్నాయి. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక కాంట్రాక్టు, పార్ట్ టైంఫ్యాకల్టీతో బోధనను కొనసాగిస్తున్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు లేవు. ప్రస్తుతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావడంతో అవికూడా తగ్గిపోయాయి. దీని ద్వారా కూడా విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి ఆదాయానికి గండిపడింది. ఒకవైపు అణువైన ఫీజులు అంటూనే మరోకవైపు నచ్చినరీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి. కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇదికూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్‌అంద జేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ఈ విధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు. అప్పుడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆదిశగా తగిన నిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు, ప్రైవేటు విశ్వవిద్యాలయాల పైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి. ●

# పెంపుడు జంతువుల సంరక్షణకు పెద్దపీట వేయాలి

ఎస్. కిష్టయ్య

ప్రతి ఏప్రిల్ 11న జరుపుకునే జాతీయ పెంపుడు జంతువుల దినోత్సవం మానవ సమాజానికి మూగ జీవుల పట్ల ఉన్న మానవతా విలువలను గుర్తు చేసే రోజు. పెంపుడు జంతువులు మన జీవితాల్లో కేవలం వినోదానికి పరిమితమైన ప్రాణులు కాదు. అవి మన జీవిత భాగస్వాములు. కానీ ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న సమాజంలో, ఇంకా అనేక జంతువులు నిర్లక్ష్యానికి, హింసకు గురవుతుండటం నిజంగా విచారకరం. ఈ దినోత్సవం 2006లో అమెరికాలోని జంతు హక్కుల ఉద్యమకారిణి కోలీన్ పైజ్ ద్వారా ప్రారంభించబడింది. ఇప్పుడది భారత దేశంలో కూడా చైతన్యాన్ని కలిగిస్తూ ఉంది. లక్ష్యం ఒక్కటే పెంపుడు జంతువుల పట్ల ప్రేమను వేడుక చేసుకోవడమే కాక, వాటి సంక్షేమాన్ని, హక్కులను గుర్తించి, సంరక్షణకు పెద్ద పీట వేయడం. పెంపుడు జంతువులు మనకు ఒత్తిడిని తగ్గించే సహచరులు, మనసుకు ఓదార్పు ఇచ్చే స్నేహితులు. అవి మాట్లాడలేవు గానీ మన హృదయానికి అత్యంత దగ్గరగా ఉంటాయి. ఇవి మనకు నిజమైన, స్వార్థ రహిత ప్రేమను అందిస్తాయి. అలాంటి జీవుల పట్ల మన ప్రేమను వ్యక్తపరచేందుకు, వాటికి మంచి జీవితాన్ని ఇవ్వాల్సిన బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ రోజు ఒక గొప్ప అవకాశంగా మారుతోంది. నగరాల్లో పెంపుడు జంతువుల పెంపకం ఒక ఫ్యాషన్‌గా మారుతోంది. కానీ పలు సందర్భాల్లో, బాధ్యతలేమి వల్ల, జంతువులను వీధుల్లో వదిలేయడం, గాలికొదిలేయడం వంటిఘటనలు పెరుగుతున్నాయి. వీధుల్లో తిరిగే అనేక మూగ జీవులు ఆకలితో, వ్యాధు



లతో బాధపడుతూ, ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇది మన సమాజానికి కంటిపాపగా నిలవాల్సిన సత్యం. పెంపుడు జంతువుల దినోత్సవం అంటే వాటికి ట్రీట్ ఇవ్వడం, ఫోటోలు తీసి షేర్‌చేయడం మాత్రమేకాదు. వాటి ఆరోగ్యం, భద్రత, మానసిక శాంతిని కాపాడడం కూడా మన బాధ్యత. ప్రతి యజమాని ఈ విషయాలను అర్థం చేసుకొని, జంతువుల పట్ల బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. పిల్లల్లో చిన్ననాటి నుంచే జంతువుల పట్ల దయాదాక్షిణ్యాలు కల్పించేందుకు పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. కుటుంబాల స్థాయిలో జంతు సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించాలి. ప్రభుత్వాలు ఈ దినాన్ని పురస్కరించుకొని అనాథ జంతువుల ఆశ్రయకేంద్రాలకు నిధులు, పశు వైద్యం కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలి. పెంపుడు జంతువుల కొనుగోలుకన్నా, ఆశ్రయ కేంద్రాల్లోఉన్న జంతువులను దత్తత తీసుకోవడంద్వారా ఒక జీవితం కాపాడవచ్చు. కాలానుగుణంగా జంతువులకు వైద్య పరీక్షలు, టీకాలు, చికిత్సలు అందించాలి. పెంపుడు జంతువుల బాధ్యతలపై వర్క్‌షాపులు, అవగాహన కార్యక్రమాలు జరపాలి. జంతు హింసకు పాల్పడిన వారికి శిక్షలు తప్పనిసరిగా ఉండాలి. జాతీయ పెంపుడు జంతువుల దినోత్సవం మన ప్రేమను వ్యక్తపరచే ఒకరోజు మాత్రమే కాదు. మన బాధ్యతలను గుర్తుచేసే పిలుపు కూడా. మూగ జీవుల పట్ల మన ప్రేమ నిజంగా పరిపూర్ణం కావాలంటే, దానికి బాధ్యత అనే పునాదిని కలిపిచూడాలి. ఒక మూగ జీవికి మనం చూపే శ్రద్ధ, ప్రేమ, సంరక్షణ - ఇవే నిజమైన మానవత్వానికి నిదర్శనం. ఈ దినోత్సవం ద్వారా ఒక్కొక్కరికీ మానవతా స్పర్శగల హృదయం కల గాలి. ప్రేమతో పాటు బాధ్యతను చాటే ఉదాత్త జీవన దృక్కోణం కలగాలి. ●

# ఇంకుడు గుంతలతో నీటి సమస్యలకు చెక్

కోట దామోదర్

నీరు లేకుండా ఏ జీవి కూడా బ్రతకజాలదు. మనం నీటిని పొదుపుగా ఉపయోగిస్తే, ప్రతి నీటి చుక్క మన భవిష్యత్తు తరాలను కాపాడుతుంది. మనం నీటిని వృథా చేస్తే, మన భవిష్యత్తు తరాలు అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. పెరిగిపోతున్న నీటి ఎద్దడికి నిదర్శనం గత సంవత్సరం బెంగళూరులో జరిగిన తీవ్ర నీటి కొరత పరిస్థితులు. జనాభాకు తగినట్టు నీటి సరఫరా కొన్నేళ్ల క్రితం వరకు ప్రధాన నగరాల్లో నీటి కొరత అంత తీవ్రంగా ఉండేది కాదు. కానీ ఇప్పుడు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అత్యధికంగా భూగర్భజలాల వినియోగం, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ కారణంగా యధేచ్ఛగా అటవీ నిర్మూలన వంటి అంశాలతో నీటి సమస్య మరింత తీవ్రమవుతోంది. పర్యావరణ అసమతుల్యత కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం, వర్షపు నీటిసంరక్షణ మెరుగైన సరస్సు నిర్వహణ లేకపోవడంవల్ల నీటి సమస్య గణనీయంగా పెరిగింది. నీటి సమస్యను అధిగమించాలంటే ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై సుజల దీప్తికి బాటలు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. బాల్యం నుంచే నీటి పొదుపు జీవన శైలిలో ఒక భాగంగా మార్చాల్సి ఉంది. బెంగళూరు నీటి సంక్షోభాన్ని గట్టెక్కించేందుకు 'రెయిన్ రీచ్' కార్యక్రమం ద్వారా పర్యావరణవేత్త చేపట్టిన చొరవ ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తుంది. చాలా నగరాలలో ఏటా కురిసే వర్షపాతంలో దాదాపు 90 శాతం వృధా అవుతుంది. నగరాలలో సరస్సులు కనుమరుగవడం, వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా రోడ్లనిర్మాణం చేపట్టడంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. నగరాలలో కురిసే వర్షపునీరు డ్రైనేజీ గుండా నేరుగా నదుల్లోకి చేరడం వల్ల భూగర్భజలాల పునరుద్ధరణకు అవకాశం లేదు. నీటిని సంరక్షించడానికి మన జీవన శైలిలో మార్పులు అవసరమని భావించి, పిల్లలలో సరైన అవగాహన కల్పిస్తే తద్వారా నీటిని ఆదాచేయడం చిన్నప్పటి నుండే అలవాటుగా మారుతుందని పర్యావరణ వేత్త పాఠశాల విద్యార్థులకు నీటి సంరక్షణ గురించి అవగాహన కల్పించడానికి 'రెయిన్ రీచ్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. బెంగళూరు నీటి సంక్షోభం ప్రతి ఒక్కరికి ఒక గుణపాఠం వంటిది. నీటి సమస్యను అధిగమించడానికి పొదుపు మంత్రాన్ని జపించాల్సిందేనని రెయిన్ రీచ్ కార్యక్రమం ద్వారా మున్సిపల్ పాఠశాలల్లో వర్షపు నీటిని సురక్షితమైన తాగునీటిగా మార్చడానికి వడపోత వ్యవస్థతోకూడిన వర్షపు నీటి సేకరణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇది కాకుండా, వర్షపాతాన్ని డేటాలాగ్‌ను ఎలా కొలవాలో పిల్లలకు శిక్షణ ఇవ్వడం, వర్షపు నీరు శుద్ధి చేసే ప్రక్రియను అర్థం చేసుకోవడానికి పిల్లలకు సహాయపడే 'రెయిన్ గేజ్' వాతావరణ స్టేషన్‌ను ఏర్పాటు చేసి తద్వారా పిల్లలకుపూర్తి



అవగాహన ఏర్పడేలా అనుభవం కలిగిన నిపుణులతో వారికి శిక్షణ ఇస్తారు. ప్రతి నెలా పిల్లలకు నీటి సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ, నీటి దుర్వినియోగంతో భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో అర్థమయ్యేలా, వ్యవస్థలను ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో నేర్పిస్తారు. ఈ కార్యక్రమం ఫలితంగా బెంగళూరులోని 40 పాఠశాలలు ఇప్పటివరకు 34 మిలియన్ లీటర్ల నీటిని ఆదా చేయడం గర్వించదగిన విషయమే. విద్యార్థుల ఈ కృషిని స్ఫూర్తిగా తీసుకుని దీనిని ప్రతి ఒక్కరూ అలవర్చుకుంటే నీటికి ఢోకా ఉండదు. రెయిన్ రీచ్ సిస్టమ్ మాత్రమే కాదు, మిలియన్ వెల్స్ ఫర్ అనే సంస్థ కూడా బెంగళూరులో నీటిసంక్షోభాన్ని పరిష్కరించే లక్ష్యంతో కీలకమైన చొరవను చేపట్టింది. బెంగళూరు నీటి సరఫరా మురుగు నీటి పారుదల బోర్డుకు మద్దతుగా ఉన్న ఈ ప్రాజెక్ట్, సాంప్రదాయ బావి మైనింగ్ పద్ధతులను ఉపయోగించి నగరం అంతటా పది లక్షల లోతు బావులు నిర్మించడానికి ప్రయత్నిస్తోంది. బావి నిర్మాణం పురాతన పద్ధతులను ఉపయోగించడం ద్వారా, భూగర్భజల వనరులను సమర్థవంతంగా ఉపయోగించడానికి ప్రయత్నిస్తుంది, 2025 నాటికి పూర్తి చేయడానికి షెడ్యూల్ చేయబడిన మిలియన్ వెల్స్ ఫర్ బెంగళూరు ప్రాజెక్ట్ బెంగళూరుకు నీటి భద్రతను నిర్ధారించే దిశగా ప్రయత్నిస్తోంది. బెంగళూరు మాదిరిగానే హైదరాబాద్ లో కూడా నీటిసంక్షోభం ఏర్పడే అవకాశం లేకపోలేదు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడానికి ఎన్నో కారణాలున్నప్పటికీ, అధిక నీటి వినియోగంతో పాటు వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకింపచేయడంలో నగరవాసులు విఫలం కావడం ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. అయితే వర్షం నీటిని భూమిలోకి ఇంకింపచేయడంలో నగరవాసుల అలసత్వం ఒక కారణమైతే, ఈ అంశంపై ప్రభుత్వం తగిన ఆసక్తిని చూపకపోవడం మరో కారణం. ప్రతిచోటా సిసి రోడ్ల నిర్మాణం కారణంగా నగరంలో ఏటా కురిసే వర్షంనీరు భూమిలోకి ఇంకే అవకాశం చాలాతక్కువ. వర్షం నీరు భూమిలోకి ఇంకాలంటే అందుకు ఇంకుడుగుంత ద్వారానే సాధ్యం అని గ్రహించి మొదటిసారిగా ఇంకుడు గుంతల ఆలోచన ద్వారా జలయజ్ఞానికి శ్రీకారం చుట్టి వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపచేసిన వ్యక్తి బాకారం వద్ద గల పద్మశాలి కాలనీ వాస్తవ్యులు రాజాపేట ఆంజనేయులు. తొలి ప్రయత్నంలోనే ఆంజనేయులు శ్రమ ఫలించి భూగర్భ జల మట్టం పెరగడంతో కాలనీలోని మిగతా వారు కూడా ఆయన సారథ్యంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని ఉపశమనం పొందారు. భూగర్భ జలాలు పెరగడానికి, నీటి ఎద్దడి నివారణకు ఇంకుడుగుంత తప్పనిసరని నిరూపించారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన మాజీ అధికారిణి శాంతా షీలా నాయర్ వ్యూహాత్మక ప్రణాళిక, విధాన రూపకల్పన నైపుణ్యం వల్ల చెన్నై తీవ్ర నీటిసంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు దోహదపడింది. నాయర్ సూచనమేరకు చెన్నైలోని ప్రజలందరూ ఇంటి అవసరాల కోసం ప్రత్యేక ట్యాంకులుపైపులను ఏర్పాటు చేసుకొని వర్షపు నీటి సంరక్షణకు పూర్తి మద్దతు ఇచ్చారు. ఈ చొరవ నీటి సంక్షోభాన్ని తగ్గించడంలో సహాయపడటమే కాకుండా నగరంలో స్థిరమైన నీటి నిర్వహణ పద్ధతులకు ఒక ఉదాహరణగా నిలిచింది. ●

# వక్ఫ్‌బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సోదరుల నిరసన

**పెనమలూరు ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** ఇటీవల ముస్లిం సోదరుల వక్ఫ్‌భూముల ఆస్తులపై ప్రభుత్వం చట్టం చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రం అంతటా పలు గ్రామాల్లో నిరసన జ్వాలలు ఎగిసాయి.ప్రభుత్వాలు ముస్లిం సోదరుల స్వేఛ్ఛాస్వాతంత్ర్యాలను కాలరాశాయని వెంటనే వక్ఫ్‌బిల్లును




ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. మండలంలో గురువారం పలు ముస్లిం సంఘాలు ఏకమై పాతచెక్‌పోస్టు మసీదు దగ్గర నుండి 12కిలోమీటర్లు మేర పాదయాత్ర చేసారు.వక్ఫ్ అల్లాహ్ పేరు మీద ఇచ్చిన సంపత్తి అని ఇది ఆ దైవ సంపత్తి అని కేవలం ముస్లింలు అల్లాహ్ సంపత్తికి సంరక్షకులు మాత్రమేనని సూచించారు.దేశసంపదను అనేక రకాలుగా కొల్లగొడుతున్నారు ఇప్పుడు వక్ఫ్‌పేరుతో ముస్లిం ఆస్తులు కొట్టగొట్టాలనే కుట్రపన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రేపు కలెక్టర్‌కి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.

# విజయవాడ వార్త



## 50శాతం వడ్డీ రాయితీకి గడువు పెంపు

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** ఇంటిపన్ను,ఖాళీ స్థలాల పన్ను చెల్లింపులపై 50 శాతం వడ్డీ మాఫీకి ప్రభుత్వం గడువు పెంచిందని ఈ నెల 30 వరకు 50 శాతం వడ్డీ మాఫీతో వాటిని చెల్లించేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ జి.సృజన పేర్కొన్నారు. ఈ రాయితీని పొందేందుకు ఈ నెల 30 చివరి తేదీ అని ఆమె తెలిపారు. ప్రజల సౌకర్యార్థం నగరపాలక సంస్థ పరిధిలోని 13 క్యాష్ కౌంటర్లు అన్ని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటాయని, గనర పరిధిలోని 286 సచివాలయాల్లోనూ,ప్రతి సచివాలయంలో పన్ను చెల్లింపులకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి పన్ను ఖాళీ స్థలాల పన్ను బకాయిలు ఉన్న వాళ్ళందరూ వడ్డీపై 50 శాతం రాయితీని పొందవచ్చని తెలిపారు. వడ్డీపై 50 శాతం రాయితీ మాత్రమే కాకుండా 2025-2026 సంవత్సరానికి ముందుగా పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ కూడ ఉందని, ప్రజలు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకొని సత్వరమే పన్ను చెల్లింపులు చేసి నగరాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.

## రోడ్లపై ఆవులను వదిలితే యజమానులకు రూ.10వేల జరిమానా

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** రోడ్లపై ఆవులను వదిలితే వాటి యజమానులకు రూ.10వేల జరిమానాను విధించనున్నట్లు ఇంఛార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. రోడ్లపై పశువులను వదిలిపెటల్టడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కల్గడం,ప్రమాదాలు సంభవించడం,ప్రజలకు అసౌకర్యం కల్గించే అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఈ చర్యల్లో భాగంగా ఆవులను రోడ్లపై వదిలిపెట్టకుండా నియంత్రించేందుకు అజిత్‌సింగ్‌నగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాటిల్ షెడ్‌లో గోవుల ఆరోగ్య సంరక్షణ కోసం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్ఎన్ రెడ్డి పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. ప్రజలందరూ రోడ్లపై పశువులను వదిలిపెట్టకుండా సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.



## కల్పవృక్షవాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన దేవదేవుడు

**పొన్నూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** శ్రీ చెన్నకేశవస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు గురువారం ఉదయం స్వామివారికి విశేష అర్చనలు, హోమాలు, అభిషేకాలు జరిగాయి. రాత్రికి ప్రత్యేకంగా 'సప్తఋషిపూజ' జరిపారు. బృగు, అత్రి, కశ్యప,



క్రతు,పులహ, పులహస్త్య, భరద్వాజులు అయిన సప్తఋషులను పూజించి వారిని స్వామివారికి జరగబోవు కళ్యాణోత్సవానికి ఆహ్వానించడం ఈ సప్తఋషి పూజలోని అంతరార్థం. తర్వాత స్వామివారిని శ్రీకృష్ణుని అలంకరణలో పొన్నవృక్ష వాహనం (కల్పవృక్ష వాహనం)పై ములుకుదురు ప్రధాన వీధుల్లో భక్తులకు దర్శనార్థం ఊరేగించారు. సమస్త కామితార్థములను తీర్చేది కల్పవృక్షం. భక్తుడు తన సర్వస్వము భగవంతుడేనని విశ్వసించి ఇహ,పరమైన మమకారములను వదిలేసి ఆ భగవంతుని శరణు వేడడం తద్వారా, ఆయన కృపా కటాక్ష వీక్షణములను పొందడం ఈ పొన్నవృక్ష వాహనం యొక్క విశిష్టత. లీలామానుష నిగ్రహుడైన కృష్ణుని అలంకరణలో చెన్నకేశవుడు భక్తులకు కనువిందు చేశాడు. ఈ కార్యక్రమంలో యాజ్ఞీకస్వామి నారాయణం కేశవమూర్తి, అర్చకులు నారాయణ రవికుమార్, అనీల్‌కుమార్ తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు నేతృత్వంలో సీనియర్ అసిస్టెంట్ నందూరి జయదేవ్ తదితరులు ఏర్పాట్లు చేశారు.

## ఎమ్మెల్యే కొలికపూడిని మర్యాదపూర్వకంగా కలిసిన వీరారెడ్డి దంపతులు


**తిరువూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును వారి కార్యాలయంలో గురువారం గంపలగూడెం మండలం పార్టీ అధ్యక్షులు రేగెల్ల వీరారెడ్డి, తిరువూరు ఎఎమ్‌సి చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన వీరారెడ్డి సతీమణి రేగెల్ల లక్ష్మీ అనిత మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. వారికి గొప్ప సేవా అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును వీరారెడ్డి దంపతులు సన్మానించారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వీరారెడ్డి దంపతులకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.



## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

### -ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

**పొన్నూరు, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిసి అందుకు సంబంధించిన వివరాలను అందించారు.పొన్నూరు నియోజకవర్గం గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా వెనుకబడిందని, మన ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేయాల్సి ఉందని సీఎంకు చెప్పారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, రోడ్లు, డ్రెయిన్లు, మౌళిక సదుపాయాలు, ఇతర సమస్యలకు సంబంధించి వినతిపత్రం అందజేశారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి నిధుల మంజూరు చేస్తామని, అవసరమైన అంశాలను తక్షణమే కార్యాచరణలోకి తీసుకువచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని సీఎం నరేంద్రకుమార్ హామి ఇచ్చారు. సానుకూలంగా స్పందించినందుకు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.



## చిరుమామిళ్ల గ్రామంలో మైనర్ బాలిక వివాహన్ని నిలిపివేయించిన ఎంపిడిఓ స్వరూపరాణి

**నాదెండ్ల,ఏప్రిల్10,ప్రభాతవార్త:** మండలంలోని చిరుమామిళ్ల గ్రామానికి చెందిన మైనర్‌బాలిక వివాహన్ని గురువారం మండల యంపిడిఓ స్వరూపరాణి నిలిపివేయించారు. వివాహం జరుగుతుందన్న సమాచారం తెలుసుకున్న యంపిడిఓ, అంగన్‌వాడీ అధికారులు ఆ గ్రామానికి వెళ్లి మైనర్‌బాలిక వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, మేజర్ అయినతరువాత మాత్రమే వివాహం జరిపించాలని వారి తల్లిదండ్రులకు ఆమె వివరించారు. ప్రస్తుతం ఆ బాలిక వయస్సు 16 సంవత్సరాల 11నెలలు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. కాగా 18 సంవత్సరాలు నిండిన తరువాత వివాహం జరపమని కుటుంబసభ్యులతో ఒప్పంద పత్రం వ్రాయించి ఆ పత్రాన్ని యంపిడిఓ, అంగన్‌వాడీ అధికారులు తీసుకొని వెళ్లారు.



## వైకాపా దౌర్జన్యాలు, దాడుల నిందితులను అరెస్టు చేయాలి : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గంలో గత వైకాపా హయాంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై చోటు చేసుకున్న దౌర్జన్యాలు, దాడులపై సమగ్ర పోలీసు విచారణ చేసి, నిందితులను అరెస్టు చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. తెదేపా కార్యకర్త తోట చంద్రయ్య హత్య కేసుపై సీఐడీ చేస్తున్న దర్యాప్తును వేగవంతం చేయసి, త్వరితగతిన నిందితులకు శిక్షపడేలా చేయాలని కోరారు. అలాగే పిన్నెల్లి సోదరులు గడచిన అయిదేళ్లలో అనేక సంఘ విద్రోహ చర్యలకు పాల్పడ్డారని, వారిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని విన్నవించారు. మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలు కుట్ర పూరితంగా డిసెంబరు 16న మాచర్లలో గొడవలకు దిగి, తెదేపా నాయకులు, కార్యకర్తలపై దాడులు చేశారని, అలాగే ఆస్తులను, వాహనా లను, తెలుగుదేశం పార్టీ కార్యల యాన్ని తగులబెట్టారని డీజీపీ దృష్టికి ఎమ్మెల్యే జూలకంటి తీసు కొచ్చారు. అలానే ఎన్నికల సమ యంలో రెంటాల, పాలువాయి గేటు, కండ్ల కుంట, కేపీగూడెం, కారంపూడి లలో పిన్నెల్లి సోదరుల కనుసన్నల్లో జరిగిన అల్లర్లపై సమగ్ర దర్యాప్తు చేసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు.



## వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలుచేసిన, వ్యక్తిగత దూషణలకు పాల్పడిన వ్యక్తి అరెస్టు

**గుంటూరు తూర్పు, ఏప్రిల్10,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఘటన జరిగిన 24 గంటల్లో అరెస్ట్ చేసిన మంగళగిరి రూరల్ పోలీసులు.చేబ్రోలు కిరణ్ కుమార్ టీడీపీ పార్టీకి చెందిన వ్యక్తిగా గుర్తింపు.ఇప్పటికే ఇతన్ని టీడీపీ పార్టీ నుండి సస్పెండ్ చేశారని సమాచారం...గతంలో మాజీ మంత్రి విడదల.రజినీ మీద చేసిన అనుచిత చానెల్ లో పెడుతుంటాండని, గత ప్రభుత్వ హయాంలో విశాఖపట్నంలో ఉన్న ఋషి కొండ ప్యాలెస్ మీద చేసిన వీడియో వలన ఒక్కసారిగా ఇతను ప్రాచుర్యం పొందినాడని తెలిసినది.అతను తరచుగా ఏదో ఒక ఛానెల్ వారికి ఇంటర్వ్యూలు ఇస్తూవుంటాడని తెలిసినది.ఇది ఇలా ఉండగా బుధవారం షుమారు ఉదయం 10:00 సమయంలో గుంటూర్ టౌన్ లోని కొరిటపాడులో



వ్యాఖ్యలపై పట్టాభిపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మెహన్ రెడ్డి సతీమణి భారతి గురించి అసభ్యకర వ్యాఖ్యలు చేసి, వ్యక్తిగత దూషణలకు పాల్పడిన చేబ్రోలు కిరణ్ కుమార్ ని మంగళగిరి రూరల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన వ్యక్తి అరెస్టుకు సంబంధించిన వివరాలను గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 2019 నుండి 2024 వరకు ఆంధ్ర ప్రదేశ్ కు వైసిపి పార్టీ వల్ల రాజదాని లేకుండా పోయిందని, అతను కొన్ని అసభ్య కరమైన వీడియోలు చేసి యూట్యూబ్ గల తన స్నేహితుని ఇంట్లో యూట్యూబ్ చానెల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతి గురించి అనుచితంగా, అసభ్యకరంగా మాట్లాడాలని తెలిపారు. ఈ విషయానికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామానికి చెందిన బంగు వెంకట కృష్ణ రెడ్డి, సంగేవు వెంకట శివరామ కృష్ణ, మంగళగిరి రూరల్ పోలీస్ వారికి ఇచ్చిన పిర్యాదు మేరకు అతనిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. ఈ సమావేశంలో గుంటూరు నార్త్ డిఎస్పి మురళీకృష్ణ , మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాస్ రావు , మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ ప్రశంసలు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** ఇస్రో యువికా యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రామ్-2025 కొరకు దేశవ్యాప్తంగా 3.50లక్షల మంది పోటీ పడగా కేవలం 350మంది ఎంపికైనట్లు,అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి 10మంది ఎంపిక కాగా వారిలో గుంటూరు జిల్లా,ముట్లూరు జిల్లా పరిషత్ పాఠశాల్లో 9వ తరగతి విద్యార్థి సందు పవన్‌దుర్గ,డాక్టర్ కె.కె.ఆర్.గౌతమ్ స్కూల్ విద్యార్థి వక్కపట్ల సోమశేఖర్ ఎంపిక కావడం



జిల్లాకు గర్వకారణమంటూ విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఇన్‌చార్జీ ఏ.భార్గవతేజ,జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక,ముట్లూరు జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జోస్‌మేరీ, సైన్స్ ఉపాధ్యాయుడు రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెల 18నుంచి 31వ తేది వరకు శ్రీహరికోట షార్ కేంద్రంలో జరిగే యువికా యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాంలో పాల్గొని జిల్లాకు మంచి పేరు ప్రఖ్యా తలు సాధించాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎంలో ఉచిత రక్తదాన శిబిరం

**మంగళగిరి, ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం ఉచిత రక్తదాన శిబిరం జరిగింది. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ వినాయకు శిబిరాన్ని ప్రారంభించారు. గుంటూరు సర్వజన ఆసుపత్రి నుంచి విచ్చేసిన వైద్యులతో పాటు యూనివర్సిటీ డాక్టర్లు రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై రక్తదానం చేశారు. మొత్తం 404 యూనిట్ల రక్తాన్ని దాతల నుంచి సేకరించినట్లు యూనివర్సిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ అఫైర్స్ ఇన్చార్జి డైరెక్టర్ వడ్డి రమేష్, రేవతి బాలక్రిష్ణన్, గుంటూరు. జీజీహెచ్ వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ వంశీలు పాల్గొన్నారు. సేకరించిన రక్తాన్ని రోగుల అవసరాల కోసం గుంటూరు జి జి హెచ్ కు పంపుతున్నామని డాక్టర్ అభినయ్ తెలిపారు.



## పాలడుగు గ్రామంలో పల్లెకు పోదాం ఛలో

### -(పల్లెకు పోదాం చలో)కు హాజరైన భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి

**గుంటూరు,ఏప్రిల్10,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లాలోని మేడి కొండూరు మండలం పాలడుగు గ్రామంలో "గావ్ చలో" అభియాన్ (పల్లెకు పోదాం చలో) బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి హాజరయ్యారు. ముందుగా పురంధరేశ్వరి మేడి కొండూరు మండల మాజీ అధ్యక్షులు ఆమతి వెంకటరమణ నివాసానికి వెళ్లి స్థానిక నాయకు లతో మాట్లాడారు. అనంతరం దేవాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం, ఎస్టీ కాలనిలోని దేవా లయ సందర్శన చేసి మహిళలతో సంభాషించి, రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరోగ్య కేంద్రాన్ని, గ్రామ సచివాలయంను పరిశీలించి, పోలింగ్ బూత్ కమిటీలతో సమావేశం నిర్వహించి రచ్చబండ కార్యక్రమంలో స్థానికులతో సమావేశమయ్యారు. పల్లెకు పోదాం చలో కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన దగ్గుబాటి పురందేశ్వరి 163,164,165 పోలింగ్ బూత్ కమిటీలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం లో పురందేశ్వరి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి పోలింగ్ బూతు కమిటీ సమావేశంలో పాల్గొని రాబోయే రోజుల్లో మనం ఏవిధమైన కార్యక్రమాలు చేయాలి, మన బూతులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మన బూతులో జరుగుతున్న సంక్షేమ పథకాల అమలు గురించి మనం నిరంతరం చర్చించుకుని అవి ఎంతవరకు ప్రజలకు చేరువవుతున్నాయో గుర్తించి మనం ప్రజలకి అందుబాటులో ఉండాలన్నారు. అలాగే బూత్ కమిటీ అధ్యక్షులతో నిరంతరం మాట్లాడుతూ ఉండటం వల్ల మన పోలింగ్ పరిధిలో ఎటువంటి సమాచారమైన మనం అలవోకుగా తెలుసుకునే అవకాశం ఉంటుంద న్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో ప్రధానమంత్రి మన్ కి బాత్ మనసులోని మాట ప్రతి నెల చివరి వారం దూరదర్శన్ లో వస్తుందని, దానిని బూత్ కమిటీ అధ్యక్షులు మన ఓటర్లతో వీక్షించాలన్నారు. ఆయుష్మాన్ భారత్ వెల్నెస్ సెంటర్ ఆరోగ్య భారతి కేంద్రంను పరిశీలించి, వెల్నెస్ సెంటర్లో పనిచేస్తున్న ఆశా వర్కర్ల తో మాట్లాడుతూ ప్రజలకు ఏవిధమైన వ్యాధులకు సంబంధించి మందులు పంపిణీ చేస్తున్నారు. అలాగే మీ డ్యూటీస్ ఏవిధంగా ఉన్నాయి, జీతాలు సరైన సమయానికి వస్తున్నాయా అనే విషయాలపై వారితో మాట్లాడటం జరిగింది. పల్లెకు పోదాం చలో కార్యక్రమంలో భాగంగా పాలడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ సమావేశంలో పురందేశ్వరి మాట్లాడుతు ప్రజా ప్రతినిధులు మాట్లాడుకోవడానికి పార్లమెంటు ను ఒక దేవా లయం లాగా కొలుస్తామని, అలాగే స్థానిక ప్రజలు కూడా అనేక అంశాలతో ప్రజలందరూ కూర్చొని మాట్లాడుకోవడానికి చక్కని వేదికే రచ్చబండ కార్యక్రమం అన్నారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో మనందరికీ అనేకమైన విషయాలు చర్చించుకునే అవకాశం ఉంటుందని, తద్వారా ఆ అవకాశాలను





ఏవిధంగా అయితే అందిపుచ్చుకునే మార్గాలను అన్వేషిస్తూ పని చేసుకుంటూ వెళ్లడమే ప్రధానమన్నారు. కేంద్ర ప్రభుత్వము రైతుల కోసం అనేకమైన పథకాలను రూపొందించిందని, వాటిని రైతులు ఎప్పటికప్పుడు తెలుసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాషా, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారా యణ, మాజీ మండల అధ్యక్షులు ఆమతి వెంకట రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వైవి సుబ్బారావు, జిల్లా ఇన్చార్జి రామకృష్ణారెడ్డి, బొడ్డు నరసింహారావు, పసుపులేటి సాయిరాం, మహా లక్ష్మయ్య, శివ పార్వతి, యద్దనపూడి సురేష్, గుడిపూడి బాలు, చల్లా వెంకట్రావు, పార్టీ వ్యవస్థాపక దినోత్సవ కన్వీనర్స్ పాలపాటి రవికుమార్, చరకా కుమార్ గౌడ్, యడ్లపాటి స్వరూపరాణి, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటి ప్రమాణస్వీకారం

**నరసరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ది కమిటి ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎంపీ శ్రీ కృష్ణదేవరాయులు హాజరయ్యారు. కమిటి ఛైర్మన్‌గా డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తో పాటు సభ్యులుగా డా.కె భారతి, మల్లిఖార్జునరావు, సుబ్బమ్మలు ప్రమాణం చేసారు. వైద్యశాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే, ఎంపీలు నూతన కమిటికి సూచించి అభినందించారు. కమిటి సభ్యులను ఘనంగా సత్కారించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 200 పడకాలతో నియోనేటాలజి, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, ఆర్థో విభాగాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు .వైద్యశాలను పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలగా అభివృద్ది చేస్తామన్నారు. వైద్యశాలకు 75పడకలతో కూడిన క్రిటికల్ కేర్ బ్లాక్ మంజూరు చేసారని ఇందుకు రూ.36కోట్లు మంజూరు చేసారని తెలిపారు. 100 పడకాలతో తల్లి బిడ్డల యూనిట్ ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. కమిటి ఛైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరారెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ కు కృతఘ్నతలు తెలిపారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటమే తమ లక్ష్యమని ఛైర్మన్ డాక్టర్ ఎల్ వెంకటేశ్వరెడ్డి తెలిపారు.



## అభివృద్ధికి రోల్ మోడల్‌గా గుంటూరు తూర్పు

### -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు, ఏప్రిల్10,ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. నియోజకవర్గంలోని సంగడిగుంట ప్రాంతంలోని లాంచెస్టర్ రోడ్డులోని కబాడీ గూడెం మూడో లైను, వినాయక నగర్ లో మెయిన్ రోడ్డు, బావాజీ నగర్ మూడో లైన్లలోని సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి రూ.3.20 కోట్లతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంగడిగుంట ప్రాంతానికి చెందిన కార్పొరేటర్ వైసీపీ అవినీతిని ప్రశ్నించారనే కక్షతో సంగడిగుంటను అభివృద్ధికి దూరం చేశారని మండిపడ్డారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఐదేళ్లుగా కనీస మోలిక వసతులు లేక ఎంత వేదనకు గురయ్యారో తనకు తెలుసునని చెప్పారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, వేగవంతంగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నల్లచెరువు వాకింగ్ ట్రాక్ పై గత ఐదేళ్లలో కనీసం తట్ట మట్టి కూడా వేయలేదని, తాము ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని చెప్పారు. చెరువులో నీరు తగ్గిన వెంటనే వాకింగ్ ట్రాక్ అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. కూటమి నేతలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారని, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పేదలకు మంచి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేయర్ సజీల, బ్రహ్మాసాని శ్రీనివాసరావు, నాగరాజు, అఫ్రోజ్, వంగర ఏడుకొండలు, గోపి, శ్రీను,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సిఎం కుమారుడు శంకర్ త్వరగా కోలుకోవాలి : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** రాష్ట్ర డిప్యూటీ సిఎం కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు గురువారం అకాంక్షించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సింగపూర్ పాఠశాలలో చదువుకుంటున్నశంకర్ అగ్ని ప్రమాదంలో చిక్కి గాయాలు పాలుకావటం దురదృష్టకరమన్నారు. ఈ వార్త డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్‌ను ప్రేమించే ప్రతివ్యక్తికి బాధ కల్గించిందన్నారు. మెగాస్టార్ కుటుంబసభ్యులు ఎల్లప్పుడు సుఖ,సంతోషాలతో ఉండాలని వ్యక్తిగతంగా, ఎమ్మెల్యేగా తాను కోరుకుంటానని తెలిపారు. దైవానుగ్రహం, ప్రజల ఆశీస్సులతో మార్క్ శంకర్ క్షేమంగా త్వరలో ఇంటికి వస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికేసింగపూర్ ప్రభుత్వంతో మాట్లాడి శంకర్‌తో పాటు గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించే కార్యక్రమం చేసిందన్నారు. అభిమానులు ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు.



## ఎన్ఈసి కళాశాలకు చెందిన 29మందికి ఎన్‌సిసి సర్టిఫికేట్

**నరసరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 29మంది విద్యార్థులకు ఎన్‌సిసి సి-సర్టిఫికేట్‌లు లభించాయి. వివరాలను కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు గురువారం తెలిపారు. 2025-26విద్యా సంవత్సరానికి ఒంగోలులో పరీక్షలు నిర్వహించారని తెలిపారు. గుంటూరు ఎన్‌సిసి గ్రూప్ ఆధ్వర్యంలో సర్టిఫికేట్ పరీక్షలకు మొత్తం తమ కళాశాల నుండి 29మంది విద్యార్థులు హాజరుకావటం జరిగిందన్నారు. నూటికి నూరుశాతం ఫలితాలను తమ విద్యార్థులు సాధించారని, వారికి సి-సర్టిఫికేట్లు లభించాయని తెలిపారు. వారిలో 19మందికి ఏ-గ్రేడ్, 10మందికి బి-గ్రేడ్ సాధించారని తెలిపారు. ఈ ఘనత సాధించేందుకు కృషి చేసిన ఎన్‌సిసి అధికారి రాజేష్‌బాబును ఛైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావుతో పాటు వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి మిట్టపల్లి రమేష్‌లు అభినందించారు.



## మైక్రోఫైనాన్స్, ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు చట్ట నిబంధనలు పాటించాలి : డిఎస్పీ శ్రీనివాసరావు

**రేపల్లె(నిజాంపట్నం), ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** మైక్రో ఫైనాన్స్, ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు చట్ట నిబంధనలను తప్పక పాటించాలని రేపల్లె డిఎస్‌పి ఎ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఆయా సంస్థల ప్రతినిధులు, మేనేజర్‌ల, రికవరి ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో అనేక ఫైనాన్స్ కంపెనీల ఏజెంట్లపై ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. రికవరీ ఏజెంట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. కస్టమర్లతో ఇష్టారీతిన వ్యవహరించరాదని ఆయన హెచ్చరించారు. ఎలా రికవరీ చేయాలో ప్రొసీజర్స్ ఉన్నాయన్నారు. కస్టమర్లను వేధింపులకు గురిచేయరాదన్నారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినవారిపై చట్టపర చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సిఐ మల్లికార్జునరావు పాల్గొన్నారు.



## డా.అంజిరెడ్డి హాస్పిటల్స్‌లో పేగు నుండి 26సెం.మీ వేప పుల్ల తొలగింపు

**నరసరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్‌లో గురువారం ప్రమాదవశాత్తు యువకుని పేగులో ఉండి పోయిన 26సెంటీమీటర్ల వేప పుల్లను వైద్యులు తొలిగించారు. వివరాలను హాస్పటల్‌లో ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి విలేకరులకు తెలిపారు. గుళ్ళపల్లి గ్రామానికి చెందిన 28 సంవత్సరాల కె గురవయ్యకు గత రెండు రోజులుగా ఆహారం మింగుడు పడటం లేదు. కుటుంబ సభ్యులు అంజిరెడ్డి హాస్పిటల్స్‌కు వైద్యచికిత్స కొరకు చేర్పించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి అడ్వాన్స్ ఎండోస్కోపి సహాయంతో పేగులో ఇరుక్కు పోయిన 26సెంటీ మీటర్ల వేప పుల్లను తొలిగించారు. పేగుకు ఎంత మాత్రం డ్యామేజ్ జరగకుండా వేప పుల్లను తొలిగించారు. అదే విధంగా పేగులో పుండు పడినటువంటి భాగాన్ని బ్లీడింగ్ ఆపడం కోసం క్లూ ఇంజక్షన్ ఇచ్చి పుల్లను తీసారు. శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, ప్రాణాలు కాపాడిన వైద్య బృందానికి, ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డికి గురవయ్య కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




## కెఎల్‌యు లో ఘనంగా ప్రారంభమైన తెలుగు భాష అంతర్జాతీయ సదస్సు

**-మాతృభాషే సంస్కృతీ పరిరక్షణకు మూలాధారం**

**-అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్**

**తాడేపల్లి,ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** ఏ ప్రాంత సంస్కృతి పరిరక్షించబడాలన్నా ఆ ప్రాంత భాష ముందుగా రక్షింపబడాలని, మాతృభాషలు, మృతభాషలు కాకుండా చూసుకోవలసిన బాద్యత ప్రతిపౌరునిపై ఉందని మాజీ శాసనసభాపతి, తెలుగు భాషా సంఘం మాజీ అధ్యక్షులు,అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం కె.ఎల్.వర్సిటీలోని బి.ఏ(ఐఏఎస్) విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ప్రక్రియలు, వాదాలు-సమాలోచన అనే అంశంపై ప్రారంభమైన రెండురోజుల అంతర్జాతీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు.సరళీకృత ఆర్థిక సంస్కరణల లాగానే మాతృభాష కూడా సరళీకృత పదాలతో అందరికీ అర్థమయ్యే పదాలతో,భావజాలంతో కూడిన కవిత్వం వస్తే భాష పదికాలాల పాటు బ్రతుకుతుందన్నారు.విశిష్ట అతిధిగా హాజరైన రాష్ట్ర రహదారుల భద్రతా విభాగం డిజి సిహెచ్ విజయరావు ఐపిఎస్ మాట్లాడుతూ మాతృభాషలో సివిల్ సర్వీసెస్ రాసి లక్ష్యాన్ని సాధించడం సులువౌతుందన్నారు .యూనివర్సిటీ ప్రమేయంలేని 11 సంవత్సరాల యుపిఎస్సీ పాఠ ప్రణాళికలు-సమాధానాల విశ్లేషణతో కూడిన గ్రంధాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించి ఉచితంగా విద్యార్థులకు అందజేశారు. మరో ముఖ్యఅతిధి ఆదాయపన్ను విభాగం అసిస్టెంట్ కమీషనర్ డి.రాంబాబు మాట్లాడుతూ తాను తెలుగు ప్రధాన ఆప్షనల్‌గా తీసుకుని పోటీ పరీక్షల్లోఈ స్థాయికి చేరానన్నారు.తెలుగు ప్రధాన అంశంగా తీసుకొని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులెవరికైనా ఉచితంగా మార్గ నిర్దేశం చేయడానికి సిద్దంగా ఉన్నానన్నారు. కీలకోపన్యాసకులు ప్రసంగ ప్రజ్ఞానిధి ఆంధ్ర లయోలా విశ్రాంత వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్యంలో సుమారు 408పైగా ప్రక్రియలు, 208పైగా వివిధ వాదాలు ఉన్నాయన్నారు.వివిధ రకాల వాదాలు భాషా పరిరక్షణకు,జ్ఞానాభివృద్ధికి ఎలా దోహదం చేస్తాయో చిల్లర భవానీదేవి,హైమావతి,ఆచార్య కొలకలూరి ఇనాక్ మొదలైన వారి రచనలు ఉదాహరిస్తూ ప్రసంగించారు.ప్రముఖ రచయిత్రి వైనాల వాణిశ్రీ మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవిత్వం వివిధ ఉద్యమాలు ముందుకు తీసుకెళ్లడంలో ఎంతగానో దోహదపడిందన్నారు. ప్రజాకవి శ్రీశ్రీ,తిలక్,శ్రీరంగం నారాయణబాబు, శేషేంద్రశర్మ, వెంకటచలం వంటి అనేకమంది ఆధునిక తెలుగు కవులు తమ కవిత్వంతో ప్రజల్లో చైతన్యాన్ని,ఉత్సాహాన్ని కలిగించారన్నారు .మొదటిరోజుసదస్సులో ఆంధ్రా,తెలంగాణా ప్రాంతాలకు చెందిన ప్రత్యక్షంగా 30మంది, ఆన్‌లైన్‌లో 30మంది ఆచార్యులు,పరిశోధనా విద్యార్థులు వివిధ ప్రక్రియలు,వాదాలపై తమ పరిశోధనా పత్రాలు సమర్పించారు.బిఏ (ఐఎఎస్) విభాగాధిపతి డాక్టర్ బి.శివనాగయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించి సదస్సు లక్ష్యాలను,వేదవ్యాప్తిని వివరించిన సహాయ ఆచార్యులు డాక్టర్ అద్దంకి ప్రజాపతి వందన సమర్పణ చేశారు.కార్యక్రమంలో వర్సిటీ వివి డాక్టర్ జి.పార్థసారధివర్మ,ఆచార్య డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ కె.రాజశేఖరరావు,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,బిఏ(ఐఎఎస్) విభాగాధిపతి డాక్టర్ బి.శివనాగయ్య, ఉప విభాగాధిపతి డాక్టర్ అనిల్‌కుమార్,డాక్టర్ అద్దంకి ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.




## ఆస్తి పన్ను పై 50శాతం వడ్డీ రాయితీ : కమిషనర్

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** పురపాలక సంఘం పరిధిలో ఆస్తి పన్ను పై వడ్డీ రాయితీని 50శాతం ఇస్తున్నట్లు కమీషనర్ ఎం జస్వంత్ రావు గురువారం తెలిపారు. పట్టణంలోని ఆస్తి, ఖాళీ స్థల పన్నుల బకాయిలు ఈ నెల ఆఖరు లోపు ఏక మొత్తంగా చెల్లించాల్సి ఉందన్నారు. అటువంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ రాయితీ 50శాతం ఇస్తుందన్నారు. పన్ను బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. గత మార్చి నెలలో రాయితీని కల్పించిందని గుర్తు చేసారు. తిరిగి ఏప్రిల్ నెలలో ఈ అవకాశం కల్పించాలని ఇందుకుసంబంధించి ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందన్నారు. పన్నులు చెల్లింపుకు ప్రత్యేక కౌంటర్లను కార్యాలయంలో ఏర్పాటు చేసామన్నారు.



## తెదేపా సీనియర్ నాయకుడు నాతాని సీతారామయ్యకు నివాళులు అర్పించిన ఎంపి లావు, ఎమ్మెల్యే చదలవాడ

**నాదెండ్ల,ఏప్రిల్10,ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామ మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్‌నాయకుడు నాతాని సీతారామయ్య బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవిందబాబు సీతారామయ్య భౌతికకాయాన్ని సందర్శించిన పూలమాలవేసి నివాళులు అర్పించారు. చదలవాడతో పాటు గ్రామ నాయకులు వజ్జా సింగయ్య,యం జయప్రసాద్, నాతాని రాఘవయ్య, జరుగుల శ్రీనివాసరావు, గుత్తా అంకమ్మచౌదరిలు పాల్గొని నివాళులు అర్పించారు. కాగా గురువారం నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు కనపర్రు గ్రామానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా టిడిపి సీనియర్‌నాయకులు మానం వెంకటేశ్వర్లు, నెల్లూరి సదాశివరావు, ఎస్ఎస్ సుభాని, గంగా శ్రీనివాసరావు, యం జగన్నాధరెడ్డి, జ్ఞాన్‌రెడ్డి, గొట్టిపాటి రామారావు, బండారుపల్లి సత్యనారాయణ, గుర్రం నాగపూర్ణచంద్రరావు, కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, లాం కోటేశ్వరరావులు సందర్శించి సీతారామయ్యకు నివాళులు అర్పించారు.





## చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేత

**చిలకలూరిపేట,ఏప్రిల్10,ప్రభాతవార్త:** చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటు చేయించాలని కోరుతూ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయకార్యదర్శి షేక్ సుభాని ఆయన ఛాంబర్‌లో కలసి వినతిపత్రం అందచేశారు. రైల్వేలైన్ కోసం చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలు ఏన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని, చిలకలూరిపేట ప్రాంత ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని ముఖ్యమంత్రిని అభ్యర్ధించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ స్దానికతకు చెంది తెలంగాణాలో ఉద్యోగం చేస్తున్న హోంగార్డ్స్‌ను కూడా మన రాష్ట్రానికి తీసుకురావాలని వినతిపత్రంలో సుభాని కోరార



## నేడు ఎస్ఆర్ఎంలో 9వ రీసెర్చ్ డే ఉత్తమ పరిశోధకులకు ఆవార్డుల ప్రదానం

**-ముఖ్య అతిథిగా బెర్హాంపూర్ ఐసర్ డైరెక్టర్ ప్రొఫెసర్ అశోక్ కుమార్ గంగులి**

**మంగళగిరి, ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** అమరావతి ఎస్ఆర్ఎం యూని వర్సిటీలో శుక్రవారం 9వ రీసెర్చ్ డే జరుగనుంది. ప్రొఫెసర్లు, విద్యార్థులు పరిశోధనా రంగంలో రాణించేందుకు అనువైన సహకారాన్ని అందించడం, ఉత్తమ పరిశోధకులను ప్రోత్సహించడం రీసెర్చ్ డే ప్రధాన ఉద్దేశం. ప్రతి ఆరు మాసాలకు ఒకసారి రీసెర్చ్ డే కార్యక్రమాన్ని యూనివర్సిటీ యాజమాన్యం నిర్వహిస్తోంది. శుక్రవారం జరిగే రీసెర్చ్ డే కార్యక్రమానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (బెర్హాంపూర్) డైరెక్టర్ ప్రొఫెసర్ అశోక్ కుమార్ గంగూలి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా వివిధ పరిశోధనాంశాలపై చర్చాకార్యక్రమం జరుగుతుంది. ఉత్తమ పరిశోధనా పత్రాలను సమర్పించిన విద్యార్థులు, పీహెచ్ స్కాలర్లకు మెడల్స్, సర్టిఫికెట్లను ప్రధానం చేయనున్నారు. ఇదే సందర్భాన్ని పురస్కరించుకుని పరిశోధనా రంగంలో రాణించే ఐదుగురు ప్రొఫెసర్లకు ఉత్తమ పరిశోధనా పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. ఈ పురస్కారాల కింద ఒక్కొక్కరికీ రూ.50 వేల నగదు పారితోషికాలను ప్రదానం చేయనున్నారు. ఉత్తమ ప్రయోగాత్మక పరిశోధన, ఉత్తమ థియోరాటికల్, ఉత్తమ పారిశ్రామిక రంగ పరిశోధన, బెస్ట్ సోషల్ ఇంపాక్ట్ రీసెర్చ్ అవార్డులతో పాటు ఉత్తమ యువ పరిశోధక పురస్కారాలను అందజేయనున్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్లతో పాటు డీన్ రీసెర్చ్ డాక్టర్ రంజిత్ రాపా తదితరులు రీసెర్చ్ డే లో పాల్గొంటున్నారు.



## ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న ట్రంప్ విన్యాసాలు

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** ప్రపంచ దేశాలను దోచుకొని యుద్ధాలు చేసి బతుకుతున్న అమెరికా అధికటారీఫ్‌లు విధించడం విడ్డూరమని ట్రంప్‌చేస్తున్న విన్యాసాలు ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్నాయని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గొన్న మేధావులు,విశ్లేషకులు నిరసించారు.సంస్థకార్యాలయంలో ట్రంప్ టారిఫ్‌లపై ప్రతిఒక్కరూ నిరసన తెలియజేయాలంటూ సభ జరిగింది.సభలో విద్యావేత్త,విశ్లేషకులు చంద్రయ్య మాట్లాడుతూ "మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్" పేరుతో ట్రంప్ విదిస్తున్న టారిఫ్‌లు అనుసరిస్తున్న విపరీత పోకడలు ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలన్నింటిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు.ఒక్క అమెరికాలోని 5రాష్ట్రాల్లోని 1400ప్రదేశాల్లో 150కిపైగా గ్రూపుల ఆధ్వర్యంలో సాధారణ ప్రజానీకం ట్రంప్ నిర్ణయాలను నిరసిస్తూ రోడ్లపైకి వచ్చారన్నారు. కార్యక్రమంలో విశ్లేషకులు వి.వి.రావ్,రాడికల్ హ్యూమనిస్టు చంద్రశేఖర్,వాణిజ్య వేత్త గుప్తా,న్యాయవాది అవధానుల హరి తదితరులు ప్రసంగించారు.

## శారదా మునిసిపల్ పాఠశాలలో నిర్మాణం నిలిచిపోయిన అదనపు గదులను పరిశీలించిన పల్నాడు డిఈఓ చంద్రకళ

చిలకలూరిపేట,ఏప్రిల్10,ప్రభాతవార్త: పట్టణంలోని 18వ వార్డులో ఉన్న శారదా మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను గురువారం పల్నాడు డిఈఓ చంద్రకళ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్మాణం నిలిచిపోయిన అదనపు గదులను డిఈఓ చంద్రకళ పరిశీలించారు. శారదా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చిలకలూరిపేట పట్టణం, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పాల్గొనటానికి వచ్చిన డిఈఓ చంద్రకళ, మీమీ పాఠశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రశ్నించారు. పట్టణంలోని శారదా మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నార్నె విజయశ్రీ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారని వారికి ప్రస్తుతం ఉన్న తరగతి గదులు సరిపోవడంలేదని, దానిని దృష్టిలో ఉంచుకొని అదనపు గదులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కానీ ఆ గదుల నిర్మాణం మధ్యలో ఆగిపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని డిఈఓ దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమావేశం అనంతరం డిఈఓ చంద్రకళ, చిలకలూరిపేట మండల విద్యాశాఖాధికారి ఎ శ్రీనివాసరావు, విద్యాశాఖకు సంబందించిన అధికారులతో కలసి శారదా మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను డిఈఓ సందర్శించి నిర్మాణం నిలిచిపోయిన అదనపు గదులను పరిశీలించారు. దీనిపై సంబందిత అధికారులతో మాట్లాడి నిర్మాణం పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని డిఈఓ చంద్రకళ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి తెలిపారు.



## పవన్ కుమారుడు మార్క్ త్వరగా కోలుకోవాలని కోరుతూ సర్వమత ప్రార్ధనలు

**చిలకలూరిపేట,ఏప్రిల్10,ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ గురువారం చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్‌ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. తొలుత పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ఆకుపూజ నిర్వహించి, అనంతరం 108 కొబ్బరికాయలను జనసేన నాయకులు కొట్టారు. పట్టణంలోని మదర్‌థెరిస్సా కాలనీలోని జెసిఎఫ్ చర్చినందు క్రైస్తవ ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం విశ్వనాధ్ సెంటర్ ప్రాంతంలో ఉన్న మసీదునందు దువా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీయువనాయకుడు మండలనేని చరణ్‌తేజ, కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, జనసేన నాయకులు మునీర్‌హసన్, షేక్ సుభాని, పఠాన్ ఖాదర్‌భాష, లీలాకిషోర్, కె శివశంకర్, పి హనుమంతురావు, రామారావు, ముత్తవరపు ప్రసాద్, శేషు, అనిల్, ముద్దాయోబు, గాలి రాజా, సాంబశివరావు, జనసేన వీరమహిళలు అమరేశ్వరి, హసీనా, లక్ష్మీప్రసన్న, సరళ, శ్రావణీ, పరమేశ్వరి, తెలుగుయువత పట్టణ అధ్యక్షుడు బొబ్బిళ్ల ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా కోన శశికళ

**పొన్నూరు, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ ఆదేశాల మేరకు బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా పట్టణానికి చెందిన కోన శశికళను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్‌కె మనోహర్ ఉత్తర్వులు జారీచేశారు. బ్రాహ్మణ మహాసభలో చురుకైన నాయకురాలుగా పనిచేస్తున్న శశికళను రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్నారు. రాష్ట్రస్థాయిలో శశికళ సేవలను వినియోగించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. శశికళ నియామకం పట్ల బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు గణపవరపు రామశాస్త్రి, రాష్ట్ర కోశాధికారి పులిపాక సత్యసాయి వరప్రసాద్, దేశిరాజు బాలగంగాధర్‌తిలక్, ఎఆర్‌కెఎస్టీ సాయి, సీనియర్ విశ్రాంత తెలుగుపండిట్ ఎం.కృష్ణకిషోర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శశికళ మాట్లాడుతూ తనకు కేటాయించిన పనిని అంత:కరణ శుద్ధితో నిర్వహిస్తానని, బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అభివృద్ధికి, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్‌శర్మకు, ఇతర సభ్యులకు శశికళ కృతజ్ఞతలు తెలిపారు.



## భారత రాజకీయాల్లో మార్పు తెచ్చిన ఘనత భాజపాదే

**-భాజపారాష్ట్ర నాయకుడు సిహెచ్ విజయభాస్కరరెడ్డి**

**పొన్నూరు, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** భారతదేశాన్ని అన్ని రంగాల్లో తలెత్తుకునేలా రాజకీయాల్లో మార్పులు తెచ్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలోని భారతీయ జనతాపార్టీకే దక్కుతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు సిహెచ్ విజయభాస్కరరెడ్డి అన్నారు. స్థానిక జెఎంఆర్ కన్వెన్షన్‌లో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు వారి స్వార్థప్రయోజనాల కోసమే పనిచేశారని, బిజెపి మాత్రం దేశాభివృద్ధిని, దేశ సంక్షేమాన్ని కాంక్షిస్తూ పనిచేస్తోందన్నారు. ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వాన్ని దేశ ప్రజలంతా స్వాగతిస్తున్నారన్నారు. గత పాలకులు దేశాన్ని బ్రిటీష్‌వారు వదిలిపెట్టి వెళ్ళినా ఇంకా వారిచే రూపొందించిన చట్టాలను, ఇతర కార్యక్రమాలను కొనసాగిస్తున్నారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక అనేక చట్టాలలో మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. మారుతున్న కాలానుగుణంగా, మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని దేశాభివృద్ధికి బిజెపి విశేషంగా, శక్తివంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. ఈదర శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడిపై ఉందన్నారు. దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే బిజెపి కేంద్రంలోనే కాదు, అన్ని రాష్ట్రాలలో కూడా బిజెపి పాలన రావాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. బిజెపి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో మాత్రం వెనుకపడ్డామన్నారు. ఇకనైనా నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేసి బిజెపి చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. మరో రాష్ట్ర నాయకుడు తాడువాయి రామకృష్ణ మాట్లాడుతూ పదకొండేళ్ళ భారత ప్రధాని నరేంద్రమోడి ప్రయాణం వికసిత్ భారత్ దిశగా సాగిందన్నారు. భారతదేశం ప్రపంచ దేశాలన్నింటిలోకి ఉత్తమమైన దేశమన్నారు. పరాయి పాలకుల వల్లే మన దేశం చాలా వెనుకబడిందన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశాన్ని పాలించిన నాయకులు దేశాభివృద్ధిపై సరైన దృష్టి పెట్టలేకపోయారన్నారు. రాజకీయాలలో మార్పు వచ్చిందంటే అది ఒక్క బిజెపి వల్లేనన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. తొలుత భారతమాత చిత్రపటానికి, పార్టీ సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవాడ చలపతిరావు, గోవాడ వెంకటకృష్ణారావు, పరాశరం రంగవల్లి, కలపాల శ్రీనివాసరావు, కలపాల విజయలక్ష్మి, సోమేశ్వరరావు, గురుబాలు, వెంకట్రావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## సవరణ బిల్లును తక్షణమే వెనక్కు తీసుకోవాలి : అంజుమన్ కమిటి అధ్యక్షుడు మగ్బుల్‌బేగ్

**పొన్నూరు, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే వెనక్కు తీసుకోవాలని అంజుమన్ కమిటి అధ్యక్షుడు మగ్బుల్‌బేగ్ డిమాండ్ చేశారు. బిల్లుకు నిరసనగా ఈ నెల 11వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ముస్లీం సంఘాలు చేస్తున్న భారీ నిరసన ర్యాలీకి పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ సంఘాభావం తెలిపాలని కోరారు. మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొందుగల చైతన్యను మగ్బుల్‌బేగ్ కలిసి మద్దతు కోరారు. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే భారీ ర్యాలీకి మద్దతు తెలపాలని, ర్యాలీలో పాల్గొనాలని, తమ వాణిని వినిపించాలని కోరారు. అందుకు స్పందించిన పొందుగల చైతన్య తప్పని సరిగా మద్దతు తెలుపుతామని, కలిసి ఉమ్మడిగా నల్లచట్టాలపై పోరాడుదామని చైతన్య భరోసా ఇచ్చారు.



## ఉత్తమ గ్రామ సర్వేయర్‌గా సోయబ్ ఖాన్

**పొన్నూరు, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న సోయబ్‌ఖాన్ ఉత్తమ గ్రామ సర్వేయర్‌గా ప్రశంసలు అందుకున్నారు. నేషనల్ సర్వే డే వేడుకల్లో భాగంగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకొన్నారు. గ్రామ సర్వేయర్‌గా ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తుండడంతో ఈ ప్రశంసా పత్రం అందుకునేందుకు దోహదపడిందని పలువురు చెప్పారు. ఉత్తమ సర్వేయర్‌గా ప్రశంసలు అందుకున్న సోయబ్‌ఖాన్‌ను మండల తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ రామారావు, పలువురు కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు, సహ సర్వేయర్లు అభినందనలు తెలిపారు.



## 23న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం : ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు

**పొన్నూరు, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుమ్మా చంద్రశేఖరరావు తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల అధ్యక్షతన జరిగే సమావేశానికి అధికారులందరూ ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు. సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందన్నారు.

## యన్‌టిసి సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**నిజాంపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో పనిచేస్తూ మూడేళ్ల అనుభవం కలిగిన అభ్యర్థులు ఐటిఐతో సమాన అర్హత కలిగిన నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ పొందటానికి ఈనెల 12వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని నిజాంపట్నం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ యన్ సుధాకరబాబు తెలిపారు. 21 సంవత్సరాలు పూర్తయిన అర్హులైన అభ్యర్థులు జిల్లాలోని ఏదైనా ప్రభుత్వ ఐటిఐలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## డిఎస్సీ రిక్రూట్‌మెంట్ 2025పరీక్షలకు ఆన్లైన్‌ద్వారా ఉచిత శిక్షణ

**నిజాంపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** డిఎస్‌సి రిక్రూట్‌మెంట్ 2025 పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులకు ఉచితంగా ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వనున్నారని ఎంపిడిఓ నాగలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ బిసి, ఎస్‌సి, ఎస్టీ, ఈబిసిల కు చెంది డిఎస్‌సి రిక్రూట్ మెంట్‌కు హాజరయ్యే విద్యార్థులు తమ దరఖాస్తులను వెనుకబడిన తరగతుల సంక్షేమము, సాధికారిత కార్యాలయం బాపట్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. టిటిసి మార్కుల జాబితా ఆధారంగా ఎంపిక జరుగుతుం దన్నారు. అర్హులైన అభ్యర్థులు బయోడెటాతోపాటు పదవ తరగతి, టిటిసి మార్కుల జాబితా, కులధృవీకరణ పత్రం, బ్యాంక్ పాస్ పుస్తకం, 2 పాస్‌పోర్టు సైజు ఫొటోలు, జతచేయాలన్నారు. పూర్తి వివరాలకు 9963633578, 6309335544లను సంప్రదించాలన్నారు.



## మాజీ సిఎం వైఎస్ జగన్‌ను విమర్శించే అర్హత ఎంపికి లేదు : వైకాపా నాయకులు

**నరసరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని విమర్శించే అర్హత, స్థాయి ఎంపీ కృష్ణదేవరాయులుకు లేదని పల్నాడు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి అన్నారు. స్దానిక పార్టీ కార్యాలయంలో గురువారం వారు మాట్లాడారు.ఐదు సంవత్సరాల ఎంపీ పదవిని ఇచ్చిన పార్టీని విమర్శించటం దారుణం అన్నారు. వైఎస్ జగన్ దయతో గెలిచి ఆయనపై అవాకులు, చవాకులు మాట్లాడటం నీతి కాదన్నారు. వైఎస్సార్‌సిపి ఎంపీగా ఉండి టిడిపి వారికి అన్నీ పనులు చేసి పెట్టి కుట్రలు చేసిన మీ వ్యక్తిత్వం గురించి ప్రజలకు బాగా తెలిసిందన్నారు. పల్నాడు జిల్లాలో ఎన్నో సమస్యలు ఉన్న, మిర్చి రైతులకు గిట్టుబాటు ధరలు లేక పోయిన ఒక్క మాట సైతం ఎంపీ మాట్లాడక పోవటం ఏమిటన్నారు. కనీసం ఎంపీ విలువలతో కూడిన రాజకీయాలు, మాటలు మాట్లాడితే బాగుంటుందని జిల్లారైతు విభాగం అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి అన్నారు.



## శవ రాజకీయాలు మానుకో జగన్: యాగంటి

మాచర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి జగన్ శవరాజకీయాలు ఇకనైనా మానుకోవాలని తెదేపా సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. గురువారం ఆయన



తన కార్యాలయంలో మాట్లాడుతూ జగన్ ఒక సామాన్య ఎమ్మెల్యే మాత్రమేనని, ఆయినా కానీ కూటమి ప్రభుత్వం జెట్ కేటగిరి భద్రత కేటాయించిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో వ్యక్తిగత కారణాల వల్ల కుటుంబ కలహాల వల్ల జరిగిన హత్యను, రాజకీయ రంగు పులిమి రాజకీయ లబ్ది కోసం అక్కడికి వెళ్లి రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడుతున్న పోలీసులను దూషించడం హేయమన్నారు. రాప్తాడులో వైకాపా కార్యకర్తలు పోలీసులపై దాడి చేసి నానా రభస చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్గించారన్నారు. పోలీసులు తప్పు చేశారని వారిని బట్టలూడదీసి కొడతానని అనడంపై యాగంటి తీవ్రంగా ఖండించారు. నైతిక విలువలు మరిచి మాట్లాడటం, బెదిరించడం సరైన పద్ధతి కాదని జగన్‌కు హితవు పలికారు. 2024 ఎన్నికల్లో ఉద్యోగులు, ప్రజలు కలిసి వైకాపా బట్టలూడదీసి మరీ కొట్టి 11 సీట్లకే పరిమితం చేసినా ఇంకా బుద్ధి రాలేదన్నారు. ఇప్పటికైనా జగన్ తన పద్ధతి మార్చుకుని రాజకీయం రాజకీయంలా చేస్తే మంచిదని సూచించారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని గత ఐదేళ్లలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన వారిపై తప్పుడు కేసులు పెట్టించి ప్రతిపక్ష నాయకుల్ని వేధించిన ఘనత జగన్‌దని ప్రశ్నించారు. పోలీసు ఇష్టం లేకుండా బలవంతంగా వారితో చట్ట వ్యతిరేకంగా ప్రతిపక్ష నాయకుల మీద దాడులు చేయించి, తప్పుడు కేసులు పెట్టించింది జగనేనన్నారు. ఇప్పటికైనా జగన్ బుద్ధి మార్చుకొని ప్రజా సమస్యల కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాచర్ల పట్టణ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకమ్మతల్లి-పోతురాజు స్వామి ఆలయ శిఖర కలశ ప్రతిష్ఠ

రొంపిచర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రొంపిచర్లలో అంకమ్మ తల్లి -పోతురాజు స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంతో నెల 10,11,12 తేదీలలో నిర్వహిను న్నట్లు ఆలయ కమిటి సభ్యులు గురువారం తెలిపారు. ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించే దుకు ఏర్పాట్లు చేసామని పేర్కొన్నారు. రొంపిచర్ల గ్రామంతో పాటు మండలంలోని అన్నీ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చాలని కమిటి సభ్యులు విజ్ఞప్తి చేసారు.

## ప్రతి మహిళ శక్తి యాప్‌ను సద్వినియోగించుకోవాలి

బాపట్ల,ఏప్రిల్10,ప్రభాతవార్త: ప్రతి మహిళ శక్తి యాప్‌ను సద్వినియోగించుకోవాలని మహిళల భద్రతకు శక్తి యాప్ రూపొందించబడిందని మహిళా



పిఎస్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు అన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని డాక్టర్. ఎన్.టి.ఆర్ ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలలోని విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. శక్తి యాప్ ఆవశ్యకత, వినియోగం గురించి వివరించారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ శక్తి యాప్ మహిళల భద్రత కొరకు రూపొందించబడిందన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆపదలో చిక్కుకున్న విద్యార్థినిలు యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే దగ్గరలోని పోలీసులకు నిమిషాల వ్యవధిలో ఆ ప్రదేశానికి చేరుకొని రక్షణ కల్పిస్తారన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ అను ఆప్షన్ ఎంచుకుంటే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడంలో సహాయపడుతుందన్నారు. యాప్ లో మహిళలకు అవసరమైన సమాచారం పొందు పరచబడి ఉందన్నారు. సఖి ఒన్ స్టాప్ సెంటర్, అత్యవసర ఫోన్ నెంబర్లు, దగ్గరలోని పోలీస్ స్టేషన్, కార్యాలయాల వివరాలు వారి ఫోన్ నెంబర్ ఉన్నాయన్నారు. సఖి ఒన్ స్టాప్ సెంటర్ అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. మహిళల పిర్యాదులు స్వీకరించడానికి జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో ఉమెన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి మహిళా శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శక్తి బృందం ఎస్ఐ పి.జనార్ధన్ రావు, ఉమెన్ ఏ.ఎస్.ఐ ఎల్.లక్ష్మీరాజ్యం, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మాచర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలో రింగురోడ్డు దగ్గర గురువారం ఉదయం 6 గంటలకు పొలం పనికి వెళ్తున్న షేక్ ఖాదర్‌బీ (55) రోడ్డు దాటే క్రమంలో వేగంగా వచ్చిన టాటా మ్యాక్సీ ఢీకొనగా, ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మాచర్ల పట్టణ ఎస్సై సంధ్యారాణి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## మాచర్ల తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అధికారులు

మాచర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని పరిశీలించేందుకు వారు వచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మాచర్ల తిరునాళ్ల ఏర్పాట్లను సంబంధిత అధి కారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 17న నిర్వహించనున్న రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రథాన్ని పరిశీలించారు. వేలాదిగా వచ్చే భక్తులకు వేసవిదృష్ట్యా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ కంచి అధికారి మురళీకృష్ణ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావులు గురువారం దర్శించారు. నేటి గభ్రునాయక్, మండల రెవెన్యూ అధికారి నుంచి జరగనున్న లక్ష్మీ చెన్నకేశవ స్వామి కిరణ్‌కుమార్, మండల అధికారులు, తదితరులు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లను పాల్గొన్నారు.

## దాహం తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు

రెంటచింతల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ఎండల తీవ్రత అధకంగా ఉందని, బస్సు ప్రయాణికులతోపాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహం తీర్చేందుకు చల్లటి తాగునీటిని అందించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ సరోజినీదేవి గురువారం చలివేంద్రం ప్రారంభించి మాట్లాడారు. చల్లని నీటిని అందుబాటులో ఉంచి ఇక్కడికి వచ్చే వారికి అందించాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. అలాగే



రెంటచింతల బస్టాండ్ సెంటర్లో ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మండల విద్యాశాఖ అధికారి శివనాగేశ్వరరావు, బ్యాంకు మేనేజరు ఆంజనేయులు నాయక్ గురువారం ప్రారంభించారు. సామాజిక బాధ్యతగా చలివేంద్రం ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో తెదేపా నేతలు సుమంత్‌రెడ్డి, బోడపాటి రామకృష్ణ, సిద్ధయ్య, ఇన్నారెడ్డి, ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నేతలు లేళ్ల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, బేబీరాణి, అబ్దుల్ ఖుద్దుస్, వెంకటేష్, జిల్లా నేతలు ఫకీర్ అహ్మద్, ఆదా మహబూబ్, అమల బాబు, సిలార్, భీముడు నాయక్, మంగ్ల నాయక్, చంద్రశేఖర్, అహ్మద్ జానీ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రుణగ్రహీతలను ఇబ్బందులకు గురిచేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు


బాపట్ల,ఏప్రిల్10,ప్రభాతవార్త: బాపట్ల పట్టణ పరిసర ప్రాంతాలలోని ప్రైవేట్ బ్యాంక్ ల మేనేజర్ లు, మైక్రో ఫైనాన్స్, ఫైనాన్స్ వ్యాపారాల నిర్వాహుకులు, ఫైనాన్స్ రికవరీ ఏజెంట్‌లు, ఫైనాన్స్ వసూళ్ల పేరుతో లోన్స్ తీసుకున్న వాళ్ళను వేదింపులకు గురి చేకూడదని బాపట్ల పట్టణ సిఐ రాంబాబు అన్నారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఫైనాన్స్ వ్యాపార నిర్వాహు కులతో బాపట్ల పట్టణ, రూరల్, రూరల్ సర్కిల్ సిఐ లు రాంబాబు, శ్రీనివాసరావు, హరి కృష్ణలు గురువారం స్థానిక డిఎస్పీ కార్యాలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రుణగ్రహీతలు తీసుకున్న లోన్స్ సకాలంలో చెల్లించక



పోతే నిబంధనల మేరకు వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పలు ఫైనాన్స్ కంపెనీ ఏజెంట్లు పై పలు ఆరోపణలు వస్తున్నందున, ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగులు తప్పకుండా చట్ట బద్ధముగా కంపెనీ నిబంధనలను పాటించాలన్నారు. రుణగ్రహీతలను ఎలాంటి వేదింపులకు గురి చేయరాదన్నారు. కంపెనీ ద్వారా లీగల్ గా నోటీసుల అందజేసి కోర్టు జారీచేసే ఆదేశాల మేరకు నడుచుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధముగా ప్రవర్తించి రుణగ్రహీతలను ఇబ్బందులకు గురిచేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రారంభమైన ఏఎన్యూ మహోత్సవం 2025

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 10,ప్రభాతవార్త : ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఏఎన్యూ మహోత్సవం 2025 కార్యక్రమం ప్రారంభమైంది.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఉన్న పరిస్థితులు సవాళ్ళు సాంకేతికతలో అభివృద్ధి,మనకున్న అవకాశాల గురించి వివరించారు.ప్రతి విద్యార్థి కాలానుగుణంగా



మార్పుచెందుతూ అవకాశాలను సృష్టించుకుంటూ అందిపుచ్చుకుంటూ పరిశ్రమలకు కావాల్సిన సాంకేతికతను అభివృద్ధి చేస్తు పారిశ్రామిక ప్రగతికి జాతీయ అభివృద్ధికి దేశాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.కార్యక్రమానికి ముఖ్య పాటర్ న్గా ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ సాంకేతిక విద్యార్థులందరూ సాంకేతికను అందిపుచ్చుకొని వివిధ దేశాల్లో జరుగుతున్న మార్పులను గమనిస్తూ వాటికి అనుగుణంగా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య రత్న షీలామణి,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య,అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.గోపికృష్ణ,డాక్టర్ బి.చంద్రమౌళి ఈ మహోత్సవ విశిష్టతను సాంకేతిక విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమం ఎలా ఉపయోగపడుతుందో వివరించారు.కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో అకడమిక్ విభాగాల్లో ఉత్తమశ్రేణి సాధించిన విద్యార్థులకు ప్రధమ,ద్వితీయ బహుమతులు,సర్టిఫికేట్లు బహుకరించారు. కార్యక్రమంలో డాక్టర్ యు.సతీష్,డాక్టర్ కె,చైతన్య,డాక్టర్ పూర్ణచంద్రశేఖర్,డాక్టర్ వై,సునీత,డాక్టర్ యు.ఉమామహేశ్వరి,డాక్టర్ తిరుమలరావు,డాక్టర్ టివిఎస్ వరలక్ష్మి,డాక్టర్ వి.బాలాజీ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండి తౌసిఫ్ అహ్మద్,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘాలలో కంప్యూటీకరణతో రైతులకు మేలు : పల్నాడుజిల్లా జాయింట్ కలెక్టర్

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో కంప్యూటీకరణతో రైతులకు మంచి జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే గురువారం తెలిపారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భం గా సహకార బ్యాంకుల్లో కంప్యూటీకరణ అనే అంశం పై సిఈఓ, బ్యాంక్ మేనేజర్లు, సూపర్‌వైజర్లు, ఆడిటర్లకు జిల్లా స్థాయి సెమినార్ నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ రైతుల ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచేందుకు



సహకార సంఘాల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. కంప్యూటరీకరణ అనేది ఖర్చు కాదన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఎం వెంకటరమణ మాట్లాడుతూ డిజిటల ఇండియాను గ్రామీణ ప్రాంతాలకు అందించాలని పేర్కొన్నారు.

## మునిసిపల్ పాఠశాలకు కస్టమ్స్,జిఎస్టీ కమీషనర్ నరసింహారెడ్డి వితరణ

గుంటూరు విద్య,ఏప్రిల్ 10,ప్రభాతవార్త : సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా సమాజంపై సానుకూల ప్రభావం చూపించడానికి కస్టమ్స్, జీఎస్టీ శాఖ నిరంతరం కృషిచేస్తుందని ఆ శాఖ కొరకు.విద్యతోపాటు మౌలిక సౌకర్యాల్లో కూడా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడానికి సామాజిక బాధ్యతగా భావించినా న్నారు.స్వచ్ఛ భారత్ అభియాన్ నిధుల ద్వారా కస్టమ్స్,జీఎస్టీ కమీషనరేట్లు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవడానికి తమ శాఖ ప్రధమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు.అనంతరం పాఠశాల్లో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.పాఠశాల్లోని



కమిషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఉదయం స్థానిక గుజ్జనగుండ్లలోని మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశలకు కష్టమ్స్,జిఎస్టీ కమీషనర్ నరసింహారెడ్డి సందర్శించి,పాఠశాలాభివృద్ధికి సహకారం అందించారు.పాఠశాల భవనానికి పెయింటింగ్ కు అయ్యే ఖర్చును నగదు రూపంలో అంద జేశారు.పాఠశాలకు ఐరన్ బీరువా,ఇరవై కుర్చీలను బహుకరించారు.ఈ సందర్భంగా కమీషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు అన్ని సౌకర్యాలను కల్పించడంలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని సౌకర్యాలు పరిశీలించి భవిష్యత్‌లో అండగా నిలుస్తామ న్నారు. పాఠశాలాభివృద్ధికి సహకారం అందించిన కమీషనర్ నరసింహారెడ్డి ని పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.తొలుత కమీషనర్ విద్యార్థులతో వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానోపాధ్యాయులు బి.నరసింహారావు కమీషనర్‌కు ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.నరసింహారావు, అధ్యాపకులు ఎం.భాస్కర రావు,కె.సుధారాణి,జీఎస్టీ అధి కారులు చీదేళ్ళ ఈశ్వరరావు, వరకుమార్, సాదిక్ ఆలీ,పూర్ణసాయి,కాకర్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఫీవర్ హాస్పటల్లో మెషిన్లు ప్రారంభించిన జేసి భార్గవ తేజ

గుంటూరు ,ఏప్రిల్ 10,ప్రభాతవార్త : నగర శివారు ప్రాంతంలోని ఫీవర్ హాస్పటల్ డాక్టర్ రఘు సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో దాతలు పొలిశెట్టి హరిప్రసాదరావు అందజేసిన ఆటో ఎనలైజర్ మెషిన్,ఐటిసి జనరల్ మేనేజర్ పవన్‌కుమార్ ఇచ్చిన ఎనస్తీషియా మెషిన్‌ను డాక్టర్ రావెల పద్మావతి






ఇచ్చిన వాటర్ కూలర్,సిమెంట్ బల్లలు,ప్రభుత్వం నుంచి వచ్చిన క్రయోబ్రోంకోస్కోపి మెషిన్లను జిల్లా ఇన్‌చార్జ్ కలక్టర్ ఏ.భార్గవ తేజ ప్రారంభోత్సవం చేసి దాతలను సన్మానించారు.కార్యక్రమంలో జెసి తోపాటు ఏపిహెచ్ఐఎండిసి డీఈ ని హస్పటల్‌లో కొన్ని మరమ్మత్తులు మరియు ఉచిత భోజనశాల పైన షెడ్డు నిర్మాణానికి అంచనా వేయాల్సిందిగా ఆదేశించారు.కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్,ఐటిసి సీనియర్ మేనేజర్ గౌరీనాయుడు,జి.రఘు,తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ జిల్లాస్థాయి సమావేశం

గుంటూరు,ఏప్రిల్ 10,ప్రభాతవార్త : జిల్లాను మాదకద్రవ్యాల వినియోగ రహితంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖాధికారులు సమన్వయంతో అవగాహన,ఎన్‌ఫోర్స్‌మెంట్ కమ్యూనిటీ విజిలెన్స్ కార్యక్రమాలు చేపట్ట ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ తేజ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని డిఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్,తెనాలి సబ్ కలెక్టర్ సంజానా సింహాతో కలసి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటి జిల్లాస్థాయి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ జిల్లాలో నిషేదిత మాదకద్రవ్యాల వినియోగం,అమ్మకాలపై కేసులు నమోదు అవుతున్నాయని ముఖ్యంగా యువత,విద్యార్థులు వీటిని వినియోగిస్తున్నారన్నారు. పాఠశాలలోను





,కళాశాలలోనూ ఉన్నత విద్యాసంస్థల్లోను విద్యార్థులు ఆకర్షణలకు గురై మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా నిరంతరం అవగాహన పర్యవేక్షణ కోసం పోలీసు శాఖ నిర్ధేశించిన మార్గదర్శకాల ప్రకారం ఈగిల్ క్లబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు.గ్రామాల్లోను పోలీసు, పంచాయితీ,గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులతోనూ ఈగల్ క్లబ్‌లను ఏర్పాటుచేసి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల నిషేధిత మాదకద్రవ్యాలను అమ్మకాలు చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి విచారించినప్పుడు ఉన్నత విద్యాసంస్థలోని విద్యార్థులకు అమ్మటానికే వీటిని తీసుకొచ్చినట్లు తెలిసిందన్నారు.ముఖ్యంగా యూనివర్సిటల్లో విద్య నభ్యసిస్తున్న ఇతర ప్రాంతాల విద్యార్థులు కళాశాల హాస్టల్స్‌లో కాకుండా స్వంతంగా ఇళ్ళు అద్దెకు తీసుకుని ఉంటున్న వారి వివరాలను అందిస్తే పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు.నిషేధిక మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలపై పోలీసు శాక రూపొందించిన ఈగల్ ప్రచార పోస్టర్లను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్,జిల్లా ఎస్పీ,తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి ఆవిష్కరించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి,అడిషనల్ ఎస్పీ జివి రమణమూర్తి,ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు అరుణకుమారి,డిఆర్డీఏ పిడి విజయలక్ష్మీ, తెనాలి ఆర్డీవో శ్రీహరి,వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు,స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

బాపట్ల,ఏప్రిల్10,ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం అని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.గురువారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో బాపట్ల మండలంలో అర్హులైన 8 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది నుండి వచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల మండలం కొండబొట్లవారి పాలెం గ్రామానికి చెందిన తోటకూర నాగమణి రూ. 2,00,000లు.చెరువు జమ్ముల పాలెం గ్రామానికి చెందిన మెట్ల



శివనాగేశ్వరమ్మ 94,913లు,కొండపట్లవారిపాలెం గ్రామానికి చెందిన పల్లా సామ్రాజ్యంకి రూ. 81,084లు,పిన్నిబోయినవారి పాలెం గ్రామానికి చెందిన మద్దిబోయిన పెద్ద వెంకటేశ్వర్లు రూ.81,000లు,పిన్నిబోయినవారి పాలెం గ్రామానికి చెందిన నక్కల వెంకట్రావుకి రూ.61,913లు,కొండబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన నూతక్కి వీరయ్యకి రూ.47,726లు, పిన్ని బోయిన వారి పాలెం గ్రామానికి చెందిన ఇందేటి గోపి కుమార్ యాదవ్‌కి రూ.38,614లు, పిన్నిబోయిన వారి పాలెం గ్రామానికి చెందిన దబ్బకోటి సామ్రాజ్యంకి రూ.31,784ల చెక్కులను ఆయన అందజేశారు.

## నిరాశ్రయులకు చేయూత

కర్లపాలెం,ఏప్రిల్10,ప్రభాతవార్త: ప్రతినెల పదిమందికి చేయూతనిద్దాం చైతన్య పరుద్దాం లో భాగంగా కరుణ జీవన్ మినిస్ట్రీస్



నల్లమోతువారిపాలెంలో చేయూత కార్యక్రమాన్ని నిర్వహించింది. అందులో భాగంగా మొదటిగా ఆదివారము జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన రాచూరి సాంబయ్య కు బియ్యం, రెండు జతల బట్టలు, వంట సామాగ్రి, నిత్యవసర సరుకులను అందించటమైనది. తదుపరి అక్కడ ఉన్న గిరిజన వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేయడం అయినది. ఈ సందర్భంగా కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులుపోలీసు రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని బొంత సామ్యూల్ త్యాగరాజ్ వారి సహకారంతో నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా సింగపూర్ లో ఉంటున్న త్యాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు బి విజయకుమార్, కరుణ జీవన్ మినిస్ట్రీస్ సభ్యులు తుమ్మ కొండలు, వడ్లమూడి సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ప్రముఖుడు పోలిశెట్టి సురేష్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట,ఏప్రిల్10,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన వస్త్రవ్యాపారి పోలిశెట్టి సురేష్ బుధవారం ఆకస్మికంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి



రాజశేఖర్ గురువారం వారి నివాసానికి వెళ్లి సురేష్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు కొత్త కోటేశ్వరరావు, కొప్పురావూరి కుమార్, నాయకులు గట్టా రమేష్, కొప్పురావూరి నాగేశ్వరరావు, కెవిఎస్ కృష్ణుడు, గట్టా జయకృష్ణ, గట్టా హేమకుమార్, కొలిశెట్టి శ్రీనివాసరావు, రావికింది సాంబశివరావు, మాజేటి శ్రీనివాసరావుతో పాటు సయ్యద్ అబ్దుల్లా, పంగులూరి వెంగళరాయుడు, ఆరాధ్యుల రామకృష్ణ, పేర్ల శరత్‌చంద్, కిషోర్, నిడమానూరి హనుమంతరావులు పాల్గొని సురేష్‌కు నివాళులు అర్పించారు.

## చెత్త సేకరణలో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి : స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఈడి

నాదెండ్ల,ఏప్రిల్10,ప్రభాతవార్త: చెత్త సేకరణ లో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ తెలుసుకున్నారు. ఘనవ్యర్థాల నిర్వహన కేంద్రంలో చేపట్టాల్సిన పలు విషయాలపై తన అభిప్రాయాన్ని ఈడి యంపిడిఓ, ఈఓపిఆర్‌డిల





ఈడి బి అర్జున్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో పలు ప్రాంతాలలో ఆయన పర్యటించారు. స్థానికంగా ఉన్న ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో చెత్తసేకరిస్తున్న విధానాన్ని హరిత రాయబారులను అడిగి తోటి చర్చించారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర లక్ష్యాలపై అక్కడ నిర్వహించిన సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ స్వరూపరాణి, ఈఓ పిఆర్‌డి నిర్మలకుమారి, గ్రామ సర్పంచ్ యం నాగలక్ష్మీ, పంచాయితీ అధికారులు మక్కెన సుబ్బారావు, మారుతీబాబు, జాన్ కెనడీ, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగుల సమస్యల ఎజెండాగా పనిచేస్తాం

గుంటూరు విద్య,ఏప్రిల్ 10,ప్రభాతవార్త : స్థానిక జిన్నాటవర్ సెంటర్‌లోని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన గుంటూరు డివిజన్-1 అధ్యక్షులుగా ఎస్ఎస్ఎస్ ప్రసాద్ కార్యదర్శిగా ఆరీఫ్ ఎన్నికైన కార్యవర్గ సభ్యులు,గుంటూరు డివిజన్-2 ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా సోమశేఖర్,కార్యదర్శిగా ఎన్‌కె కిరణ్మయి మరియు కార్యవర్గ సభ్యులు అందరిచేత రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్య నారాయణ,ప్రధాన కార్యదర్శి జిఎం రమేష్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.కొత్తగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.కొత్తగా ఎన్నికైన



వారు ఉద్యోగుల సమస్యలే ప్రధాన అజెండాగా పనిచేస్తామన్నారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌భాష మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత,జిల్లా కార్యదర్శి సుమిత్రా దేవి,నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# 22న నీల్‌సెట్స్‌లోకి ఎన్‌టిఆర్ ..

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, మావెరిక్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కి ఎన్‌టిఆర్‌నీల్ అని వర్కింగ్ టైటిల్‌ను పెట్టారు. ఈ ప్రాజెక్ట్ మీద ఇప్పటికే అంచనాలు ఆకాశంనంటేశాయి. ఈ క్రేజీ ప్రాజెక్ట్ చిత్రీకరణ ఇటీవల హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ఘనంగా ప్రారంభమైంది. ఈ మూవీ సెట్స్‌లోకి ఎన్‌టిఆర్ ఎంట్రీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అభిమానుల ఎదురు చూపులకు తెర దించుతూ మేకర్లు అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. ఏప్రిల్ 22 నుంచి సెట్స్‌లోకి



ఎన్టీఆర్ అడుగు పెడుతున్నారు. ఏప్రిల్ 22 నుంచి ఎన్టీఆర్ మీద దర్శకుడు ప్రశాంత్ నీల్ అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించబోతోన్నారు. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబోలో రాబోతోన్న ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం మరియు ఇతర భాషలలో విడుదల కానుంది. బ్లాక్ బస్టర్ చిత్రాలను అందిస్తూ సక్సెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ప్రశాంత్ నీల్, ఈ ప్రాజెక్ట్‌కి భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ ఇమేజ్‌ను మరింత పెంచేలా ప్రశాంత్ నీల్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై కళ్యాణ్ రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరి కృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి భువన్ గౌడ సినిమాటోగ్రఫర్‌గా, రవి బస్రూర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఈ మూవీకి ప్రొడక్షన్ డిజైనర్‌గా చలపతి వర్క్ చేస్తున్నారు. నటీనటులు: మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్
సాంకేతిక బృందం: బ్యానర్లు: మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్,
నిర్మాతలు: కళ్యాణ్ రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు
రచన, దర్శకత్వం: ప్రశాంత్ నీల్
ప్రొడక్షన్ డిజైన్: చలపతి.

# 'పోలీస్ వారి హెచ్చరిక' నుంచి ప్రేమగీతం..

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ పోలీస్ వారి హెచ్చరిక చిత్రం నుంచి ఒక వినూత్నమైన ప్రేమగీతం ఆవిష్కరణ జరిగింది. ఈ సినిమాలో విలన్లు ప్రేమగీతాలు పాడుకునే విభిన్నమైన కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ పాటను నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు. తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బెల్లి జనార్ధన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, సాధారణంగా సినిమాల్లో హీరోహీరోయిన్లు ప్రేమగీతాలు పాడుకుంటారు. కానీ, ఈ సినిమాలో విలన్లు డ్యూయెట్‌లు పాడుకోవడం ఒక వెరైటీ కాన్సెప్ట్. ఈ సినిమా విడుదలైన తర్వాత విలన్లకు కూడా డ్యూయెట్‌లు పెట్టే ట్రెండ్ మొదలవుతుందని నానమ్మకం. ఇలాంటి సరికొత్తపాటను ఆవిష్కరించే అవకాశం రావడం నాకు సంతోషంగా ఉంది" అని అన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ, పోలీస్ వారి హెచ్చరిక సినిమా పాటలను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించాం. త్వరలో సెన్సార్ పనులు పూర్తి చేసి, ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధం చేస్తున్నాం" అని తెలిపారు. నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ, ఈ సినిమాను తెలుగురాష్ట్రాల్లో వీలైనన్ని ఎక్కువ థియేటర్లలో రిలీజ్ చేసేందుకు ప్లాన్‌చేస్తున్నాం. ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక కొత్త అనుభవాన్ని అందిస్తుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. నటినటులు: సన్నీ అఖిల్, అజయ్ ఘోష్, రవి కాలే, గిద్దెష్, శుభలేఖ సుధాకర్, షాయాజీ షిండే, హిమజ, జయ వాహిని, శంకరాభరణం తులసి, ఖుషి మేఘన, రుచిత, గోవిందా, హనుమ, బాబురామ్ తదితరులు. కెమెరా: నళిని కాంత్, మ్యూజిక్: గజ్వేల్‌వేణు, ఎడిటర్:శార్వాణి శివ, పబ్లిసిటీ స్టిల్స్: శ్రీకాంత్ భోక్రె, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్: హనుమంత రావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్.పి. సుబ్బారాయుడు, ప్రొడ్యూసర్: బెల్లి జనార్ధన్.



# 'నారి నారి నడుమ మురారి' ఫస్ట్ సింగిల్




చార్మింగ్ స్టార్ శర్వా హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ నారి నారి నడుమ మురారి. సామజవరగమన ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. అనిల్ సుంకర ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి నిర్మించిన ఈ చిత్రంలో సాక్షివైద్య, సంయుక్త కథానాయికలుగా నటించారు. ఇప్పటికే, సినిమా నుండి ఫస్ట్‌లుక్, ఇతర పోస్టర్లు మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ సినిమా ఫస్ట్ సింగిల్ దర్శనమే రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. విశాల్ చంద్ర శేఖర్ దర్శనమే కోసం క్లాసిక్ మెలోడీని ఫ్రెష్ బీట్స్‌తో అద్భుతంగా కంపోజ్‌చేశారు. మనసుని కట్టిపడేసే ట్రాక్ ఇది. యాజిన్ నిజార్ వోకల్స్ పాటను మరో స్థాయికి తీసుకెళ్తాయి, అతని వాయిస్ మెస్మరైజ్ చేసింది. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం శర్వా ఎమోషన్స్ అద్భుతంగా వర్ణిస్తుంది. స్క్రీన్‌పై శర్వా చరిస్మాటిక్ ప్రజెన్స్ కట్టిపడేసింది. సంయుక్త అందంగా కనిపిస్తుంది. శర్వాతో మ్యాజికల్ కెమిస్ట్రీని పంచుకుంటుంది. వారు తమ ప్రేమకథను ప్రేక్షకులను అలరించే విధంగా పెర్ఫామ్ చేశారు. ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్, యువరాజ్ సినిమాటోగ్రఫీ నిర్వర్తిస్తున్నారు. భాను బోగవరపు కథను రాశారు. నందు సావిరిగణ సంభాషణలను అందించారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్.

# 'హిట్: ది థర్డ్ కేస్' సాంగ్ రిలీజ్

నాచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'హిట్: ది థర్డ్ కేస్' మ్యూజిక్ ప్రమోషన్స్ లీడ్ పెయిర్ రొమాంటిక్ సాంగ్‌తో ప్రారంభమయ్యాయి. నాని, శ్రీనిధి శెట్టి ఈ పాటలో డాజ్లింగ్ కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనాని మస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. మేకర్స్ సెకెండ్ సింగిల్ అబ్కీ బార్ అర్జున్ సర్కార్ రిలీజ్ చేశారు. ఈ పాట అర్జున్ సర్కార్ పాత్రకు ప్రాణం పోసింది. ఇది అతని వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది, ఈ సాంగ్ అతని ఫెరోషియస్ ఎనర్జీని సూచిస్తోంది. అతను తన శత్రువులకు పీడకల, తప్పుకు ప్రతీకారం తీర్చుకునే కఠినమైన తత్వాన్ని కలిగి ఉంటాడు. కృష్ణకాంత్ రాసిన సాహిత్యంతో అతని పాత్ర సారాంశాన్ని పాట ద్వారా అద్భుతంగా చూపించారు. మిక్కీ జె మేయర్ ఆకట్టుకునే ట్రాక్‌ను, ఎలక్ట్రిఫైయింగ్ ఆర్కెస్ట్రేషన్‌తో కంపోజ్‌చేశారు, అనురాగ్ కులకర్ణి డైనమిక్ వాయిస్ సాంగ్‌ని మరోస్థాయికి తీసుకెళుతుంది. నాని కమాండింగ్ ప్రజెన్స్, సాంగ్‌లో ఇంటెన్స్ ఎనర్జీని నింపుతుంది. అర్జున్ సర్కార్ ఎసెన్స్‌ని కంప్లీట్‌గా ప్రజెంట్ చేసే అడ్రినలిన్‌చార్జ్ యాంథమ్‌ని క్రియేట్ చేస్తోంది. ప్రతి మూమెంట్‌ని అద్భుతంగా తీర్చిదిద్దాడు, కార్తీక శ్రీనివాస్ ఆర్



ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. ఏప్రిల్ 14న ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు మేకర్స్ పాట ద్వారా అనౌన్స్ చేశారు. 'హిట్: ది థర్డ్ కేస్' మూవీ మే 1న విడుదలకు సిద్ధమవుతోంది. తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, బ్యానర్లు: వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్, డీవోపీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్), సౌండ్ మిక్స్: సురేన్ జి, లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాంధదపు, చీఫ్ కోడైరెక్టర్: వెంకట్ మద్దిరాల, కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు, ఎస్ఎఫ్ఎక్స్: సింక్ సినిమా, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: విఎఫ్ఎక్స్ డిటిఎం, డిఐ: బి2హెచ్ స్టూడియోస్, కలరిస్ట్: ఎస్. రఘునాథ్ వర్మ
పీఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో.


హన్సిక మోత్వానీ నయా లుక్

# 'ప్రాజెక్ట్ క్రూసియల్ రోల్'లో టబు

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్ఇండియా ప్రాజెక్ట్‌ను ఇటీవలే అనౌన్స్ చేశారు. ఉగాది శుభ సందర్భంగా ప్రకటించిన ఈ చిత్రాన్ని పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ తమ బ్యానర్ పూరి కనెక్ట్స్ పావు గ్రాండ్‌గా నిర్మిస్తారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథని రాశారు. ఇందులో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్‌లో చూడబోతున్నారు ఆడియన్స్. ఎక్సయిట్మెంట్ పెంచుతూ,



యాక్ట్రెస్ టబు ఈ చిత్రంలో చాలా కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. సెలెక్టెడ్ రోల్స్‌కి పాపుల రైన టబు, ఈ పాత్ర, కథాంశం నచ్చి వెంటనే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగం కావడానికి అంగీకరించారు. ఈ సినిమా జూన్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో సహా పలు భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. త్వరలోనే ఈ చిత్రంలోని ఇతర నటీనటులు, సిబ్బందిని మేకర్స్ అనౌన్స్ చేశారు. తారాగణం: విజయ్ సేతుపతి, టబు, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, చార్మి కౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్ సిఇఒ విషు రెడ్డి, పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

# 'అర్జున్ S/O వైజయంతి' ముచ్చటగా బంధాలే సాంగ్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రానికి ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించగా, విజయశాంతి హీరో తల్లిగా కీలక పాత్ర పోషిస్తుంది. తల్లీ కొడుకుల అనుబంధం సినిమా ప్రధానాంశం. ఈరోజు, చిత్తూరులో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో సినిమా సెకండ్ సింగిల్ ముచ్చటగా బంధాలే సాంగ్‌ని లాంచ్ చేశారు. స్టార్ కంపోజర్ బి అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచిన ముచ్చటగా బంధాలే, కళ్యాణ్ రామ్, విజయశాంతి తల్లీ కొడుకుల భావోద్వేగ అనుబంధంను సున్నితంగా చిత్రీకరించిన మేలోడిక్ మాస్టర్ పీస్. రఘు రామ్ సాహిత్యంతో కూడిన ఈ పాట తల్లి స్వభావాన్ని హైలైట్ చేస్తుంది, ఆమె తన కొడుకు విజయం సాధించాలనే కలలను సాకారం చేసుకుంటూ, అతనికి నిరంతరం ప్రోత్సాహాన్ని అందిస్తుంది. అదే సమయంలో, కొడుకు తన తల్లిని సంతోషంగా, గర్వంగా ఉంచేందుకు ఎంతో ప్రయత్నిస్తాడు. తల్లికొడుకుల బంధంతో పాటు, ఈ పాట కళ్యాణ్ రామ్ ప్రేమ వైపు ఒక గ్లింప్స్ అందిస్తుంది, సాయి మంజ్రేకర్‌తో అతని సున్నితమైన రిలేషన్‌ని పాటకు అదనపు ఎమోషన్‌ని జోడిస్తుంది. హరిచరణ్ సోల్ ఫుల్ వాయిస్ ఈ పాట ఒక మ్యాజిక్‌ని క్రియేట్ చేసింది, మొత్తంమీద, ముచ్చటగా బంధాలే తల్లి కొడుకుల



బంధానికి హృదయపూర్వక నివాళి. ఈ చిత్రానికి సోహైల్ ఖాన్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ ప్రముఖ పాత్రల్లో కనిపిస్తారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ రామ్ ప్రసాద్, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే: శ్రీకాంత్ విస్సా. ఇప్పటికే హ్యూజ్ సెన్సేషన్ సృష్టిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కానుంది.
నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీవీరాజ్
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి
నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు
సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డీవోపీ: రామ్ ప్రసాద్
బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్
ఎడిటర్: తమ్మిరాజు
సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి
స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా
ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి
యాక్షన్: రామకృష్ణ, పీటర్ హెయిన్
పీఆర్వో: వంశీ శేఖర్, వంశీ కాకా
మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'విశ్వంభర' ఫస్ట్ సింగిల్ లాంచ్

మెగాస్టార్ చిరంజీవి మాగ్నమోపస్ విశ్వంభర ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. టీజర్ విడుదలైన తర్వాత ఈ చిత్రం కోసం డిజైన్ చేసిన మెస్మరైజ్ చేసే వరల్డ్‌లోకి ఒక గ్లింప్స్ అందించింది. ప్రతిష్టాత్మక ఎంఎం క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. తాజాగా మేకర్స్ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ అకాడమీ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి స్వరపరిచిన రామ రామ ఏప్రిల్ 12న విడుదల కానుంది. సాంగ్ టైటిల్, పాట పోస్టర్ కూడా రామ రామ భక్తి గీతం అని సూచిస్తున్నాయి. ఈ పోస్టర్‌లో చిరంజీవి చుట్టూ హనుమంతుడి వేషధారణలో ఉన్న పిల్లలు, బ్యాక్ డ్రాప్‌లో రాముడి గొప్ప విగ్రహం ఉంది. సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి ఈ పాట కోసం సాహిత్యం రాశారు. తన బ్లాక్‌బస్టర్ ఫస్ట్ మూవీ బింబిసారతో చెరగని ముద్ర వేసిన దర్శకుడు వశిష్ట, విశ్వంభరని అత్యద్భుతంగా చిత్రీకరిస్తున్నారు. దీనిని ఆయన తన అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తారు. ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తుండగా, కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి డివోపి చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్. తారాగణం: మెగాస్టార్ చిరంజీవి, త్రిష కృష్ణన్, ఆశికా రంగానాథ్, కునాల్ కపూర్.



# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' మీట్ ది ప్రెస్

టీవీ యాంకర్ టర్న్ హీరో ప్రదీప్ మాచి రాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రిరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రిరిలీజ్ ప్రెస్ మీట్‌లో హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మమ్మల్ని సపోర్ట్ చేసిన మీడియా వారికి థాంక్ యు. మీ ద్వారా సినిమాని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడం మాకు ఎప్పుడూ ఆనందం. చాలా మంచి టీంతో కలిసి పని చేసే అవకాశం నాకు దొరికింది. రధన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చాడు. బాల్ రెడ్డి విజువల్స్ చాలా వండర్ ఫల్ వుంటాయి. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్, ప్రొడక్షన్ డిపార్ట్మెంట్, టెక్నీషియన్స్, యాక్టర్స్ అందరూ ఈ సినిమాని వోన్ చేసుకుని సొంత సినిమాలా వర్క్ చేశారు. మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమాతో చాలామంది కొత్తవారు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత వాళ్ళ పేర్లు చాలా గట్టిగా వినిపిస్తాయి. నితిన్ భరత్ ఈ సినిమాతో పరిచయం అవుతున్నారు. సరికొత్త స్టైల్‌ని స్క్రీన్‌పై చూపించబోతున్నారు. సందీప్ రాసిన కథ డైలాగ్స్ చాలా రీసౌండ్ చేస్తాయి. భరత్ నితిన్ ఈ సినిమా ద్వారా నాకు బ్రదర్స్ లాగా దొరికారు. మా యూనిట్ మొత్తానికి రాజకుమారి దీపిక. మేము కూడా తనని రాజకుమారి లాగే చూసు కున్నాం. చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సపోర్టుతో తొలి అడుగు వేసాం. ఆయన మా సాంగ్‌ని లాంచ్ చేయడం మాకెంతో బలాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా సూపర్ స్టార్ మహేష్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు. మా సినిమా మొట్టమొదటి టికెట్‌ని గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పర్చేజ్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఈ సినిమాగురించి తెలుసుకుని ఇంటికి పిలిపించి మాట్లాడారు. ఆ సపోర్ట్‌ని మేము మర్చిపోలేం. రామ్ చరణ్ పెద్ది ఫర్ ప్రదీప్ అని చెప్పడం నా అదృష్టంగా భావిస్తున్నాను. షూటింగ్లో చాలా బిజీగా ఉంటూ కూడా మాకు సమయాన్ని కేటా యించి సపోర్ట్ చేసిన రామ్ చరణ్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమా ట్రైలర్‌చూశారు. చాలా హ్యాపీగా ఫీలయ్యారు. రామ్ చరణ్ మా అందరితో సరదాగా ఇన్వాల్వ్ అవుతూ టికెట్‌ని ఫస్ట్ టికెట్‌ని పర్చేజ్ చేయడం మాకు ఒక బ్యూటిఫుల్ మెమొరీ. ఎంతో పెద్ద మనసుతో మాకు సపోర్ట్ చేసిన మీడియాకి థాంక్యూ సో మచ్. ఈ సమ్మర్లో ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా నవ్వుకునే సినిమా ఇది. మాకోసం ఒక్క రెండున్నర గంటలు స్పెండ్ చేయండి. సూపర్‌గా ఎంటర్టైన్ చేస్తాం. ఇది నా ప్రామిస్. మైత్రి మూవీ మేకర్స్ మా సినిమాని రిలీజ్ చేయడం మా బిగ్గెస్ట్ స్ట్రెంత్. వారిస్తున్న సపోర్టుకి మా టీం తరఫున మా టీం అందరి తరఫునుంచి థాంక్యూ సో మచ్. మా సినిమా రిలీజ్ ముందే ఓటిటి శాటిలైట్ క్లోజ్ చేసుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఇంతమంది మా కాన్ఫిడెన్స్‌ని బిల్డ్ చేస్తున్నారంటే తప్పకుండా ఇది ప్రేక్షకులు కూడా నచ్చుతుందని నమ్ముతున్నాం. అందరికీ థాంక్యూ వెరీమచ్ అన్నారు.



11-4Pg5exN.qxd:11-4Pg5exN.qxd 01/01/01 9:24 AM Page 1



# డేవిడ్ హెడ్లీని ఎందుకు అప్పగించలేదు?



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** భారత అభ్యర్థన నేపథ్యంలో ముంబయి పేలుళ్ల కేసు కుట్రదారుడు తహవ్వుర్ రాణాను అమెరికా అప్పగించింది. ఈ నేపథ్యంలో మరో కీలక సూత్రధారి డేవిడ్ హెడ్లీని ఎప్పుడు తీసుకొస్తారనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే అతడిని భారత్‌కు తీసుకురావడం సాధ్యం కాదని తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ముంబయి దాడులకు ముందు ఆ కుట్రకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి రాణా సహకరిం చినట్లు చెబుతున్నారు. అయితే ఇప్పుడు రాణాను అమెరికా ప్రభుత్వం భారత్‌కు అప్ప గించింది. కానీ హెడ్లీని అప్పగించేందుకు అమెరికా సుముఖంగా లేదని తెలుస్తోంది. అందుకు కొన్ని చట్ట, దౌత్య, వ్యూహాత్మక కారణాలు న్నాయని నిఘా వర్గాలు వెల్లడించాయి. తనను భారత్, పాక్, డెన్మార్క్‌కు అప్పగించ వద్దని 2010లో యుఎస్ అధికారులతో హెడ్లీ ఒక ఒప్పందం చేసుకున్నట్లు తెలిపాయి. ఇది చట్టపరమైన ఒప్పందమని, రాణా వంటి కుట్రదా రులకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు బదు లుగా అతడికి మరణ శిక్ష తప్పిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ముంబయి దాడుల్లో ప్రమేయం, లష్కరే తొయిబా, పాకిస్థాన్ ఐఎస్ఐ సంబంధాల గురించి అతడు అంగీకరించిన నేపథ్యంలో అమెరికా దర్యాప్తుసంస్థలకు కీలకంగా మారాడు. ఇప్పుడు అతడిని అప్పగించడం వల్ల నిఘా కార్యాకలాపాలు, ప్రస్తుతం విచారణకు ఆటంకం ఏర్పడుతుందని అమెరికా భావిస్తున్నట్లు చెప్పాయి. యుఎస్ ఏజెన్సీలైన ఎఫ్‌బిఐ వంటి వాటితో అతడికి సంబంధాలు ఉన్నాయి. అతడు గతంలో వాటికి ఇన్‌ఫార్మర్‌గా పనిచేశాడని ఆ వర్గాలు వెల్లడించాయి. అలాగే ముంబయి దాడి గురించి ముందుగానే యుఎస్ నిఘా సంస్థ దృష్టికి వచ్చిందని, అయితే దానిని అరికట్టడానికి ముందస్తు చర్యలు తీసుకోలేదని కొన్ని లీకైన పత్రాలను బట్టి తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అతడిని అప్పగించడం వల్ల నిఘా సమాచాన్ని సేకరించే విధానాలు, ఉగ్రవాది–ఇన్‌ఫార్మర్‌గా హెడ్లీ వ్యవహారం బయటపడవచ్చని పేర్కొన్నాయి. ముందస్తు ఒప్పందం ప్రకారం అతడికి మరణశిక్ష విధించకూడదు. అయితే అజ్మల్ కసబ్ వంటి ఉగ్రవాదుల విషయంలో కఠినవైఖరి అనుసరించిన భారత్ ఈ షరతును అంగీకరించ లేదని నిఘా వర్గాలు తెలిపాయి. ఇవన్నీ హెడ్లీ అప్పగింతకు అడ్డంకిగా మారినట్లు తెలుస్తోంది. రాణా ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సమయంలో అతడికి హెడ్లీ పరిచమయ్యాడు. ముంబయి ఉగ్రదాడికిముందు రాణాతో పాకిస్థాన్– అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ హెడ్లీ టచ్‌లో ఉండేవాడని ఎన్ఐఎ తెలిపినట్లు ఇటీవల ఓ మీడియా కథనం వెల్లడించింది.

26/11 దాడికి ముందు ఎనిమిదిసార్లు హెడ్లీ భారత్‌కు వచ్చాడని.. ఆ సమయంలో 231 సార్లు రాణాతో సంప్రదింపులు జరిపాడని తెలిపింది. దాడులకు ముందు 2006, సెప్టెంబరు 14న హెడ్లీ తొలిసారి భారత్‌కు వచ్చి రెక్కీ నిర్వహించా డని..అప్పుడు 32 సార్లు రాణాతో మాట్లాడినట్లు పేర్కొంది. హెడ్లీ భారత్‌కు వచ్చి నప్పుడల్లా.. ఒకసారి 23 సార్లు, మరోసారి 40 సార్లు, ఇంకోసారి 66 సార్లు.. ఇలా చాలాసార్లు ఇలా చాలాసార్లు మాట్లాడినట్లు తెలిపింది. దాడులకు సంబంధించిన ప్రాంతాల ఎంపికలో హెడ్లీకి రాణా ఎలా సహరించాడో ఎన్ఐఎ పత్రాలు స్పష్టంగా వెల్లడిస్తున్నాయని పేర్కొంది.



# రెచ్చగొడితే మేము భయపడం..

## చైనా విదేశాంగ ప్రతినిధి

**బీజింగ్, ఏప్రిల్ 10:** చైనా దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్‌లపై ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ తీవ్రంగా స్పందించారు. తాము చైనీయులమని.. కవ్వింపు చర్యలకు భయపడమని పేర్కొంటూ ఒక పాత విడియోను ఆమె పంచుకున్నారు.

డ్రాగన్ దిగుమతులపై 125 శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై నింగ్ ఎక్స్ వేదికగా ఒక పోస్టుచేశారు. 'మేము చైనీయులం. కవ్వింపు చర్యలకు భయపడం. టారిఫ్ విషయంలో వెనక్కి తగ్గం' అని పేర్కొన్నారు. దీనికి ఆమె 1953 నాటి విడియోను పంచుకున్నారు. నాడు యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ నాయకుడు మావో జెడాంగ్ ప్రసంగించిన విడియోఅది. అందులో 'ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో మేము నిర్ణయించలేం.. అది వాళ్ల ఇష్టం. ఇది ఎంతకాలం సాగినా మేము వెనక్కి తగ్గం. పూర్తిగా విజయం సాధించే వరకు పోరాడతాం' అని జెడాంగ్ పేర్కొన్నారు. అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతోంది. డ్రాగన్ దిగుమతులుపై ఉన్న 20 శాతం సుంకాలకు అదనంగా 34 శాతం విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. బీజింగ్ చర్యపై ట్రంప్ భగ్గుమన్నారు.

చైనాకు డెడ్‌లైన్ పెట్టి.. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి, లేదంటే 104 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. ఈ బెదరింపుల నేపథ్యంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం విధిస్తున్నట్లు బీజింగ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో చైనాపై మరో 50 శాతం కలిపి మొత్తంగా 125 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పలు దేశాలపై విధించిన సుంకాలపై ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. 90 రోజులపాటు ఆయా టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అయితే, వాటిపై 10 శాతం సుంకాలు అమలులో ఉంటాయన్నారు.



## రూ.3880 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన

**వారణాసి, ఏప్రిల్ 10:** ప్రధానిమోడీ తన సొంత నియోజకవర్గం వారణాసిని సందర్శించను న్నారు. ఈ పర్యటనలో ఆయన ఒక బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు. రూ.3880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్‌రాజ్‌శర్మ వివరాలప్రకారం 130 తాగునీటిప్రాజెక్టులు, 100 నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథా టలయాలు. పింద్రాలో ఒక పాలిటెక్నిక్ కళాశాల, ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలున్నాయి. ప్రధాని పోలీస్ లైన్స్‌లో ఒక ట్రాన్సిట్ హాస్టల్; రామ్‌నగర్‌లో పోలీస్ బ్యారక్‌లు, నాలుగు గ్రామీణ రహదారులను ప్రారంభిస్తారు. శాస్త్రి ఘాట్, సమ్మేఘాట్‌లను కూడామోడీ ప్రారంభిస్తారు. వారణాసి డెవలప్‌మెంట్ అథారిటీ చేపట్టిన వివిధప్రాజెక్టులను కూడా ప్రధానిమోడీ ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 11న ఉదయం 10 గంటలకు ప్రధానిమోడీ వారణాసి లాల్ బహదూర్‌శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగనున్నారు. 4వేల మందికిపైగా పోలీసులను మోహరించారు. మోడీ రాక సందర్భంగా జరిగే బహిరంగసభలో 50వేలమందికిపైగాప్రజలు పాల్గొంటారని అంచనా.

# సుంకాలపై 90 రోజులు బ్రేక్



## ట్రంప్ నిర్ణయానికి కారణం ఏమిటి?

**వాషింగ్టన్, ఏప్రిల్ 10:** ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలను వణికించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. చైనా మినహా అనేక దేశాలపై టారిఫ్‌ల అమలుకు 90 రోజుల విరామం ప్రకటించారు. సుంకాలపై ముందునుంచీ 'తగ్గేదేలే' అంటూ దూసుకెళ్లిన ట్రంప్.. ఇప్పుడు ఉన్నంటుండి వాటికి ఎందుకు నిలిపివేశారన్నది చర్చనీయాంశంగా మారింది. దీనికి కారణం 'బాండ్ మార్కెటే' అంటున్నారు విశ్లేషకులు..! ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై భారీ స్థాయిలో ప్రతీకార సుంకాలతో ట్రంప్ విరుచుకుపడ్డారు. దీంతో ప్రపంచ మార్కెట్లన్నీ భారీ ఒడుదొడుకులను చవిచూశాయి. అయితే, ఈ టారిఫ్‌ల కారణంగా వాణిజ్య యద్ధ భయాలు నెలకొడంతో పాటు అంతర్జాతీయ మాంద్యం రావొచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. ఇదే విషయాన్ని తోటి రిపబ్లికన్ నేతలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ పదేపదే హెచ్చరించారు కూడా..! అయినా అధ్యక్షుడు టారిఫ్‌లను సమర్థించుకున్నారు. ఈ విషయంలో తన నిర్ణయం ఎప్పటికీ మారదు అని గట్టిగా చెప్పారు. ఆయనకు సర్దిచెప్పేందుకు చేసిన ప్రయత్నాలు కూడా విలఫలమయ్యాయి. అయితే, చివరి నిమిషంలో అనూహ్యంగా సుంకాలపై విరామం ప్రకటించడం గమనార్హాం.

**ఆ ఒక్క కారణం వల్లేనా..?**

ట్రంప్ నిర్ణయం వెనక 'బాండ్ మార్కెట్' ఒక్కటే కారణమని తెలుస్తోంది. ఈ మార్కెట్‌లో నెలకొన్న పరిణామాలతో యుఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో మొదలైన ఆందోళనలవల్లే అధ్యక్షుడు వెనక్కి తగ్గినట్లు కథనాలు వస్తు న్నాయి. అటు ట్రెజరీమార్కెట్‌లో వేగంగా జరుగు తున్న అమ్మకాల గురించి వైట్‌హౌస్ ఆర్థిక సలహాదారులు కూడా అధ్యక్షుడికి వివరించారట..! ఇదిలా ఉండగా టారిఫ్ విరామం ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ బాండ్ మార్కెట్ గురించి ప్రస్తావించడం గమనార్హం. 'బాండ్ మార్కెట్ చాలా గమ్మత్తయినది. ప్రస్తుతం చాలా అద్భుతంగా ఉంది. దీని భవిష్యతు గురించి ప్రజలు ఇబ్బందిపడుతున్నారని అర్థమైంది. కొంతమంది కోపంగానూ ఉన్నారు' అని ట్రంప్ అన్నారు.

**ఏమిటీ బాండ్ మార్కెట్..**

కచ్చితమైన రాబడితోపాటు దీర్ఘకాలంలో నష్ట భయం తక్కువగా ఉండే పెట్టుబడి సాధనం బాండ్లు. వీటిని జారీ చేసే సంస్థలు మదుపర్ల దగ్గరి నుంచి నిధులు సమీకరించి ఒక నిర్దిష్టం కాలంలో ముందుగా నిర్ణయించిన వడ్డీరేటు ప్రకారం తిరిగి పెట్టుబడిని చెల్లిస్తాయి. బాండ్లు, స్టాక్స్ మధ్య ప్రధాన వ్యత్యాసం ఏంటంటే.. కంపెనీలో స్టాక్‌హోల్డర్లకు ఈక్విటీ వాటి ఉంటుంది. అదే బాండు హోల్డర్లకు కంపెనీలో క్రెడిటార్ వాటా దక్కుతుంది. చాలా దేశాల్లో ప్రభుత్వంతోపాటు పలు కార్పొరేట్ కంపెనీలు కూడా ఈ బాండ్లను జారీ చేస్తుంటాయి.

# విమానం లాండ్ అయిన వెంటనే గుండెపోటుతో పైలట్ మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** విమానయాన సంస్థ ఎయిరిండియాలో పనిచేస్తున్న 28 ఏళ్ల పైలట్ గుండెపోటుతో మృతిచెందాడు. విమానం ల్యాండ్‌చేసిన తర్వాత అస్వస్థతకుగురై ప్రాణాలు కోల్పోయారు. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ ఆర్మాన్ బుధవారం శ్రీనగర్‌నుంచి ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో విమానాన్ని ల్యాండ్ చేసారు. ఆ తర్వాత డిస్పాచ్ ఆఫీసుకువెళ్లిన ఆయన అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. తక్షణమే స్పందించిన తోటి సిబ్బంది ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. కానీ దారిలోనే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. అంతకుముందు విమానంలో కూడా వాంతులు చేసుకున్నారని సిబ్బంది తెలిపారు. విమానం ల్యాండ్ అయిన తర్వాత డిస్పాచ్ ఆఫీస్‌కు వెళ్లేముందు కాస్త నీరసంగా కనిపించారని ఆవెంటనే గుండెపోటుకు గురయ్యారని చెప్పారు. తమ కళ్లముందే సహోద్యోగికి ఇలా జరగడంతో వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయనకు ఇటీవలే వివాహం జరిగింది. ఘటనపై ఎయిరిండియా తీవ్ర విచారం వ్యక్తంచేసింది. అర్మాన్ ఆకస్మిక మృతికి తీవ్రంగా చింతిస్తున్నాం. ఆయన కుటుంబం గురించే మా ఆలోచన అంతా. ఈ క్లిష్టసమయంలో ఆకుటుంబానికి మా సహాయ సహకారాలు అందిస్తున్నాం. ప్రతి ఒక్కరూ గోప్యత పాటించాలని ఊహాగానాలు చేయొద్దని కోరుతున్నాం అని సంస్థ ప్రతినిధి అభ్యర్థించారు. ఈ ఘటన నేపథ్యంలో పైలట్ల పని గంటల గురించి మరోసారి చర్చ మొదలయింది.

# కాపురంలో చిచ్చురేపిన నీటి ఎద్దడి

## మధ్యప్రదేశ్‌లో ఘటన

**భోపాల్, ఏప్రిల్ 9:** గ్రామంలో ఏర్పడిన నీటి ఎద్దడి ఓ కుటుంబంలో చిచ్చురేపింది. మంచినీళ్ల లేని ఊళ్లో తాను ఉండలేనంటూ ఓ ఇల్లాలు తన భర్తను వదిలి పిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయింది. మధ్యప్రదేశ్‌లోని దేవ్ర గ్రామంలో జరిగిన అ ఘటన మంగళవారం వెలుగు చూసింది. దేవ్ర గ్రామంలో నివసించే జితేంద్ర సోని రోజువారీ కూలీ చేసుకుని బతికే కార్మికుడు. జిల్లా ప్రధాన కార్యాలయానికి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవ్ర గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రస్థాయిలో ఉంది. గ్రామంలో ఉన్న ఒకే ఒక్క బోరుబావి వద్ద బిందెడు నీళ్ల కోసం గ్రామస్థులు రోజంతా బారులు తీరి ఉండాల్సిందే. ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకును ప్రభుత్వం నిర్మించినా దానికి నీటి సరఫరా ఏర్పాట్లు లేవు.

గ్రామంలో నల్లా కనెక్షన్లు అసలే లేవు. నీటి సమస్యను భరించలేక తన భార్య పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయిందని, పిల్లల చదువులు దెబ్బతింటాయని చెప్పినా భవిష్యత్తు లేని గ్రామంలో తన పిల్లలు ఏం బాగుపడతారని ఆమె నిలదీసిందని జితేంద్ర జిల్లా అధికారుల వద్ద వాపోయాడు. దీంతో స్పందించిన అధికారులు వెంటనే గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రజారోగ్య ఇంజనీరింగ్ (పీహెచ్ఇ) శాఖను ఆదేశించారు.

# వక్ఫ్‌చట్టంపై దాఖలయిన పిటిషన్లపై 16న విచారణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** పార్లమెంటు ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ బద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు ఈనెల 16న విచారణ జరపనుంది. ఈ పిటిషన్లను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌తో కూడిన ముగ్గురు సభ్యులు ధర్మాసనం విచారించనుంది. ఇంతకుముందు ఏప్రిల్ 15న సుప్రీం విచారణ జరపనున్నట్లు వార్తలు వచ్చాయి. కొత్త వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ జమియత్ ఉలమాయె హింద్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఇతర ముస్లిం పక్షాల తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, న్యాయవాది నిజాం పాషా పిటిషన్లు దాఖలు చేశారు. మొత్తం 10 పటిషన్లు సుప్రీం కోర్టులో దాఖలు అయ్యాయి. వీటిని పరిశీలించిన సుప్రీం



కోర్టు బెంచ్, వాటి అత్యవసర విచారణకు అంగీకారం తెలిపింది. ఏప్రిల్ 15 విచారించనున్నట్లు తెలిపింది.

అయితే దీనిపై కేంద్రం మంగళవారం సుప్రీం కోర్టు, హైకోర్టుల్లో కేవియట్‌ను దాఖలు చేసింది. తమ అభిప్రాయం తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలూ జారీ చేయొద్దంటూ ఈ పిటిషన్ వేసింది. అంతకుముందే కేవియట్‌పై విచారణ జరపాలంటూ విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలోనే వక్ఫ్ వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను ఏప్రిల్ 16న విచారణ చేపట్టనన్నట్లు సుప్రీం తెలిపింది. వక్ఫ్ చట్టం అమలు ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఈనెల 8నుంచే అమల్లోకి తెచ్చింది కేంద్రం. ఈమేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ చట్టం అమల్లోకి తీసుకొస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్‌లో పాస్ అయిన వక్ఫ్ బిల్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేశారు. అనంతరం వక్ఫ్ (సవరణ)బిల్లు, చట్టంగా మారింది. ఇదిలా ఉండగా, విపక్ష ఇండియా కూటమి కొత్తవక్ఫ్ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధం అని పేర్కొంటున్నాయి. బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తేల్చి చెప్పేశారు.

# రేప్‌కేస్ నిందితుడికి బెయిల్ ఇచ్చిన హైకోర్టు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** అలహాబాద్ హైకోర్టు ఓ రేప్ కేసులో నిందితుడికి బెయిల్ మంజూరీ చేసింది. అత్యాచారానికి గురైన మహిళే.. ఆ సమస్యకు కారణమైందని కోర్టు అభిప్రాయపడింది. ఆమె సమస్యకు ఆమే బాధ్యురాలు అని కోర్టు పేర్కొన్నది. జస్టిస్ సంజయ్ కుమార్ సింగ్ ఆ కేసులో తీర్పును వెలువరించారు. 2024 సెప్టెంబర్‌లో ఢిల్లీలోని హౌజ్ ఖాస్ బార్‌లో ఓ మహిళకు ఓ వ్యక్తి పరిచయం అయ్యాడు. అయితే ఆ వ్యక్తే తనను రేప్‌కు గురి చేసినట్లు ఆ మహిళ ఫిర్యాదు చేసింది. డిసెంబర్ 2024లో నిందితుడిని అరెస్టు చేశారు. ఆ కేసులో ఇవాళ అలహాబాద్ హైకోర్టు తీర్పుఇచ్చింది. ఒకవేళ బాధితురాలు చెప్పిన విషయాలన్నీ నిజమే అయినా.. ఆ సమస్యకు కారణం ఆమే అని కోర్టు చెప్పింది. సమస్యను ఆమే ఆహ్వానించిందని న్యాయమూర్తి తెలిపారు. బాధితురాలి హైమెన్ పొరకు డ్యామేజ్ అయినా.. అది లైంగిక దాడి వల్లే జరిగినట్లు డాక్టర్లు ధ్రువీకరించలేకపోయారు. ఆ మెడికల్ రిపోర్టును కోర్టు



పరిగణలోకి తీసుకున్నది. ముగ్గురు మహిళా మిత్రులతో కలిసి బార్‌కు వెళ్లిన యూనివర్సిటీ విద్యార్థిని అక్కడ ఫుల్‌గా తాగింది. మత్తులో ఉన్న ఆమెకు ఓవ్యక్తి ఆ పబ్‌లో పరిచయం అయ్యాడు. ఆ వ్యక్తే ఈ కేసులో నిందితుడు. తెల్లవారుజామున 3 గంటల వరకు బార్‌లో ఉన్న ఆ వ్యక్తి.. ఆమెను ఇంటికి తీసుకెళ్లాడు. రెస్ట్ తీసుకునేందుకు అతని ఇంటికి వెళ్లినట్లు ఆ మహిళ తన ఫిర్యాదులో తెలిపింది. అయితే ఆ వ్యక్తి తనను అసభ్యకరంగా టచ్ చేశాడని, తన ఇంటికి బదులుగా బంధువుల ఇంటికి తీసుకెళ్లి రేప్ చేసినట్లు ఆమె ఆరోపించింది. నోయిడా పోలీసులు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి నిందితుడిని అరెస్టు చేశారు. బెయిల్ పిటీషన్‌లో నిందితుడు ఆ రోజు జరిగిన సంఘటనలను వివరించారు. ఫుల్‌గా తాగిన ఆ మహిళకు సపోర్ట్ అవసరమైన నేపథ్యంలో ఆమెను ఇంటికి తీసుకెళ్లినట్లు అతను చెప్పాడు. బంధువుల ఇంటికి ఆమెను తీసుకెళ్లినట్లు చేసిన ఆరోపణలను అతను కొట్టివేశాడు. తానేమీ రేప్‌కు పాల్పడలేదని, కానీ ఇరువురం ఇష్టపూర్వకంగా శృంగారంలో పాల్గొన్నట్లు చెప్పాడు. కోర్టు ఈ కేసులో తీర్పునిస్తూ.. బాధితురాలు ఓ పీజీ విద్యార్థి అని, ఆమె చర్యలపై ఆమెకు అవగాహన ఉంటుందని తెలిపింది. కేసు పూర్వాపరాలు, పరిస్థితులు, సాక్ష్యాలను పరిగణలోకి తీసుకుని తీర్పును ఇస్తున్నట్లు జస్టిస్ పేర్కొన్నారు. పిటీషనర్ బెయిల్‌కు అర్హుడని, అందుకే అతని బెయిల్ పిటీషన్‌ను ఆమోదిసున్నట్లు జస్టిస్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు. సీనియర్ అడ్వకేట్ వినయ్ సరన్, అడ్వకేట్ బల్బీర్ సింగ్‌లు నిందితుడి తరపున వాదించారు.

# రూ.63 కోట్ల అవకతవకలపై ఇడి దర్యాప్తు

**బెంగుళూరు:** కర్నాటకలోని కోఆపరేటివ్ బ్యాంకుకు చెందిన ఓ బ్రాంచీలో సుమారు రూ.63 కోట్ల ఆర్థిక అవకతవకలు జరిగాయి. ఆ కేసులో సహకార బ్యాంక్ మాజీ చైర్మెన్ ఆర్ఎం మంజునాథ గౌడ్‌ను ఇన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారు. మనీల్యాండరింగ్ చట్టం కింద అతన్ని అదుపులోకి తీసుకున్నారు. బెంగుళూరులోని ప్రత్యేక కోర్టులో అతన్ని ప్రవేశపెట్టారు. మంజునాథ గౌడను సుమారు 14 రోజుల పాటు కస్టడీలోకి తీసుకున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. బెంగుళూరుతో పాటు శివమొగ్గ జిల్లాల్లో ఇడి ఇటీవల తనిఖీలు చేపట్టింది. శివమొగ్గ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్‌లో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. భారీ స్థాయిలో నిధుల అవకతవకలు జరిగాయని, గౌడ ఆదేశాల మేరకు సిటీ బ్రాంచ్ మేనేజర్ బీ శోభ అక్రమాలకు పాల్పడినట్లు ఇడి ఆరోపించింది. ఇడి చేసిన ఆరోపణలపై స్పందించేందుకు బ్రాంచ్ మేనేజర్లు అందుబాటులో లేరు. లోకాయుక్త పోలీసుల ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. మేనేజర్ శోభతో కలిసి చైర్మెన్ 63 కోట్ల నిధుల్ని అక్రమంగా తరలించినట్లు ఇడి పేర్కొన్నది. అకౌంట్ హోల్డర్లకు తెలియకుండా గోల్డ్ లోన్ అకౌంట్లు అక్రమంగా ఓపెన్ చేసి నిధుల్ని స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీని కోసం నకిలీ డాక్యుమెంట్లు సమర్పించినట్లు ఈడీ పేర్కొన్నది. బ్యాంక్ నుంచి అక్రమంగా తీసిన డబ్బును .. మేనేజర్ శోభ చైర్మెన్ గౌడకు పంపినట్లు ఇడి తన రిపోర్టులో తెలిపింది. ఆ డబ్బుతో మంజునాథ గౌడ్ వివిధ ప్రదేశాల్లో ప్రాపర్టీలను కొనుగోలు చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు లోకాయుక్త పోలీసులు గుర్తించారు.

## పశుపతినాథ్ ఆలయం సందర్శించిన కేంద్ర మంత్రిచౌహాన్



**ఖాట్మండు, ఏప్రిల్ 10:** కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమశాఖ మంత్రి శిరాజ్‌సింగ్ చౌహాన్ నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పశుపతినాథ్‌ను దర్శించుకన్నారు. బిమ్స్‌టెక్ దేశాలకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రులు ఖాట్మండులో సమావేశం అవుతున్నారు. ఆ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన పశుపతినాథుడి దర్శనంచేసుకున్నారు. తన సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలో పశుపతినాథ్ ఆలయ సందర్శనకు చెందిన విడియోనుపోస్టు చేసాడు. ఆలయ ఆవరణలో రుద్రాక్ష, హర్ సింగార్‌మొక్కలను కేంద్ర మంత్రి నాటారు.

## పిడుగుపాటుకు బీహార్‌లో 21 మంది మృతి

**పాట్నా, ఏప్రిల్ 10:** రాష్ట్రంలో వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఈదురుగాలులు, వడగళ్ల వానలు రాష్ట్రంలోని పలు జిల్లాలను అతలా కుతలంచేసాయి. వర్షం కారణంగా అనేక చోట్ల పిడుగులు పడ్డాయి. ఈపిడుగుల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 21 మంది ప్రాణాలు కోల్పోయారు. బెగుసరాయ్, దర్భంగా జిల్లాల్లో ఐదుగురుచొప్పున, మధుబనిలో నలుగురు, ఔరంగాబాద్, సమస్తిపూర్, సహర్సా జిల్లాల్లో ఇద్దరేసి చొప్పున మృతిచెందారు. ఔరియాలో ఒకరు చనిపోయారని అధికారులు తెలిపారు. సిఎం నితీష్‌కుమార్ ఈ పిడుగుపాటుకు 21 మంది మృతిచెందడంపై తీవ్ర విచారం వ్యక్తంచేసారు. మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.4 లక్షలుచొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వర్షం పడుతున్న సమయాల్లో బహిరంగప్రదేశాలకు వెళ్లకుండా ఇంటిపట్టునే ఉండాలనిసూచించారు.

# డిప్యూటీ ప్రధానిగా నితీశ్‌కుమార్?

## కేంద్ర మాజీ మంత్రి అశ్విని కుమార్ చౌబే సంచలనం

**పాట్నా, ఏప్రిల్ 10:** బీహార్ సిఎం నితీష్‌కుమార్ దేశ ఉపప్రధాని పదవిని చేపడతారా అవునంటూ వస్తున్న వార్తలు దేశరాజకీయాల్లో చర్చనీయాంశం అయ్యాయి. బిజెపి సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి అశ్వినీకుమార్ చౌబీ మాట్లాడుతూ జెడియు అధినేత నితీశ్‌కుమార్‌ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నట్లు చెప్పారు. ఎన్డీయేకు నితీశ్‌చేసిన సేవలు వెలకట్టలేనివి. సంకీర్ణ ప్రభుత్వంలో కీలకపాత్రపోషిస్తున్నారు. ఈసేవలను గుర్తించి ఆయనకు డిప్యూటి పిఎం పదవి ఇవ్వాలన్నది నాకోరిక. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. ఒకవేళ అదే జరిగితే బీహార్‌నుంచి ఆ స్థానానికి చేరిన రెండో వ్యక్తిగా నితీశ్ నిలుస్తారని అన్నారు. అంతకుముందు బీహార్‌నుంచి బాబూ జగజ్జీవన్‌రామ్ ఉపప్రధానిగాపనిచేసారు. ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీఎన్నికలకు వెళ్లనుంది. నితీశ్‌మరోసారి ఎన్నికల్లో పోటీచేయాలని అనుకుంటున్నారు. రెండు దశాబ్దాలకుపైగా రాష్ట్రరాజకీయాల్లో కీలకపాత్రపోషిస్తున్ననితీశ్ ముఖ్యమంత్రి పదవిపై ఆశతో మళ్లీ కూటమి



మారే ప్రయత్నంచేస్తారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఏపార్టీతో జట్టుకట్టినా సీఎం స్థానం మాత్రం ఆయనదే. రాష్ట్రంలో ఈరాజకీయాలతో కూటమిలో రెండోస్థానానికే పరిమితమైన బిజెపి ఆయన్ను గౌరవ ప్రదంగా పక్కనపెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే సీఎం అభ్యర్థిగా నితీశ్‌కుమార్‌ను ప్రకటించేందుకు బిజెపి ఆసక్తిచూపించడంలే దంటూ ఇటీవల ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత కిశోర్ వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల మధ్య బిజెపినేత చేసిన ప్రకటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

# అమిత్‌షాది డేరింగ్ పర్సనాలిటీ.. నేనూ అలానే ఉంటా

## ఢిల్లీ సిఎం రేఖాగుప్తా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా.. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి అమిత్‌షాలన కొనియాడారు. మోడీని ఆమె సాధువు మనస్తత్వంతో పోల్చారు. అమిత్‌షా మాదిరిగా తాను ఉండాలని కోరుకుంటున్నట్లు ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిఎం వెల్లడించారు. ప్రధాని మోడీ సాధువు మనస్తత్వం కలవారుగా భావిస్తున్నా. సాధారణంగా కొందరు భగవంతుడి సేవకు తమ జీవితాన్ని అంకితం చేస్తారు. కానీ, దేశానికి సేవ చేసేందుకు ప్రధాని తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన బాటలో నడుస్తున్న వారు మా పార్టీలో చాలా మంది ఉన్నారు. వారితో కేంద్రమంత్రులు అమిత్‌షా, నితిన్‌గడ్కరీ కూడ ఉన్నారు' అని పేర్కొన్నారు. కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా డేరింగ్ పర్సనాలిటీ. ఎంత క్లిష్ట పరిస్థితులనైనా ఆయన ఎదుర్కోగలరు. ఆ సమయంలో కఠిన నిర్ణయాలు తీసుకుని చివరి వరకు వాటిని పాటిస్తారు. సామర్థ్యం ఆయనకుంది. ఆయన మాదిరి నేను ఉండాలని కోరుకుంటున్నారు. దేశం పట్ల బిజెపి ఎంతో విధేయతతో ఉంటోంది.' అని కొనియాడారు.

11- 4pg6exHMNWJQE.qxd:11- 4pg6exHMNWJQE.qxd 01/01/01 9:43 AM Page 1



# రావణ వాహనంపై ఆదిదంపతులు నగర విహారం

## - నేడు శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య లీలా కళ్యాణోత్సవం - వైదికోక్తంగా చైత్రమాస బ్రహ్మోత్సవాలు



**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త** ఆది దంపతులు రావణవాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. కైలాసనాథునికి పరమభక్తుడైన రావణవాహన సేవను సాయం సంధ్యాకాలంలో నిర్వహించారు. ముందుగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లను ప్రత్యేకపూజలనంతరం చూడముచ్చటగా సిద్ధం చేసిన రావణ వాహనంపై మంత్రయుక్తంగా వేంచేపు చేశారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపం నుండి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లను రావణవాహనం ప్రారంభమై కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కొత్తపేట, సామారంగం చౌక్, మెయిన్‌బజార్ ల మీదుగా నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్లు నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు ముందుగా పలు రకాల తప్పెట్లు, కోలాటాలు, భజనలు, వివిధ రకాల వేషధారణలు సాగుతుండగా, మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్ర ఘోషలతో సాగుతుండగా అడుగడుగునా భక్తులు టెంకాయలు, పసుపు, కుంకుమ, పూలమాలలు, హారతులతో శ్రీ స్వామి అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి శ్రీ మల్లేశ్వర మండపానికి తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజాదికాలు జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

నేడు నంది వాహన సేవ :

ఏప్రిల్ 11 శుక్రవారం నాడు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లునంది వాహనంపై నగర విహారం చేసి భక్తులను అనుగ్రహిస్తారని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. అలాగే

12వ తేదీ సింహవాహన సేవ, 13వ తేదీ నదీ విహారము జరుగుతాయి.

- నేడు శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య లీలా కళ్యాణోత్సవం:

ఏప్రిల్ 11 శుక్రవారం నాడు రాత్రి 10.30 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవం ప్రారభమవుతుందని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ పండితులు, కవులు సాయంత్రం 7 గంటలకు జరిగే శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణానికి సంబంధించిన రాయభారం జరుపుతారని, ఈ సందర్భంగా వధూవరులయిన శ్రీ స్వామి అమ్మవార్ల వైభవాన్ని, వారి గొప్పదనాన్ని వివరిస్తారన్నారు. అనంతరం 10.30 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణం జరుగుతుందన్నారు. ఆర్జిత సేవగా నిర్వహించే శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవంలో పాల్గొనదలచిన ఉభయ దాతలు రు.1116 (దంపతులకు) చెల్లించి పాల్గొంటే శేషవస్త్రం, రవిక, శ్రీ అమ్మవారి చక్రపీఠం, 1పెద్దలడ్డు, ఇరువురికి ముఖమండప దర్శనము కల్పిస్తామన్నారు.

- దుర్గమ్మను దర్శించుకున్న శ్రీస్వామి నిరంజనానంద సరస్వతి :

దుర్గమ్మవారిని గురువారం ప్రసిద్ధ స్వామి సత్యానంద యోగ ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వామి నిరంజనానంద సరస్వతి దర్శనం చేసుకున్నారు. ఆయనకు ఇఒ కె రామచంద్ర మోహన్ ఆగమోక్తంగా స్వాగతం పలికారు.

అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- దుర్గమ్మను దర్శించుకున్న ఏపి ఎన్నికల కమీషనర్లు :

దుర్గమ్మవారిని గురువారం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమీషనర్స్ రాణి కుముదిని, నీలం సాహ్ని దర్శనం చేసుకున్నారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- శాశ్వత అన్నదానంకు విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన డి మాల్యాద్రి తమ కుటుంబీకులతో కలిసి రు.1లక్ష 1వెయ్యి,

116లను ను విరాళంగా గురువారం ఆలయాధికారులకు అందించారు.

దాతకు వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# తిరుమల సమాచారం

## వేసవితాపంలో వసంతోత్సవం

### మలయప్పకు ఉపశమనోత్సవం



**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** వసంతరుతువులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు వేసవితాపం నుండి ఉపశమనం కోసం వసంతోత్సవాలు మొదలయ్యాయి. మూడురోజులు జరిగే ఈ వసంతోత్సవాల్లో తొలిరోజు గురువారం ఉదయం నిత్య కైంకర్యాలు ముగిసిన తరువాత శ్రీదేవిభూదేవిమలయప్పస్వామిని మంగళ వాయిద్యాల నడుమ ఆలయానికి పడమరవైపు ఉన్న వసంతమండపానికి ఊరేగింపుగా తీసుకెళ్ళారు. అక్కడ మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు శ్రీభూసమేత మలయప్పకు స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. అంతకుముందు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్రచామర వ్యజన దర్పణాది నైవేద్యం,ముఖప్రక్షాళన, దూపదీపనైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు,పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, గంధంతో శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను ఆగమోక్తంగా స్నపనం జరిపించారు. ఉత్సవర్ల అభిషేకసమయంలో తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతిమంత్రాలు,దివ్యప్రబంధంలోని అనుసంధానం చేసే పాశురాలను పఠించారు.ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి,అమ్మవార్లకు అలంకరింపజేశారు. సాయంత్రం వసంతమండపం నుండి బయలుదేరి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అర్చకులు పాల్గోన్నారు. వసంతోత్సవాల్లో రెండవరోజు నేటి ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి స్వర్ణరథంపై ఊరేగుతారు.

## ప్రకృతి పరవశంతో వసంతమండపం శోభాయమానం



**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** వేసవితాపం నుండి ఉపశమనోత్సవం జరిపించేందుకు సిద్ధమైన వసంత మండపాన్ని టిటిడి ఉద్యానవనవిభాగం సహజప్రకృతిసిద్ధమైన వనంగా తీర్చిదిద్దారు.మండపాన్ని పలు రకాల వివిధ జాతి పండ్లు, పుష్పాలు, వన్యప్రాణుల చిహ్నాలు, వట్టివేర్లుతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శేషాచలంకొండల్లోని సప్తగిరుల్లో మూడురోజుల వసంతోత్సవాలకు ఈ మండపాన్ని వివిధ రకాల పండ్లు, కోతులు, నెమళ్ళు, చిరుతలు, జింకలు, బాతులు, కొంగలు, సుగంధపుష్పాలతో అందంగా ముస్తాబుచేశారు. భక్తులను విశేషంగా ఆకట్టుకొంటోంది.

## 18న థియేటర్లలోకి 'సన్నాఫ్ వైజయంతి'

### - చిత్రం విజయవంతం కావాలని వేడుకున్నాం

### - సినీనటులు విజయశాంతి, కల్యాణ్‌రామ్



**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** నందమూరి కల్యాణ్‌రామ్ నటుడుగా, సీనియర్ సినీనటి రాములమ్మ విజయశాంతి కీలకపాత్రలో నటించిన "సన్నాఫ్ వైజయంతి"చిత్రం ఈనెల 18వతేదీ థియేటర్లలోకి వస్తుందని తెలిపారు. ఈ చిత్రంలో వీరిద్దరూ తల్లికొడుకుగా కనిపించనున్నారు. సాయిమంజ్రేకర్ సినీనటిగా, కొత్తదర్శకుడు ప్రదీప్‌చిలుకూరి దర్శకత్వంలో ఈ చిత్రం తాజాగా రెండవ పాటను విడుదల చేశారు.గురువారం ఉదయం సినీనటి విజయశాంతి, నటుడు కల్యాణ్‌రామ్ తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి వెళ్ళి ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.ఆశీస్సులందుకుని కానుకలు సమర్పించారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన విజయశాంతిని,కల్యాణ్‌రామ్‌ను చూడటానికి అభిమానులు ఉత్సాహం చూపారు. 18న ప్రేక్షకుల ముందుకు చిత్రం వస్తుందని, ఈ సందర్భంగా చిత్రం విజయవంతం కావాలని శ్రీవారిని కోరుకున్నామన్నారు.కాగా రాజకీయాల్లోకి వచ్చిన తరువాత చాలాకాలం అనంతరం మళ్లీ విజయశాంతి మళ్ళీ సినిమాలో కనిపిస్తోంది.

# సూళ్లూరుపేట పోలీసుల కేసు - పోసానికి ఊరట

### తదుపరి చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు ఆదేశాలు

### - విచారణ అధికారిపై హైకోర్టు సీరియస్

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. పోసానిపై సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ క్రమంలో హైకోర్టులో పోసాని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు పోసానిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. కేసులో అదనంగా 111 సెక్షన్ తో పాటు మహిళను అసభ్యంగా చిత్రీకరించారంటూ సెక్షన్లు నమోదు చేయడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించారంటూ విచారణ అధికారి మురళీకృష్ణపై సీరియస్ అయింది. ఈ సెక్షన్లు ఎలా వర్తిస్తాయని ప్రశ్నించింది. మురళీకృష్ణకు ఫామ్ 1 నోటీసు జారీ చేసింది. రిప్లై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

# అభివృద్ధి పనులలో అక్రమాలపై విజిలెన్స్ అధికారుల విచారణ

## నాలుగు బృందాలుగా ఏర్పడిన అధికారులు - దాదాపు నెల రోజుల పాటు కొనసాగనున్న విచారణ - మొదటి రోజు నాలుగు చోట్ల సాగిన దర్యాప్తు



సిసి రోడ్లను పరిశీలిస్తున్న విచారణ అధికారులు

**పులివెందుల,ఏప్రిల్10, ప్రభాత వార్త:** పులివెందులకు చెందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలో పాడా సంస్థ ద్వారా పులివెందుల ఏరియా డెవలప్మెంట్ అథారిటీ చేపట్టిన సుమారు 1200 కోట్ల రూపాయల అక్రమాలను వెలికి తీసేందుకు, నిగ్గు తేల్చేందుకు అభివృద్ధి పనుల పేరుతో జరిగిన దోపిడీని తేల్చేందుకు విచారణకు విజిలెన్స్ బృందం గురువారం పులివెందులలో పర్యటించింది.దాదాపుగా 1200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను పులివెందులలో చేపట్టారు. ఈ పనుల వ్యవహారంలో తీవ్ర అవకతవకలు, భారీ స్థాయిలో అక్రమాలు అవినీతి చోటుచేసుకున్నాయని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి లు ఫిర్యాదు చేయడంతో ఈ విచారణ చేపట్టినట్లు సమాచారం. గత ముఖ్యమంత్రి ఎంతో సదుద్దేశంతో 1200 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తే అధికారులు తమకు నచ్చిన విధంగా, తోచిన విధంగా భారీ ఎత్తున మామూలులు తీసుకొని పనులను చేపట్టడం విశేషం. ప్రధానంగా పులివెందులలో గరండాల్ వంక ప్రాంతంలో ఎటువంటి ప్రణాళికలు లేకుండా చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ఈ పనుల విషయంలో పులివెందుల ప్రజలు తీవ్ర ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సొమ్మంతా దాదాపు 100 కోట్ల రూపాయలు వంకలో పోశారని దుమ్మెత్తి పోస్తున్నారు. అలాగే పులివెందుల పట్టణంలో నడిబొడ్డులో బోలే వార్డు రహదారి, రింగురోడ్డు సుందరీకరణ పనులు, ఉల్లిమెల్ల చెరువు లేక్ వ్యూ పనులు, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం, సెక్రటేరియట్ నిర్మాణం, వేంపల్లిలో రహదారుల నిర్మాణానికి 35 కోట్ల రూపాయల నిధులు, తాగునీరు, రోడ్లు, సిసి రోడ్లు ఇతర అభివృద్ధి పనుల పూర్తికి ఈ 1200 కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉంది.కానీ అధికారుల అలసత్వం భారీ ఎత్తున ముడుపులు ఇచ్చి ఇష్టానుసారం నిధులు వ్యర్థం అయ్యాయి. విజయవాడ కు చెందిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి ఆధ్వర్యంలో విజయవాడ తిరుపతి, కర్నూలు తదితర జిల్లాల నుంచి అధికారులను విచారణకు నియమించారు.

ఏవో రామాంజనేయులు, ఏజీ సిద్దయ్య, ఏఈ లు ఆనంద్, వెంకట రమణ ,కిషోర్, అశోక్ మరియు సిఐ లు శివయ్య,నారాయణ తదితరులు విచారణ అధికారులుగా ఉన్నారు.విచారణ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి విచారణ ను చేపట్టారు.మొదటి రోజు అన్ని పనుల యొక్క దస్త్రాలను స్వాధీనం చేసుకోవడానికి సమయం పట్టింది. అనంతరం పులివెందుల పరిధిలోని సీబీఆర్ డ్యాం పరిధిలో జరిగిన పనులను , సింహాద్రిపురం మండలం భాను గుట్ట నందు ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను, పులివెందుల ప్రాంతంలో జరిగిన ఇరిగేషన్ పనులను, పులివెందుల పట్టణ పరిధిలో చేపట్టిన సీసీ రోడ్ల పనులను పరిశీలించి నివేదికలు తయారు చేశారు.

మొత్తం 1200 కోట్ల రూపాయల పనులను విచారణ పూర్తి చేయడానికి అధికారులకు ఈ నెల అంతా సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. ఆడ కింద చేపట్టిన ప్రతి పనుల యొక్క శాంపిల్స్ ను అలాగే నాణ్యతను పరిశీలించారు. నేడు కూడా విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# నగరంలో యువకుడి దారుణ హత్య

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** చిన్నపాటి ఘర్షణ చివరికి ఒక యువకుడి ప్రాణాన్ని తీసుకుంది. వివరాల్లోకి వెళితే... ప్రకాశం జిల్లా కు చెందిన వాసు (28) గత కొన్ని ఏళ్లుగా స్థానిక పొదలకూరు ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఇతనికి స్థానికంగా ఉన్న కొంతమందితో వివాదం ఉంది. ఈ క్రమంలో బుధవారం ఇదే ప్రాంతానికి చెందిన ఒక యువకుడు పై దాడి చేసి గాయపరిచాడు. దీంతో సదరు యువకుడు తన స్నేహితులైన మణికంఠ, లోకేష్, వినయ్‌లకు తెలిపాడు. అప్పటికే వాసు పై కక్షగట్టిన సదరు యువకులు బుధవారం రాత్రి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వాసుని బలవంతంగా తీసుకెళ్లి ప్రగతి నగర్ ఏ బ్లాక్ వద్ద చెరువు సమీపంలో దారుణంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని అక్కడే ఉన్న చెత్తకుప్పలో వేసి పైన చెత్త కప్పారు. గురువారం తెల్లవారుజామున స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హత్య విషయం వెలుగు చూసింది. వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకున్న దర్గామిట్ట పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# ఉపాధి నిధులు దుర్వినియోగం

## - పశు నీటి తొట్టె ప్రక్కనే మరో నీటి తొట్టి నిర్మాణం మంజూరు

**పాలసముద్రం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** పాలసముద్రం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. మండలంలోని కృష్ణజిమ్మాపురం బస్‌స్టాప్ సమీపంలో గతంలో నిర్మించిన పశు నీటి తొట్టె ఆవరణలోనే మరొక కొత్త పశు నీటి తొట్టె నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం మండలంలో ఉపాధి నిధులు దుర్వినియోగం అవుతున్నాయనడానికి ప్రత్యక్ష సాక్ష్యం. వేసవి కాలంలో పశువుల దాహార్తి తీర్చడానికి అనువైన ప్రదేశాల్లో ఉపాధి నిధుల కింద పశు తొట్టెలు నిర్మించడానికి అనుమతి వుంది. ఈ క్రమంలో కృష్ణజిమ్మాపురం బస్టాప్ సమీపంలో గతంలో ఉపాధి నిధుల కింద ఒక పశు తొట్టెను నిర్మించారు. ప్రస్తుతం ఈ పశు నీటి తొట్టి నిరుపయోగంగా వుంది. ఈ పరిస్థితుల్లో మళ్ళీ వేసవి కాలం రావడంతో ఇక్కడే మరొక పశు తొట్టి నిర్మించాలని కూటమి ప్రభుత్వ నేతలు పక్కాగా ప్రణాళిక రచించి పనులు మంజూరు చేయించుకున్నారు. మండల అధికారులు సైతం ఉపాధి నిధులతో ఎక్కడ పశు తొట్టెలు నిర్మిస్తే పశువులకు ఉపయోగంగా వుంటుందనేది పరిశీలన చేయకుండా ఇక్కడ తొట్టె నిర్మాణంను మంజూరు చేశారు. ఈ మేరకు భూమి పూజ నిర్వహించి పశు తొట్టె నిర్మాణ పనులు చేపట్టడంతో ఉపాధి నిధులు దుర్వినియోగం అయినప్పటికీ ఎదో ఒక పని చేసినట్లు వుంటుందని భావించి అవసరం లేకపోయినా అక్కడ తొట్టె నిర్మాణ పనులను నాయకులు ప్రారంభించినట్లు తెలిసింది.

ఇప్పటికైనా అధికారులు పరిశీలించి పశువుల దాహార్తి తీర్చడానికి అవసరమైన చోట్ల నీటి తొట్టెలు మంజూరు చేసి అవసరమైన ప్రదేశాల్లో మంజూరు చేసిన నీటి తొట్టెలను రద్దు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# హోమియోపతి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న వైద్యవిధానం

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** హోమియోపతి అనేది ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న ఒక వైద్యవిధానమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 10 ప్రపంచ హోమి యోపతి దినోత్సవం సందర్భంగా మంత్రి దామోదర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి యేట ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యేల్ హనెమన్ జయంతిని పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం-2025 థీమ్ ఆరోగ్యకర భవిష్యత్తు కోసం- సహజ, సురక్షితం, సమర్థవంతమైనది అనే నినాదంతో హోమియోపతి వైద్యం ప్రాముఖ్యత, సూత్రాలు, ప్రయోజనాల గురించి ప్రజలకు అవగా హన కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. తెలియజేశారు.

# వరకట్నం కోసం భార్యను చంపిన భర్త

**విడవలూరు (నెల్లూరు), ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** వరకట్నం కోసం భార్యను చంపిన భర్త ఈ ఘటన విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులకు వివరాలు ఇలా ఉన్నాయి అల్లూరు మండలం తాడిచెట్లపాలెం గ్రామానికి చెందిన సుగుణ 2001 సంవత్సరంలో పెద్దపాలెం గ్రామానికి చెందిన హరికృష్ణతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి వరకట్నం వేధింపులలో సుగుణ(24) మృతి చెందింది. సంఘటన స్థలాన్ని డి.ఎస్.పి శ్రీనివాసరావు, తహసిల్దార్ చంద్రశేఖర్ పర్యవేక్షించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై పి. నరేష్ తెలిపారు.

# గిరిజన విద్యార్థుల స్కాలర్షిప్ కోసం కృషి చేస్తా

## - కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖామంత్రి జువల్ ఓరం

**తిరుపతి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** జాతీయ సంస్కృత వర్సిటీలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్ ఇచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖామంత్రి జువల్ ఓరం తెలిపారు.గురువారం ఆయన తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీలో పర్యటించి అధికారులతోనూ, గిరిజన విద్యార్థులతోనూ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృత భాష వ్యాప్తికి వర్సిటీ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.వర్సిటీ పరిశోదనలలోనూ, విద్యాభివృద్ధిలోనూ అగ్రస్థానంలో కొనసాగుతుండటం ప్రశంసనీయమన్నారు. కఠోర శ్రమతో విద్యనభ్యసించి భారతీ సంస్కృతిని కాపాడాల్సిన భాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. అనంతరం ఆయన వర్సిటీలోని శ్రీ జగన్నాథ ఆలయాన్ని సందర్శించి దేశ శ్రేయస్సుకోసం ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒడిశా చైర్ డైరెక్టర్ డాక్టర్ జ్ఞానరంజన్ పాండా, అధ్యాపకులు,అధికారులు పాల్గొన్నారు.

# అక్రమడబ్బుతో యూట్యూబ్ ఛానళ్లకు బిఆర్ఎస్ పోషణ

**హైదరాబాద్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అక్ర మ డబ్బుతో యూట్యూబ్ ఛానల్స్‌ను పెంచి పోషి స్తోందని జర్నలిజం ముసుగులో అబద్దాలు చెపుతామంటే ఊర్కోమని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ హెచ్చరించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ జర్న లిస్టులు ప్రభుత్వాన్ని తిట్టినా విమర్శించినా పర్వా లేదు.

# లబ్ధిదారుల ఇంట ప్రజాప్రతినిధులు భోజనం చేయాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధులు సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో ఒకరోజు భోజనం చేయాలని ఉంటుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లో గురు వారం జల సౌధలో విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ సన్న బియ్యం విషయంలో ప్రతిపక్షాల ఆరోప ణలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థ వంతంగా తిప్పికొట్టాలని అన్నారు.గతంలో సంవ త్సరానికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశామని ఆయన గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.ప్రస్తుతం సంవత్సరంకు 13600కోట్లు ఖర్చు చేస్తున్నామని ఉత్తమ్ గణాంకాలతో వివరించారు. గతంలో 10, 665కోట్లు మాత్రమే ఖర్చు చేసేది.గతంలో 2.81 లక్షల రేషన్ కార్డులు ఉంటే ఇప్పుడు 3.10 లక్షల మందికి రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 29 లక్షల రేషన్ కార్డులు పెరిగాయని తెలిపారు.సన్నబియ్యం కేంద్రం ఇస్తుందన్న దాంట్లో వాస్తవం లేదని ఆయన చెప్పారు.కేంద్రం ఇచ్చే బియ్యానికి 20శాతం ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన వివరించారు. కేంద్రం ఇచ్చేది మొత్తం దొడ్డు రకమే అని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి కేవలం 49 వేల కార్డులే ఎక్కువ ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు 30 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నామని రేషన్‌కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని ఆయన తెలిపారు.ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు కలెక్టర్లు పరిశీలిస్తున్నార ప్రతీ అర్హునికి రేషన్ కార్డును అందిస్తామని అన్నారు.

# కుటుంబ కలహాలతో అక్కను హత్య చేసిన సోదరుడు

**హైదరాబాద్ (మలక్‌పేట), ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కుటుంబకలహాలతో సోదరుడు సొంత అక్కను కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఓల్డ్ మలక్‌పేట్‌లోని వెంకటరమణ అపార్టుమెంట్స్‌లో అనసూయ (90) తన ఇద్దరూ కుమారులు సుదర్శన్ (70) మదన్‌రావు (63) కూతురు లక్ష్మి (68) తదితరులతో కలిసి నివసిస్తున్నది. తండ్రి రిటైర్డ్ ఆర్మీఅధికారి, రెండేళ్ల క్రితం మరణించారు. కాగా బుధవారం రాత్రి మదన్‌రావు తాగి ఇంటికి వచ్చి తల్లిని డబ్బులు అడగగా అక్క లక్ష్మి, అన్న సుదర్శన్ ఇద్దరు కలిసి తల్లిని డబ్బులు అడగవద్దని వారించారు. దీంతో ఆగ్రహాన్ని గురైన మదన్‌రావు వంటగదిలోని కత్తితో అక్క లక్ష్మిని పొడిచి హత్య చేశాడు. సంఘటనను అడ్డుకోబోయిన అన్న సుదర్శన్‌కు కూడా గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యు లు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన ప్రాంతానికి విచ్చేసిన పోలీసులు నిందితుడు మదన్‌రావు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. కుటుంబ సభ్యులలో ఎవరికి వివాహం కాకపోవడంతోపాటు కుటుంబకలహాల నేపథ్యంలో గొడ వలు జరిగి హత్య జరిగి ఉండవచ్చునని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో కూడా అన్నపై దాడిచేసి గాయపరచడంతో మదన్‌రావుపై కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

11-4P□g7exHMNWJQEffff.qxd:11-4P□g7exHMNWJQE.qxd 01/01/01 10:12 AM Page 1



# కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించిన సుప్రీంకోర్టు సిఇసి కమిటీ

## ఎంసిహెచ్‌ఆర్‌డిలో విద్యార్థులు, జెఎసి ప్రతినిధులతో కమిటీ సమావేశం



కంచ గచ్చిబౌలి భూములను పరిశీలిస్తున్న సిఇసి కమిటీ

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని కంచ గచ్చిబౌలి భూములను గురువారం సుప్రీంకోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ(సిఈసి) పరిశీలించింది. పలు విభాగాలకు చెందిన అధికారులు, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, మాదాపూర్ డిసిపి వినీత్‌లతో కలిసి కమిటీ సభ్యులు కంచ గచ్చిబౌలి భూములను సందర్శించారు. ఈ సందర్భంగా వివాదానికి కేంద్రమైన 400 ఎకరాల భూముల స్థితిగతులు, అక్కడ ఉన్న పర్యావరణం, అటవీ సంపద, జంతువుల వివరాలను సేకరించారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల వేలానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వివాదస్పదంగా మారిన విషయం తెలిసిందే. కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబరు 25లో గల 400 ఎకరాల భూములు ప్రభుత్వానివని రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీ భూములంటూ వర్సిటీ వర్గాలు ముందుకు రావడం వివాదస్పదంగా మారింది. ఓ వైపు యూనివర్సిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన బాటపట్టగా, అదే సమయంలో సదరు భూముల్లో ఉన్న చెట్లను తొలగిస్తూ భారీ ఎత్తున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనులు చేపట్టడం సంచలనంగా మారింది.

దీంతో పనులను అడ్డుకుంటూ విద్యార్థులు ఆందోళన చేపట్టగా, పోలీసులు పలువురు విద్యార్థుల మీద కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్టులు చేశారు. విద్యార్థుల అరెస్టుతో ఒక్కసారిగా భగ్గుమన్న సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు కలిసి జెఎసిగా ఏర్పడి ఆందోళనను ఉదృతం చేశారు. వీరి ఆందోళనలకు రాజకీయ వర్గాల నుంచి మద్దతు రావడంతో ఈ వివాదం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీంతో పాటు 400 ఎకరాల భూమిలో ఉన్న పర్యావరణాని్న దెబ్బతీస్తూ భారీ ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం చెట్లను తొలగిస్తుందని, సదరు భూమిలో ఉన్న వన్యప్రాణుల ఉనికి దెబ్బతింటుందంటూ విద్యార్థులు విడుదల చేసిన వీడియోలు, ఫోటోలతో పర్యావరణవేత్తలు, పలు సంఘాలు ఆందోళన చెందాయి. దీంతో ఈ వివాదంపై సూమోటోగా స్పందించిన సు ప్రీంకోర్టు 400 ఎకరాల భూమిపై స్టే విధించింది.

సుప్రీంకోర్టు తదుపరి ఉత్తర్వులు విడుదలయ్యే వరకు సదరు భూముల్లో ఎటువంటి పనులు చేపట్టవద్దని, యథాతథ స్థితిని కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. వివాదస్పద భూముల్లో పరిస్థితిపై నివేదిక అందించేందుకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ(సిఈసి)ని సుప్రీంకోర్టు నియమించింది. దీంతో పలు విభాగాల అధికారులతో కలిసి సిఈసి కమిటీ గురువారం కంచ గచ్చిబౌలి భూములను సందర్శించారు. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో వర్సిటీకి చేరుకున్న సిఈసి కమిటీ కంచ గచ్చిబౌలిలోని భూములను సందర్శించి అందులో ఉన్న పర్యావరణం, ప్రభుత్వం చేపట్టిన పనులు, అటవీ సంపదపై వివరాలు సేకరించారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల సందర్శనకు వచ్చిన సిఈసి కమిటీని కలిసేందుకు వర్సిటీ విద్యార్థులకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో పలువురు విద్యార్థులు అసహనం వ్యక్తం చేశారు.

**ఎంసిహెచ్‌ఆర్‌డిలో సమావేశం..**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్, జెఏసి ప్రతినిధులు, టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం జూబ్లిహిల్స్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సుప్రీంకోర్టు సిఈసి కమిటీతో సమావేశమయ్యారు. మొదట కంచ గచ్చిబౌలి భూముల పరిశీలన సమయంలో కమిటీని కలిసేందుకు విద్యార్థులు ప్రయత్నించగా, పోలీసులు అనుమతించ లేదు. అనంతరం ప్రతినిధులను ఎంసిహెచ్‌ఆర్‌డికి పిలువడంతో వారు కమిటీని కలిసి తమ డిమాండ్లను వివరించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఉన్న పరిస్థితిని కమిటీకి వివరించడంతో పాటు ప్రభుత్వం చేసిన పనులు, ద్వంసం చేసిన పర్యావరణాన్ని ఆధారాలతో కమిటీకి అందజేసినట్లు స్టూడెంట్ యూనియన్ సభ్యులు తెలిపారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**బాపట్ల, ఏప్రిల్10, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగాపూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అధికారులకు ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో దిశ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం పార్లమెంటు సభ్యులు అధ్యక్షతన



జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటుసభ్యులు మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన పనులను అలసత్వం లేకుండాపూర్తి చేయాలని ఆయన అన్నారు. జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు చేస్తున్న పథకాల న్నిటిని ప్రజలకు చేరువు చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం 10 రకాల కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడానికి జీరో పావర్టీని తీసుకు రావడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద రాబోయే సంవత్సరంలో 76 లక్షల పని దినాలను కూలీలకు కల్పించడాని కి చర్యలు తీసుకోవాల ని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో నెలవారీగా లక్ష్యాలను పెట్టుకొని కూలీలకు పని దినాలు కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ రోడ్లు, సిమెంట్ కాలువలు, బీ.టీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, గోకులాలు పాఠశాల ప్రహరీ గోడలు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో రహదారుల మరమ్మత్తులను ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఆయన అధికారులు చెప్పారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వేసవి సీజన్ దృష్ట్యా ఎక్కడ కూడా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా మే నెలలో మరొకసారి త్రాగునీటి పథకాలను నింపుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో అమృత ధరా మెగా ప్రాజెక్ట్ 3500 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. జిల్లాలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా రక్షిత మంచినీటి పథకాలను కృష్ణా జలాలు, సాగర కాలువల ద్వారా నింపడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లాలో జరిగిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 1.48 కోట్ల రూపాయల తో మూడు అంతస్తుల పాఠశాల భవనము మంజూరు చేశారని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కరించ డానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. వికలాంగులుమరియు గిరిజన ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రతి మూడవ శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో త్రాగునీటి పథకాల మరమ్మత్తుల కోసం జలజీవన్ మిషన్ కింద 400 పనులు 149 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని ఆయన తెలియ జేశారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి అవసరాల కోసం 455 గ్రామపంచాయతీలో 1091 త్రాగునీటి పథకాలను సాగర్ నీటితో నింపామని కలెక్టర్ తెలియజేశారు. జిల్లాలో గ్రామీణ్ 2.0 పథకం క్రింద గృహాలను నిర్మించ డానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ , జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, ప్రకాశం జిల్లా పరిషత్ సీఇఓ చిరంజీవి ,గుంటూరు జిల్లా పరిషత్ సీఇఓ బోసు, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, గ్రామీణనీటి సరఫరా శాఖ ఎస్.సి అనంత రాజు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరామ్, నైనాల గోవర్ధన్, ప్రతాప్ తదితరులు

## మేడిగడ్డ మరమ్మతు వద్దు..

## ప్రాణహిత చేవెళ్ల నిర్మాణమే ముద్దు

### నీటిపారుదలశాఖ మంత్రికి ఎమ్మెల్యే హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరాం వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని బ్యారేజిల మరమ్మతు కోసం నిధులు దుర్వినియోగం చేయొద్దని మేడిగడ్డ ఒక బ్లాక్ పునర్నిర్మాణం చేస్తే మరో బ్లాక్ కుంగిపోదనే ధీమా లేదని తుమ్మడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ళప్రాజెక్టు నిర్మాణమే శ్రేయస్కరం అని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరామ్,తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ నైనాలగోవర్ధన్ ప్రాణహిత పరిరక్షణ వేదిక కన్వీనర్ కెవి ప్రతాప్ అన్నారు. జలసౌధలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి సుదీర్ఘమైన వినతి పత్రం ఇచ్చి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో శంకుస్థాపనచేసి పెండింగ్‌లో పెట్టిన ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేయాలని కోరారు. తుమ్మిడిహట్టి ,కుప్టి ప్రాజెక్టులు వెంటనే నిర్మించాలని కోరారు.2008లో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రాణహిత బ్యారేజి కోసం శంకుస్థాపన చేసి ప్రాణహిత నుంచి ఎల్లంపల్లి వరకు 116కి.మి కాలువ తవ్వకానికి 1700కోట్లరూపాయలు వ్యయంచేశారని గుర్తుచేశారు. ప్రాణహిత ప్రాజెక్టును కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి పోలవరంకు నిధులు ఇచ్చినట్లు ఇవ్వాలని దీని కోసం తెలంగాణ ప్రభుత్వం తోపాటు కాంగ్రెస్‌పార్టీపెద్దలు కూడాచొరవ తీసుకోవాలని కోరారు. జవహర్‌లాల్‌నెహ్రూ (1950)నుంచి ప్రాణహిత ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని జలగం వెంగళరావు నుంచి అనేక ముఖ్యమంత్రులు ప్రాజెక్టు నిర్మాణం కోసం చొరవచూపారని గుర్తుచేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 23లక్షల ఎకరాల సాగుభూమి ఉండగా మూడున్నర లక్షల ఎకరాలు కూడా నీటి వసతి లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. న్యూసదర్‌మాట్, కొమురంభీం, జగన్నాథపూర్,గొల్లవాగు, నీల్వాయి,ఎస్సా రెస్పీ ఉత్తరం కాలువ,కడెం మందాకిని కాలువ తవ్వకం చేసి చెన్నూరు,బెల్లంపల్లి ,మంచిర్యాల ప్రాంతంకు నీరు అందించాలని నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రతిపాదనలు అమలు చేయలేదని బిఆర్‌ఎస్‌పాలకులు నిర్లక్ష్యంచేశారని వారు ఆరోపించారు.

## శ్రీచైతన్య విద్యాసంస్థల బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఆసియాలో అతిపెద్ద విద్యా సంస్థలలో ఒకటైన శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ గ్రూప్, భారతీయ చెస్ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చెస్ ఛాంపి యన్ అయిన గుకేష్ దొమ్మ రాజును తన బ్రాండ్ అంబా సిడర్‌గా నియ మించుకుంది. ఈ భాగస్వామ్యం దేశ వ్యాప్తంగా జేఈఈ, నీట్ ఛాంపియన్లను అత్యధికంగా అం దించే లక్ష్యంతో శ్రీచైతన్య, ఇన్ఫినిటీ లెర్న్ ఈ నిర్ణయం తీసుకున్నాయి. అతిచిన్న వయస్సులో ప్రపంచ చెస్ ఛాంపియన్ గా గుర్తింపు పొందిన గుకేష్ జేఈఈ, నీట్ అభ్యర్థులతో సుస్థిరమైన స్ఫూర్తిని కలిగించే భావాలను నింపగలడు. జేఈఈ, నీట్ అభ్యర్థులకు మెంటర్‌గా మారి, విజయం సాధించేందుకు కావలసిన వ్యూహాలతోపాటు ఒత్తిడి నిర్వహణ పద్ధతులపై మార్గదర్శకుడిగా ఉంటాడు. ఈ ప్రకటనపై ఇన్ఫినిటీ లెర్న్ సహ వ్యవస్థాపకురాలు, శ్రీచైతన్య గ్రూప్ సీఈవో, డైరెక్టర్ సుష్మ బొప్పన మాట్లాడుతూ.. ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజును శ్రీచైతన్య బ్రాండ్ అంబాసిడర్ స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము..

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**–రూ. 25లక్షల విలువైన 36 ద్విచక్రవాహనాలు స్వాధీనం**

**– డిఎస్‌పి శ్రీనివాసరావు**

భట్టిప్రోలు(నిజాంపట్నం), ఏప్రిల్ 10, ప్రభాతవార్తః అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి రూ. 25లక్షల విలువైన 36 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్న ఘనత రేపల్లె డివిజన్ పోలీస్‌లకు దక్కుతుందని డిఎస్‌పి ఎ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన భట్టిప్రోలు పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా



వేశంలో ఆయన మాట్లాడ తూ బాపట్ల ఎస్‌పి తుషార్‌డూడి ఆదేశాలతో ద్విచక్రవాహనాల దొంగల ముఠాను పట్టుకునేందుకు వేమూరు సిఐ పి వీరాంజనేయులు, రేపల్లె రూరల్ సిఐ సురేష్‌బాబు, భట్టిప్రోలు ఎస్ఐ శివయ్య, చెరుకుపల్లి ఎస్ఐ అనిల్‌కుమార్‌లతో కలిసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అంతరాష్ట్ర దొంగలముఠాను పట్టుకోగలిగారన్నారు. భట్టిప్రోలు గ్రామంలో యేసన్న మందిరం వద్ద ఒక ఇంటి పంచలో పెట్టి ఉన్న ద్విచక్రవాహనం చోరీకి గురైందని ఆయన తెలిపారు. తెనాలికి చెందిన పి శివశంకర్ ద్విచక్రవాహనాలను దొంగిలించి చెరుకుపల్లి మండలం కనగాలకు చెందిన పి నాగబాబు, భట్టిప్రోలు మండలం ఐలవరంకు చెందిన డి తేజ వెంకటశివనాగ విజయకుమార్‌ల ద్వారా దాచిపెట్టాడన్నారు. బాపట్ల జిల్లాలో 5 మోటార్ సైకిళ్ళు, గుంటూరు జిల్లాలో 4, నెల్లూరు జిల్లాలో5, ప్రకాశం జిల్లాలో 6, కృష్ణా జిల్లాలో 10, కర్నూలు జిల్లాలో 1, తూర్పుగోదావరి జిల్లాలో 2, తెలంగాణాలో 2 మొత్తం 36 మోటార్ సైకిళ్లను దొంగతనం చేశాడన్నారు. మోటార్ సైకిళ్ల విలువ సుమారు రూ. 25లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులను అరెస్ట్ చేశామన్నారు.

# 7వ తరగతి నుంచే సివిల్స్ ఓరియంటేషన్

### 8 నుంచి జెఇఇ, నీట్ కోచింగ్

### ప్రణాళికాబద్ధంగా ఎస్సీ గురుకులాల్లో బోధన

### గతేడాది 181 మందికి ఎంబిబిఎస్..

### 38 మందికి ఐఐటీల్లో సీట్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులకు వెళుతూ .. ఉన్నత పదవులను చేపడుతున్నారు. ప్రధానంగా ఎస్సీ గురుకులాల్లో ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసిస్తున్నారు. ప్రాథమిక విద్యలోనే వారికి ఉన్నత విద్యపై ఆసక్తి కల్పిస్తున్నారు. ఉన్నత పదవులైన ఐఏఎస్ వంటి వాటికి వెళ్లడంతోపాటు సమాజానికి సేవ చేసే వైద్య వృత్తి, ఇంజనీరింగ్ కోర్సులను నేర్చుకోవడానికి ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకి 7వ తరగతి నుంచే సివిల్స్‌కి సిద్ధం కావడానికి అవగాహన కల్పిస్తున్నారు. 7వ తరగతిలోనే విద్యార్థులకు ఉన్న ఐక్యూను పరిశీలించి.. ఎవరికైతే సమాజంపై అవగాహన ఉండి.. సమాజసేవ చేయాలనే కోరిక వారిలో ఉంటుందో.. అటువంటి వారిని గుర్తించి వారికి అప్పటి నుంచే సివిల్స్‌లో విజయం సాధించడం కోసం అవగాహనను కల్పిస్తున్నారు. సివిల్స్ లో విజయం సాధించాలనుకునే వారికి 7వ తరగతి నుంచి వారిని ప్రత్యేకంగా కోచింగ్ ఇస్తూ తర్ఫీదు చేస్తున్నారు. సమాజంపై అవగాహన ఉండి వైద్య వృత్తిని చేపట్టాలనుకునే వారికి.. అలాగే ఇంజనీరింగ్ చేయాలనుకునే వారికి ప్రత్యేకంగా 8వ తరగతి నుంచే వారికి ప్రత్యేకంగా నీట్, జేఈఈపై శిక్షణను ఇప్పిస్తున్నారు. ఇలాంటి వారికి ప్రత్యేకంగా ఇంటర్మీడియట్ తరువాత వారిని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ(సీవోఈ)గా నిర్ణయించిన కాలేజీల్లో చేర్పించి వారికి మరింత తర్ఫీదును ఇస్తున్నారు.

రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల్లో 36 సైన్స్ కాలేజీలను, 2 ఆర్ట్స్ కాలేజీలను సీఈవోగా గుర్తించి వాటిలో చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణను ఇప్పిస్తున్నారు. సీఈవోలో కూడా ప్రీమీయర్ సీఈవో పేరుతో 7 కాలేజీలను గుర్తించి.. వాటిలో నీట్, జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్ సిలబస్‌ను బోధించడానికి బయటి నుంచి అత్యంత ప్రతిభావంతమైన ఫ్యాకల్టీని తీసుకొచ్చి విద్యార్థు లకు బోధన కొనసాగిస్తున్నారు. ఇలాంటి వాటిలో సబ్జెక్టును బోధించడానికి ఒకరిని కొనసా గిస్తుండగా.. వారు చదువుకొనే సమయంలో వారికి సందేహాలను తీర్చడానికి వారిని గైడ్ చేయడానికి మరో అధ్యాపకున్ని నియమించారు. ఇలాంటి బాగా చదువుకోవాలి.. అభివృద్ధిలోకి రావాలనుకునే వారికి ప్రత్యేకంగా శిక్షణను ఎస్సీ గురుకుల ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జరుగుతోంది. ఇలాంటి శిక్షణను ఇవ్వడం వల్ల గత ఏడాది మంచి ఫలితాలు వచ్చినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గత ఏడాదిలో 181 మందికి ఎంబిబిఎస్ సీట్లు సాధించారు. బీడీఎస్‌లో ఇద్దరికి బీఏఎంఎస్‌లో ముగ్గురు, బీహెచ్ఎంఎస్ ఇద్దరు సొంతం చేసుకున్నారు. ఇక దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీల్లో 38 మంది సీట్లు సాధించారు. ఎన్ఐటీల్లో మరో 56 మందికి సీట్లు రాగా.. ట్రిపుల్ ఐటీ, జీఎఫ్‌టీఏలో 38 మందికి సీట్లు వచ్చాయి. ప్రత్యేకంగా నిర్వహించే ఫోరెన్సిక్ సైన్స్ పరీక్షలో నెగ్గి 8 మంది సీట్లు సాధించగా.. సెంట్రల్ యూనివర్సిటీ కామన్ ఎంట్రన్స్(సీయూఈటీ)లో 6 మంది వివిధ యూనివర్సిటీల్లో సీట్లు సాధించారు. అజీమ్‌ప్రేమ్‌జీ యూనివర్సిటీలోల 12 మంది విద్యార్థులు సీట్లు సాధించగా.. సీఎంఏలో 39 మంది సీట్లు సాధించారు.

# బలహీనవర్గాలకు ముద్ర యోజనతో ప్రయోజనం

### 52 కోట్ల రుణాలకు రూ.33.54 లక్షల కోట్లు

### కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగరాజు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి ముద్ర యోజనతో సమాజంలో అణగారిన, బలహీనవర్గాలకు ప్రయోజనం చేకూరిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎం.నాగరాజు వెల్లడించారు. పెద్ద సంఖ్యలో గ్రామీణ మహిళలు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 52 కోట్లకుపైగా రుణాలు మంజూరయ్యాయని, వీటి విలువ రూ. 33.54 లక్షల కోట్లు అని తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో ముద్ర యోజన పథకం చిన్నవారికి అండగా నిలుస్తోందన్నారు. ఈ పథకంలో భాగంగా ప్రజలు బ్యాంకుకు పూచీకత్తుగా ఆస్తులను తాకట్టు పెట్టాల్సిన అవసరం లేకుండానే రుణాలను పొందగలుగుతున్నారని తెలిపారు.

ప్రారంభంలో శిశు, కిశోర్, తరుణ్ అనే మూడు సేవారంగాల్లో ఆదాయాన్ని ఆర్జించే చిన్న వ్యాపార సంస్థలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలను అందించేలా ఈ పథకాన్ని రూపొందించారని పేర్కొన్నారు. పీఎమ్ఎంవై కింద, టర్మ్ రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు రెండింటినీ కవర్ చేస్తూ, బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపె నీలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు సహా మెంబర్ లైండింగ్ ఇనిస్టిట్యూషన్స్ ఈ రుణాలను అందిస్తున్నాయని వివరించారు. వర్గాల కింద ఔత్సాహిక వ్యాపారవేత్తలకు రూ.10 లక్షల వరకు రుణాలు అందించారన్నారు. అలాగే తరుణ్ కేటగిరీ కింద గతంలో రుణాలు తీసుకున్న రుణా లను విజయవంతంగా తిరిగి చెల్లించిన వ్యాపారుల కోసం కేంద్రం తరుణ్ ప్లస్ అనే కొత్త కేటగిరీని జోడించిందని చెప్పారు. అంతే కాకుండా రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచిందని పేర్కొన్నారు. అర్హులైన వారికి సులభంగా రుణం అందించడమే కాకుండా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## వైయస్ భారతి పై అనుచిత వ్యాఖ్యల కేసులో చేబ్రోలు కిరణ్ అరెస్ట్

**మంగళగిరి,,ఏప్రిల్10,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతి మీద సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన సోషల్ మీడియా యాక్టివిస్ట్ చేబ్రోలు కిరణ్ ను మంగళగిరి రూరల్ ఎస్ఐ వెంకట్, సిబ్బంది గురువారం అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. తొలుత ఇబ్రహీంపట్టణంలో చేబ్రోలు కిరణ్ అరెస్టు చేసి మంగళగిరిలో రూరల్ స్టేషన్ కు తీసుకువచ్చి అనంతరం గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయానికి తరలించారు. కాగా వైయస్ భారతి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు టిడిపి అధిష్టానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అతనిని పార్టీ నుండి కూడా సస్పెండ్ చేసింది. చేబ్రోలు కిరణ్ ను అరెస్టు చేయమని పోలీస్ అధికారులకు ఆదేశించగా చేబ్రోలు కిరణ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.



## అభయాంజనేయ స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** పట్టణంలోని పల్నాడు రోడ్డు రెడ్డి నగర్‌లో వేంచేసియున్న అభయాంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు స్వామి వారిని డాక్టర్ గోపిరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి దేవాలయం 23వ వార్షికోత్సవ తిరునాళ్ళకు కమిటి సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయటం సంతోషమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఆలయాన్ని నిర్వహిస్తూ భగవంతునిఆశీస్సులు భక్తులకు అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆంజనేయస్వామి కృపాతో అన్నీ వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి ఈ సందర్భంగా కమిటి సభ్యులు ఘనంగా సత్కారించారు. వారివెంట పార్టీ నాయకులు , స్దానిక పెద్దలు ఉన్నారు.



# ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలకు అంబర్‌పేట్‌లో తాత్కాలిక విడిది

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విపత్తుల నిర్వహణకు ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలకు చేదోడువాదోడుగా వుంటున్న ఎన్‌డిఆర్‌ఎఫ్‌కు అంబర్‌పేట్‌లోని పోలీసు శిక్షణా కేంద్రంలో నాలుగేళ్ల పాటు తాత్కాలిక విడిది కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 150 మంది సభ్యులతో కూడిన మూడు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు అంబర్‌పేట్ లోని పోలీసు శిక్షణా కేంద్రంలో వుంటాయి. ప్రస్తుతం ఈ బృందాలు ఏపిలోని విజయవాడ కేంద్రంగా వున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ పదవ బెటాలియన్‌కు అనుబంధంగా పని చేస్తున్నాయి. అయితే తెలంగాణలో ఏమైనా విపత్తులు సంభవిస్తే విజయవాడ నుంచి రాకపోకలు సాగించడం ఇబ్బందిగా వుండడంతో హైదరాబాద్‌లో విడిది కావాలని ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారులు సర్కారును కోరగా షేక్‌పేట్‌లో ప్రభుత్వ భవనాన్ని కేటాయించారు. అయితే అది చిన్నది కావడంతో మరింత పెద్దది కావాలని ఆ విభాగం కో రడంతో అంబర్‌పేట్‌లోని పోలీసు శిక్షణా కేంద్రంలో తాత్కాలిక బసను ఏర్పాటు చేశారు. కాగా ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాల కోసం శంషాబాద్‌లోని హమీదుల్లానగర్‌లో శా శ్వతంగా ఒక ప్రాంగణం ఏర్పాటు చేయనున్నారు. అప్పటి వరకు వీరంతా అంబర్‌పేట్‌లోని పోలీసు శిక్షణా కేంద్రంలో వుంటారు. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా గురువారం నాడు ఆదేశాలు జారీ చేశారు.

# షోషకాహార తెలంగాణ లక్ష్యంగా పని చేయాలి

### అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం సరుకులు సరఫరా చేస్తే సహించం

### చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో టీచర్లు, హెల్పర్ల పాత్ర గొప్పది: సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** పోషకాహార తెలంగాణ లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని,అంగన్ వాడీ కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చరన్యలు తీసకోవాలని పంచాయితీరాజ్, మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం అంగన్ వాడీలపై ఆమె సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అంగన్ వాడీ సెంటర్లకు గ్రేడింగ్‌లు ఇస్తామని, మంచి గ్రేడింగ్‌లు సాధించిన సెంటర్లకు, సిబ్బందికి, జిల్లా అధికారులకు అవార్డులు ఇస్తామన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో అన్ని కేంద్రాలు చిన్నారులతో కళకళాడాలన్నారు. చిన్నారులు లేరనే సాకు చెప్పడం సరికాదని,కనీసీ సెంటర్‌లో 20 మంది చిన్నారులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులు లేని అంగన్‌వా కేంద్రాలను డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించారని ఆదేశించారు. అదే విధంగా అంగన్ వాడికి సరఫరా చేసే సరుకుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడి బాట తరహాలోనే మీరు గ్రామాల్లో చిన్నారులను గుర్తించి అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. 30 అంగన్ వాడీ కేంద్రాల్లో అసలు పిల్లలు లేరని,198 కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య లోపే ఉందని, 586 కేంద్రాల్లో 10లోపే చిన్నారులు ఉన్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం చిన్నారుల సంక్షేమంపై వందల కోట్లు ఖర్చు చేస్తోందని, మీరు సీరియస్ ఉంటేనే ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయని, అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచే బాధ్యత మీదే అన్నారు. కంది పప్పు కొనుగోలు విషయంలో సొంత నిర్ణయాలు ఎందుకు తీసుకున్నారు ? ఈ టెండర్ విధానాన్ని ఎందుకు పాటించలేదు? మీ తప్పుల కారణంగా మేము విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని జిల్లాల్లో అధికారులు పాత కాంట్రాక్టర్లకే కందిపప్పును నామినేషన్ పద్దతిలో ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిని నిలిపివేసి ఈ టెండర్ విధానాన్ని అవలంబించాలని, కలెక్టర్ నేతృత్వంలో డిస్ట్రిక్ట్ ప్రొక్యూర్‌మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవాలన్నారు. సామ్,మాక్ చిన్నారులను గుర్తించి రిపోర్టు చేయాలన్నారు. మీకు చెడ్డపేరు వస్తుందని పోషకాహార లోపాన్ని దాచిపెడితే సమాజానికి నష్టం వాటిల్లు తుందన్నారు. పిల్లల అమ్మకాలు బాల్యవివాహాలు, నిబంధనలకు విరుద్ధంగా జరిగితే దత్తలపై దృష్టి సారించాలన్నారు. పరిశుభ్రత, పౌష్టికాహారంలో అంగన్ వాడీ కేంద్రాలు నెంబర్ 1గా నిలవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు గ్రేడింగ్ ఇచ్చిన విధంగానే మేము కూడా జిల్లాలకు గ్రేడింగ్ ఇస్తామని, ఎక్కువ గ్రేడింగ్ ఉన్న జిల్లాల్లో అనుసరిస్తున్న వి ధానాలను ఇతర జిల్లాల్లో అమలు చేస్తామన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్ల పాత్ర చాలా గొప్పదన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలకు సరపరా అయ్యే సరుకుల్లో నాణ్యత లోపిస్తే సదరు కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామని మంత్రి సీతక్క హెచ్చరించారు. సామా జిక దురాచారాలను, రుగ్మతలను పారదోలే విధంగా అంగన్‌వాడీ కేంద్రాలు పని చేయాలన్నారు. మహిళలపై దాడులు వెలుగు చూసిన వెంటనే జిల్లా సంక్షేమ అధికారులు కేసులు బుక్ చేయించాలని, బాధితులకు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. సమావేశంలో మహిళా శిశుసంక్షేమశాఖ కార్యదర్శి అనితారామచంద్రన్, డైరెక్టర్ కాంతివెస్లీ జిల్లాసంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

ఆట



# బిల్లీ జీన్ కింగ్ కప్‌లో భారత్ తొలి విజయం

## హైదరాబాదీ అమ్మాయి రష్మిక గెలుపు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా ఓసియానియా గ్రూప్-1 మహిళల టీమ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో తొలి విజయం చేరింది. తొలి రోజు న్యూజిలాండ్ చేసిలో 1-2తో ఓడిపోయిన భారత్ వెంటనే తేరుకుంది. థాయ్‌లాండ్ జట్టుతో జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 2-1తో గెలుపొందింది. భారత్‌కు తొలిసారి ప్రతినిధ్యం వహిస్తున్న హైదరాబాదీ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక థాయ్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ శుభారంభం అందింది. ప్రపంచ 170వ ర్యాంకర్, థాయ్‌లాండ్‌కు చెందిన లానియానా తారారుడితో జరిగిన తొలిన సింగిల్స్‌లో ప్రపంచ 345వ ర్యాంకర్ రష్మిక 6-2, 6-4తో సంచలన విజయం సాధించింది. 75 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక నాలుగు ఏస్‌లు సంధించింది తన సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగు సార్లు బ్రేక్ చేసింది. కాగా రెండో మ్యాచ్‌లో భారత్‌కు నిరాశే ఎదురైంది. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మరో హైదరాబాదీ అమ్మాయి యామలపల్లి సహజ మూడో సెట్‌లో గాయం కారణంగా వైదొలగింది. థాయ్‌లాండ్‌కు చెందిన మనాన్‌చాయతో జరిగిన మ్యాచ్‌లో సహజ తొలి సెట్‌ను 3-6తో కోల్పోయింది. రెండో సెట్‌ను ట్రైబ్రేక్‌లో 7-6 (7/3)తో సొంతం చేసుకుంది. మూడో సెట్‌లో సహజ 0-1తో వెనుబడిన దశలో గాయం కారణంగా తప్పుకుంది. ఫలితంగా థాయ్‌లాండ్ స్కోరును 1-1తో సమం చేసింది. ఇక నిర్ణయక మూడో మ్యాచ్‌లో అంకిత రైనా-ప్రార్థన తొంబారే ద్వయం సత్తా చాటుకుంది. థాయ్‌లాండ్ ద్వయం పింగ్ టార్న్-పట్‌చారిన్‌తో జరిగిన డబుల్స్‌లో అంకిత-ప్రార్థన 7-6 (7/3), 3-6, 10-3తో సూపర్ ట్రైబ్రేక్‌లో గెలిచి భారత్‌కు 2-1తో విజయాన్ని ఖరారు చేసింది.



# ఆర్య-రుద్రాంక్ష్ జోడీకి రజతం

## షూటింగ్ వరల్డ్ కప్‌లో భారత్ ఖాతాలో ఏడో పతకం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో 7వ పతకం చేరింది. దీంతో ఇప్పటి వరకూ భారత్‌కు 4 స్వర్ణాలు, 2 రజతాలు, ఒక కాంస్యతంలో కలిపి 7 పతకాలతో రెండో స్థానంలో ఉంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే అర్జెంటీనాలో జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో ఆర్య బోర్సే-రుద్రాంక్ష్ బాలాసాహెబ్ పాటిల్ జోడీ రజత పతకం సొంతం చేసుకుంది. ఫైనల్లో ఆర్య-రుద్రాంక్ష్ ద్వయం 9-17 పాయింట్ల తేడాతో చైనాకు చెందిన జిఫె వాంగ్-బుహాన్ సాంగ్ జోడీ చేతిలో ఓడిపోయింది. కాంస్య పతక మ్యాచ్‌లో భారత్ జంట నర్మద నితిన్ రాజు-అర్జున్ బబూటా 13-17 పాయింట్ల తేడాతో అర్జెంటీనా జంట ఫెర్నాండా రుసో-మార్సెలో జాలియన్ గిటిరెజ్ చేతిలో ఓడిపోయింది. మహిళల ట్రాప్ ఈవెంట్‌లో భారత్ షూటర్లు నిరాశపరిచారు. నీరూ 115 పాయింట్లతో 12వ స్థానంలో, ప్రగతి దూబే 110 పాయింట్లతో 17వ స్థానంలో, భవ్య త్రిపాఠి 106 పాయింట్లతో 26వ స్థానంలో నిలిచారు. పురుషుల ట్రాప్ ఈవెంట్‌లోనూ భారత్ షూటర్లు ఎవరూ ఫైనల్‌కు చేరలేకపోయారు. జోరావర్ సింగ్ సంధూ 119 పాయింట్లతో ఏడో స్థానంలో, పృథ్వీరాజ్ 117 పాయింట్లతో 16వ స్థానంలో, లక్షయ్ 115 పాయింట్లతో 21వ స్థానంలో నిలిచారు. అయితే టాప్-6లో నిలిచిన వారు మాత్రమే ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.







### బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో

# సింధు శుభారంభం

## ఇంటిదారి పట్టిన ఆకర్షి, అనుపమ, మాళవిక

## పురుషుల సింగిల్స్‌లో ఫైనల్‌కు కిరణ్, ప్రియాన్షు

**న్యూఢిల్లీ:** ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ స్టార్ షట్లర్ పివి సింధు శుభారంభం చేసింది. చైనాలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 17వ ర్యాంకర్ సింధు 21-15, 21-19తో ప్రపంచ 36వ ర్యాంకర్, ఇండోనేషియాకు చెందిన ఎస్తర్ నురుమి వోర్డోయోపై గెలిచింది. 44 నిముషాల పాటు సాగిన ఈ పోరులో వరుస గేమ్‌ల్లో విజృంభిన సింధు 19 ఏళ్ల ప్రత్యర్థికి ఏ మాత్రం అవాకశాం ఇవ్వలేదు. ఇక ప్రి క్వార్టర్ ఫైనల్లో సింధు వరల్డ్ నాలుగో ర్యాంకర్ జపాన్‌కు చెందిన అకానె యామగుచితో తలపడనుంది. ఇక ఇతర మ్యాచ్‌ల్లో ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యా, మాళవిక బన్సోద్ ఓటమి పాలై ఇంటిదారి పట్టారు. ఆకర్షి 13-21, 7-21తో నప్రపంచ మూడో ర్యాంకర్, చైనాకు చెందిన హాన్ యూ చేతిలో ఓటమి చెందింది. ఇక అనుమ 13-21, 14-21తో ప్రపంచ 13వ ర్యాంకర్, థాయ్‌లాండ్‌కు చెందిన రచనోక్ ఇంతనోన్ చేతిలో పరాజయం పాలైంది. అలాగే మాళిక 14-21, 8-21తో చైనాకు చెందిన గావ్ ఫెంగ్ జై చేతిలో ఓడింది. కాగా పురుషుల సింగిల్స్‌లో భారత్ స్టార్ ఆటగాళ్లు లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్ తొలి రౌండ్‌లోనే పరాజయం పాలవగా, కిరణ్ జార్జి, ప్రియాన్షు రజావత్ ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరారు. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్ 18-21, 10-21తో చైనీస్ తైపీకి చెందిన లీ చయ్ హా చేతిలోను, ప్రణయ్ 16-21, 21-12, 11-21తో చైనాకు చెందిన జూ గువాంగ్ లూ చేతిలో పరాజయం చెందారు. కిరణ్ జార్జి 21-16, 21-8తో కజకిస్తాన్‌కు చెందిన దిమిత్రి పనారిన్‌పై, ప్రియాన్షు 29-22, 21-12, 21-10తో థాయ్‌లాండ్‌కు చెందిన వాంగ్ చరోయెన్‌పై విజయం సాధించారు. అలాగే మహిళల డబుల్స్‌లో ప్రియా-శ్రుతి మిశ్రా జోడీ 11-21, 13-21తో చైనా జోడీ షూ యెన్ సంగ్-చైన్ హుయి యూ చేతిలో ఓడింది. పురుషుల డబుల్స్‌లో హరిహరన్-రూబన్ ద్వయం 21-3, 21-12తో శ్రీలంక జంట మధుక దులంజన, లహిరు వీరసింఘేపై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు అర్మత సాధించగా, పృధ్వీ-సాయి ప్రతీక్ జంట 19-21, 12-21తో చైనా ద్వయం చై సింయాంగ్ చైవాంగ్-చీలిన్ చేతిలో ఓడి టోర్నీ నుండి నిష్క్రమించింది.

# కొత్త జట్లలో జోష్

## దంచికొడుతున్న ప్లేయర్లు.. ఫ్రాంచైజీల అంచనాల తారుమారు











**ఢిల్లీ:** వద్దనుకున్న ఫ్రాంచైజీలు అసూయపడేలా పలువురు ప్లేయర్లు దంచి కొడుతున్నారు. ప్రస్తుత ఐపీఎల్ మ్యాచ్‌ల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఈ సీజన్‌కు సంబంధించి జరిగిన వేలంలో పాత ఫ్రాంచైజీలు వద్దని వదిలేసిన వారే ఇప్పుడు తాము చేరిన కొత్త జట్లలో సత్తా చూపుతున్నారు. అంతటితో ఆగకుండా పాత జట్ల నిర్వాహకులు అసూయపడేలా ఆడుతున్నారు. తమ ఆటలో జోష్ పెంచి అదరగొడుతున్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్ గత ఏడాది టైటిల్ గెలుచుకోగా, ఆ జట్టును నడిపించిన శ్రేయస్ అయ్యర్‌ను మేనేజ్‌మెంట్ పక్కన పెట్టింది. దీంతో 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ అతడిని రూ.26.50 కోట్లకు దక్కించుకుంది. అంతే కాదు సారధ్య బాధ్యతలు ఇచ్చింది. ఇప్పటి వరకు పంజాబ్ మూడు మ్యాచుల్లో రెండింటిలో విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో శ్రేయస్ సెంచరీ జస్ట్ మిస్ అయింది. రెండో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేశాడు. మూడో మ్యాచ్‌లో కాస్త నిరాశపరిచినా, తొలి రెండు మ్యాచుల్లో నాటౌట్‌గా నిలవడం గమనార్హం. ఇక మూడో మ్యాచ్‌లో (రాజస్థాన్‌పై) ఐదు బంతుల్లో 10 పరుగులు చేసి ఔటయ్యాడు. గత సీజన్‌లో 15 మ్యచుల్లో 351 పరుగులు చేసిన అయ్యర్, ఇప్పుడీ ఎడిషన్‌లో మూడింట్లోనే 159 పరుగులు రాబట్టాడు. అలాగే గత సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన అజింక్య రహానె ఇప్పుడు కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా మారాడు. ఇప్పుడు ఓపెనర్‌గా శుభారంభం ఇస్తున్నారు. నాలుగు మ్యాచుల్లోనే గత సీజన్‌తో పోలిస్తే సగం పరుగులు (123) సాధించాడు. దీంతో ఇప్పుడు సీఎస్కే ఎందుకు వదులుకున్నామోనని బాధపడుతుంది. ఎందుకంటే మిడిలార్డర్‌లో చెన్నైకు సరైన ప్రత్యామ్నాయమే లేకుండా పోయింది. ఇక సూపర్ స్టార్టర్ మిచెల్ ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు మిచెల్ మార్ష్ సూపర్ స్టార్ట్‌లను ఇస్తున్నాడు. నాలుగు మ్యాచుల్లో 184 పరుగులు సాధించాడు. డికాక్‌ను కాదని మిచెల్ తీసుకున్న ఎల్‌ఎస్‌జీ జట్టుకు కలిసివచ్చిందని చెప్పాలి. అతడు బౌలింగ్ కూడా మరోసానుకూలాంశం. గత ఏడాది దిల్లీ తరఫున ఆడిన అతడు, కేవలం 4 మ్యాచుల్లో 61 పరుగులు చేశాడు. ఆ టీమ్ రిటైన్ చేయడం వల్ల ఇప్పుడు లక్నోలోకి వచ్చి అదరగొడుతున్నాడు. అలాగే దాదాపు ఆరేళ్ల పాటు, రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన జోస్ బట్లర్‌ను ఈసారి గుజరాత్ టైటాన్స్ తీసుకుంది. ఇప్పటి వరకు జరిగిన మ్యాచుల్లో తన వంతు న్యాయం చేస్తున్నాడు. ఇప్పటికే 166 పరుగుల రాబట్టాడు. దీంతో గుజరాత్ అభిమానుల్లో ఫుల్ జోష్ నింపుతున్నాడు. ఆర్‌ఆర్ టీమ్ ఆలోచించుకునే విధంగా చేస్తున్నాడు. కాగా గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడిన నితీశ్ రాణా కేవలం రెండు మ్యాచులు ఆడి 42 పరుగులు సాధించాడు. ఆ టీమ్ వదిలేయడం వల్ల హర్ట్ అయ్యాడు. ఆ తర్వాత మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ గూటికి చేరాడు. అయితే తొలి రెండు మ్యాచుల్లో ఫెయిల్ అవ్వడం వల్ల విమర్శలు ఎదుర్కొన్నాడు. కానీ రీసెంట్‌గా చెన్నైపై 81 పరుగులు చేశాడు. దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తున్నాడు. మొత్తానికి ఈ ఐదుగురు ప్లేయర్లను ఎందుకు వదులుకున్నామోనని పాత ఫ్రాంఛైజీలు బాధపడుతుండటం గమనార్హం.



### ఐసిసి మహిళల వన్డే వరల్డ్ కప్


# క్వాలిఫయర్‌లో బంగ్లాదేశ్ గెలుపు

## 178 రన్స్ తేడాతో థాయ్‌లాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:**నఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్-2025 టోర్నమెంట్‌లో థాయ్‌లాండ్ చిత్తుగా ఓడింది. 178 పరుగుల భారీ తేడాతో బంగ్లాదేశ్ అఖండ విజయం సాధించింది. లాహోర్‌లో గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 271 పరుగులు చేసింది. కెప్టెన్ నిగార్ సుల్తానా 80 బంతుల్లో 101 పరుగులు, 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో విధ్వంసకర శతకంతో విరుచుకుపడింది. అలాగే షర్మిన్ అక్తర్ 126 బంతుల్లో 94 రన్స్, 11 ఫోర్లు చేసి సెంచరీకి చేరువై అజేయంగా నిలిచింది. ఓపెనర్ ఫర్జానా హక్ 53 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించింది. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన పసికూన థాయ్‌లాండ్ బంగ్లా స్పిన్నర్లు ఫహిమ ఖాతూన్ (8.5-1-21-5), జన్నతుల్ ఫిర్దౌస్ (5-3-7-5) చెలరేగడంతో 23.5 ఓవర్లలో 93 పరుగులకే కుప్పకూలింది. థాయ్ ఇన్నింగ్స్‌లో కేవలం ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. చనిద 22 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఈ గెలుపుతో బాంగ్లాదేశ్ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో బోణీ కొట్టింది.

# రూ.వెయ్యి కోట్ల ల్యాప్‌టాప్ ప్లాంట్

**చెన్నై, ఏప్రిల్ 10:** ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల దిగ్గజం డిక్సన్ టెక్నాలజీస్, చెన్నైకి దగ్గర్లోని ఒరగాడంలో రూ.వెయ్యి కోట్లతో ప్లాంటును ఏర్పాటు చేయనుంది. దీనితో ప్రాంతీయంగా 5వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. ప్లాంట్ నెలకొల్పడానికి సంబంధించి తమిళనాడు ప్రభుత్వంతో కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్లాంటులో ఇతర కంపెనీల కోసం ల్యాప్‌టాప్‌లు, ఆల్ ఇన్ వన్ పర్సనల్ కంప్యూటర్లు మొదలైన వాటిని ఉత్పత్తి చేయనుంది. ఇందులో త్వరలోనే హెచ్‌పి ల్యాప్‌టాప్‌ల తయారీ ప్రారంభమవుతుందని తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి టిఆర్‌బి రాజా తెలిపారు. తమిళనాడు ప్రభుత్వం 100 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ తయారీ వ్యవస్థను నిర్మించడంపై దృష్టిపెట్టిన నేపథ్యంలో ఇది ప్రాధాన్యం సంతరించుకుంది. డిక్సన్ టెక్నాలజీస్ 1993లో ఏర్పాటైంది. శాంసంగ్, షావోమీ, మోట రోలా, బోట్, వన్ ప్లస్ తది తర సంస్థల కోసం కాంట్రాక్ట్ తయారీ సేవలను అందిస్తోంది.



# ట్రంప్‌పై ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఆరోపణలు!

**వాషింగ్టన్, ఏప్రిల్ 10:** భాగస్వామ్య దేశాలపై విధిం చిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. మొదటినుంచీ వెనక్కి తగ్గేది లేదంటూ ప్రకటనలు చేసిన ఆయన, ఒక్క చైనా మినహా మిగిలిన దేశాలకు తాత్కాలిక ఊరట కల్పిం చారు. ఈ నేపథ్యంలో అమెరికా స్టాక్ మార్కెట్లు దూసుకెళ్లాయి. అయితే, సుంకాల మినహాయింపు ప్రకటన కంటే ముందు ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టు వివా దానికి కారణమైంది. ఆయన ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారం టూ డెమోక్రట్లు ఆరోపిస్తున్నారు. వివిధ దేశాలపై సుంకాల వాయిదా ప్రకటనకు ముందు ఉదయం డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో అధికారిక హ్యాండిల్ నుంచి కొన్ని పోస్టులు పెట్టారు. బి కూల్: అంతా సక్రమంగా జరుగుతుంది. అమెరికా ఇంతకుముందుతో పోలిస్తే మరింత మెరుగుగ్గా రాణిస్తుంది అని తొలుత ఓ పోస్ట్ పెట్టారు. కాసే పటి తర్వాత కొనుగోలుచేయడానికి ఇదే సరైన సమయం అంటూ మరో పోస్ట్‌పెట్టారు. చివర్లో దీరిగి అని జోడించారు. డొనాల్డ్ ట్రంప్‌మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ కార్పొరేషన్‌ను డీజేటీ గా వ్యవ హరిస్తారు. సుంకాలపై ట్రంప్ అనూహ్య నిర్ణయం అక్కడికి కొన్ని గంటల తర్వాత సుంకాలపై డొనాల్డ్ ట్రంప్



తన నిర్ణయం వెలువరించారు. ఈనేపథ్యంలో అమెరికా టెక్ సూచి అయిన నాస్‌డాక్ 12శాతం మేర రాణించింది. ఎస్‌అండ్‌పీ 500సూచి 9.5శాతం, డోజోన్స్ 8శాతం మేర లాభపడ్డాయి. డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన మీడియా కంపెనీ షేర్లు భారీగా పెరిగి 22.67శాతం మేర లాభాల్లో ముగి శాయి. ఈ కంపెనీలో ట్రంప్‌నకు 53శాతం మేర వాటా ఉంది. దీంతో ఆయన వ్యక్తిగత సంపద 415 మిలియన్ డాలర్ల మేరకు పెరిగింది. ఈ మీడియా సంస్థను ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ నిర్వహిస్తున్నారు. కొన్ని గంటల తర్వాత టారిఫ్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటిం చడం, ఆపై అమెరికా స్టాక్ మార్కెట్లు రాణించడం గమనార్హం. ఇన్‌సైడర్ ట్రేడింగ్ అంటున్న డెమోక్రట్లు ఈ నాటకీయ పరిణామాలపై డెమోక్రట్ సెనేటర్ ఆడమ్ స్కిఫ్ తొలుత దీనిపై గళమెత్తారు. ట్రంప్ ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారని లేదా మార్కెట్ అవతవకలకు పాల్పడ్డా రంటూ ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని పేర్కొ న్నారు. తన వ్యక్తిగత ప్రయో జనాల కోసం ఇదంతా చేస్తున్నారంటూ వర్జీనియాకు చెందిన మరో సెనేటర్ టిమ్ కైన్ ఆరోపించారు. మరికొందరు డెమోక్రట్లు సైతం ఇదేతరహా అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ట్రంప్ పోస్ట్‌ను కామర్స్ సెక్రటరీ హోవర్డ్ లుట్నిక్ సమర్థించారు. అమెరికా గొప్ప దేశం అని చెప్పడం ఆయన ఉద్దేశమని పేర్కొన్నారు.

# వాణిజ్యం

## హాస్పిటాలిటీ రంగంలో భారీగా పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** భారతదేశంలో భారీగా పెట్టుబడులు రానున్నాయి. 2028 నాటికి హాస్పిటాలిటీ రంగంలో 1బిలియన్ డాలర్ల పెట్టుబడులు అవచ్చే అవకాశాలు ఉన్నాయి. గత సంవత్సరం దశ్రశంలో 340 మిలియన్ల విలువైన హోటల్ లావాదేవీలు జరిగాయి. ఇందులో భాగంగా మరో మూడేళ్లలో భారీగా పెట్టుబడులు రానుండటంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం లభించనున్నాయి. ఫ్రెంచ్ హాస్పిటాలిటీ దిగ్గజం అకార్ హోటల్స్ 2030 నాటికి భారతదేశంలో 300 హోటళ్లను ప్రారం భించాలని యోచిస్తోంది. అకార్ రెండు దశా బ్దాలకు పైగా భారతీయ విమానయాన సంస్థ ఇండిగో మాతృ సంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్‌తో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. అలాగే దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న మధ్య మార్కెట్ విభాగాన్ని సద్వినియోగం చేసుకోవడానికి రెండు



కంపెనీలు ఏర్పాటుచేసిన ఉమ్మడి సంస్థ ద్వారా పోర్ట్‌ఫోలియో నిర్వహించబడుతుంది. అకార్ అనేది ఒక ఫ్రెంచ్ బహుళజాతి హాస్పిటాలిటీ కంపెనీ. ఇది హోటళ్ళు, రిసార్ట్‌లు, వెకేషన్ ప్రాపర్టీలను నిర్వహిస్తుంది. అలాగే ఫ్రాంచైజ్ చేస్తుంది. ఇది యూరప్‌లో అతిపెద్ద హాస్పిటా లిటీ కంపెనీ. ప్రపంచవ్యాప్తంగా ఆరవ అతిపెద్ద హాస్పిటాలిటీ కంపెనీ. ప్రస్తుతం, అకార్‌కు భారతదేశంలో 71 హోటళ్లు ఉన్నాయి. మరో 40 హోటళ్లు నిర్మాణంలో ఉన్నాయి. రెండు ప్రధాన కంపెనీలు దేశంలోని తమ ప్రస్తుత యాజమాన్యంలోని ఆస్తులు, అభివృద్ధి, నిర్వ హణ వ్యాపారాలను ఒకచోట చేర్చి స్వయం ప్రతిపత్తి కలిగిన, సమగ్ర వేదికను సృష్టిస్తా యని, ఇది దేశంలోనే అతిపెద్ద వాటిలో ఒకటి గా ఉంటుందని ఉన్నత అధికారులు మీడియా సమావేశంలో తెలిపారు. అయితే భారతదేశంలో కొత్తగా 300హోటళ్లు ఏర్పాటు కావడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

# ఒప్పందంపై తొందరపాటు లేదు.. పియూష్ గోయల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్నప్పటికీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో వస్తు, సేవల ఎగుమతులు 820 బిలియన్ డాలర్లకు చేరినట్లు వాణిజ్య శాఖ వెల్లడించింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 6శాతం పెరిగినట్లు తెలిపింది. 2023-24లో ఎగుమతులు 778 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. వాణిజ్య శాఖ గణాంకాల ప్రకారం, 2024-25 ఏప్రిల్-ఫిబ్రవరి మధ్య కాలంలో ఉత్పత్తుల ఎగుమతులు 395.38 బిలియన్ డాలర్ల నుంచి 395.63 బిలియన్ డాలర్లకు చేరాయి. అలాగే సర్వీసుల ఎగుమతులు 311.05 బిలియన్ డాలర్ల నుంచి 354.90 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ఎగుమతులు, దిగుమతుల పూర్తి వివరాలను వాణిజ్య శాఖ ఏప్రిల్ 15న విడుదల చేయనుంది.అమెరికా టారాఫ్‌ల విధింపు నేపథ్యంలో ఎగుమతి ప్రోత్సాహక మండళ్లు, పరిశ్రమ వర్గాలతో వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ సమావేశమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందుబాటులో ఉన్న అవకాశాలను వివరించారు. అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితుల్లో ఇటీవల తలెత్తిన సవాళ్లను అధిగమించడంలో ఎగుమతి సంస్థలకు తోడ్పాటు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి భరోసా ఇచ్చినట్లు వాణిజ్య శాఖ తెలిపింది. ఎర్రసముద్రం సంక్షోభం, ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తతలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, కొన్ని సంపన్న ఎకానమీల్లో వృద్ధి నెమ్మదించడం తదితర సవాళ్లు నెలకొన్నప్పటికీ ఎగుమతులు వృద్ధి చెందడం సానుకూలాంశమని ఎగుమతి దారులు, పరిశ్రమను మంత్రి అభినందించారు. వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహించే ఎగుమతి ప్రోత్సాహక మండళ్లు ఈ సమావేశంలో తమ అభిప్రాయాలు, అంచనాలను తెలిపాయి. కష్టకాలంలో ఎగుమతి సంస్థలను ఆదుకునేందుకు ప్రభుత్వం క్రియాశీలక చర్యలు తీసుకోవాలని కోరాయి. అమెరికాతో ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం విషయంలో సమతుల్యత సాధించడంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని మంత్రి చెప్పారు. దేశానికి ప్రయోజనం కలిగే విధంగా సరైన ఫలితాలను రాబట్టేందుకు ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని, అనవసర తొందరపాటు చర్యలు తీసుకోవడం లేదని మంత్రి పేర్కొన్నారు.



# ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా పతంజలి!

**ముంబై, ఏప్రిల్ 10:** యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ కృషి కారణం గా పతంజలి ఆయుర్వేదం ఇప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కొత్త వ్యూహాలతో ముందుకు వస్తోంది. పతంజలి ఆయుర్వేదం భారతీయ సాంప్రదాయ వైద్యం ఆయుర్వేదాన్ని ప్రోత్సహించే ప్రపంచ శక్తిగా అవతరించింది. ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని వ్యాప్తి చేయాలనే కలను నెరవేర్చడంలో సంస్థ ముఖ్య మైన చర్యలు తీసుకుంటోంది. పతంజలి విదేశాల్లో ప్రజాదరణ పొందటానికి కారణం స్వదేశీ బ్రాండ్‌గా దానికి ఉన్న గుర్తింపు. పతంజలి కంపెనీ కేవలం ఒక వ్యాపారం మాత్రమే కాదని, మొత్తం సమాజం, మానవ సంక్షేమం పట్ల బాధ్యత వహించాలని యోగా గురువు స్వామి రాందేవ్ అన్నారు. ఇప్పుడు అది ఒక ఉద్యమంగా ముందుకు సాగుతోంది. రాందేవ్ మాట్లా డుతూ, పతంజలి ఉత్పత్తులు ప్రజలు సహజ జీవనశైలిని అలవర్చుకునేలా ప్రోత్సహిస్తాయి. విదేశాల్లోని వినియోగ దారులు పతంజలి ఉత్పత్తులను ఎంతగానో ఆదరిస్తున్నారు.

అమెరికా, బ్రిటన్‌లో కూడా.. ప్రపంచంలోని అనేక దేశాలలో కోట్లాది మంది పతంజలి ఉత్పత్తులను ఉపయోగిస్తు న్నారు. ఈ ఉత్పత్తులు ఆధునిక, సేంద్రీయ, సాంప్రదాయ ప్రత్యా మ్నాయాలకు పర్యాయపదంగా మారాయి. పతంజలి ఆరోగ్యం, విద్య, ఆధ్యాత్మికత, మానవ సంక్షేమానికి సంబంధించిన ఉత్పత్తులను తయారు చేయడంపై దృష్టి పెడుతోంది. పతంజలి సేంద్రీయ ద్రావణాల ప్రయోజనాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. పతంజలి అంతర్జాతీయంగా తనను తాను విస్తరించుకుంది. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలలో కూడా తన ఉనికిని పెంచుకోవాలని యోచిస్తోంది. ఇది కాకుండా, దాని ఉత్పత్తులు పతంజలి ఆన్‌లైన్ స్టోర్ నుండి వినియోగదారులకు సులభం గా లభిస్తాయి. పతంజలి ఆయుర్వేద తన ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం, వెల్నెస్‌ను ప్రోత్సహించడానికి చురుకుగా పనిచేస్తోంది. ఇందులో ఆహార పదార్థాలు, మందులు, శరీరసంరక్షణ ఉత్పత్తులు, మూలికావస్తువులు, పుస్తకాలు ఉన్నాయి. మార్కెట్లో లభించే ఇతర రసాయనాలతో కూడిన ఉత్పత్తుల కంటే తమ ఉత్పత్తులన్నీ సహజమైనవి, సేంద్రీయమైనవి, సురక్షితమైనవని కంపెనీ పేర్కొంది. పతంజలి ఉత్పత్తుల ధర, సులభంగా లభ్యత కారణంగా వినియోగదారులు వాటి వైపు ఆకర్షితులవుతున్నారు. పతంజలి ఇటీవల డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా, ఇకామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రపంచంలోని అనేక దేశాలకు తన పరిధిని విస్తరించింది. పతంజలి బలమైన పంపిణీ నెట్‌వర్క్‌ను నిర్మించుకుంది. వ్యాపార భాగస్వామ్యాల ద్వారా కంపెనీ పెద్ద సంఖ్యలో ఖాతాదారులను అభివృద్ధి చేసుకుంది. ఆయుర్వేదం పట్ల ప్రజల్లో కొత్త విశ్వాసం ఏర్పడింది. దీని కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో పతంజలి ఉత్పత్తుల వినియోగం క్రమంగా పెరుగుతోంది. పతంజలి ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్‌ను ప్రారంభించింది. రైతుల ఆదాయాన్ని పెంచడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రాజెక్టులో కంపెనీ మొదట రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టింది. భవిష్యత్తులో రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టాలని టార్గెట్‌గా పెట్టుకుంది. పతంజలి రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయడానికి వీలుగా ఈ పార్కును నిర్మించారు. తద్వారా రైతులకు మెరుగైన మార్కెట్ లభిస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14